

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తాడేపల్లిగూడెం fb.com/vaartha

PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM

5-7-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 155, పేజీలు : 10+4 వెల : 6.50


భారీ వర్షాలతో కేరళ అతలాకుతలం 5లో

మహారాష్ట్రలో ఘోర ప్రమాదం: 10మంది మృతి

# పురందేశ్వరికి బిజెపి పగ్గాలు

## ఏపి సహా 4 రాష్ట్రాల్లో పార్టీ సారథుల మార్పు

## తెలంగాణలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి నియామకం



దగ్గుబాటి పురందేశ్వరి



కిషన్ రెడ్డి

**విజయవాడ, జులై4,ప్రభాతవార్తప్రతినిధి:** భారతీయ జనతాపార్టీ రాష్ట్రశాఖ నూతన అధ్యక్షురాలిగా మాజీ కేంద్రమంత్రి దగ్గుబాటి పురందేశ్వరిని నియమిస్తూ ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా ఆదేశాలు జారీచేసారు. ఈ విషయాన్ని పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్‌సింగ్ మీడియాకు వెల్లడించారు. తెలంగాణకు పార్టీ అధ్యక్షుడుగా కేంద్రమంత్రిగా ఉన్న కిషన్ రెడ్డిని నియమించారు. మరో 9 నెలల్లో ఏపీలో సార్వత్రిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో భారతీయ జనతాపార్టీ ఎపిలో ఇప్పటి వరకు అధ్యక్షుడిగా ఉన్న సోము వీర్రాజును తొలిగించి,ఆ స్దానంలో పురందేశ్వరిని నియమించింది.పురందేశ్వరి నియామకంతో బిజెపి సరికొత్త ఎత్తుగడతో ముందుకు వెళ్తుందని స్పష్టమవుతోంది.దివంగత ముఖ్యమంత్రి తెలుగుదేశం వ్యవస్థాపకుడు నందమూరి తారకరామారావు కుమార్తె పురందేశ్వరి, ≫2

**పంజాబ్, జార్ఖండ్‌లోనూ కొత్త సారథులు** 2లో



చిత్తూరు పోలీసు పెరేడ్ గ్రౌండ్స్‌లో మంగళవారం జరిగిన బహిరంగ సభలో మాట్లాడుతున్న సిఎం జగన్

## అమూల్ సంస్థ ఒప్పందంతో రూ.385 కోట్లతో విజయ డెయిరీ పునరుద్ధరణ

## వేలూరు సిఎంసి మెడికల్ కళాశాల నిర్మాణానికి భూమి పూజ

## తన సొంత హెరిటేజ్ లాభాల కోసం రైతులను ముంచిన చంద్రబాబు

## ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి

# చిత్తూరు నుంచి రెండు శుభాలకు శ్రీకారం

**చిత్తూరు, జులై 4 ప్రభాతవార్త:** పాదయాత్రలో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు చిత్తూరునుండి ఈ రోజు రెండు మంచి కార్యక్రమాలకు శ్రీకారంచుడుతున్నామని సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. చిత్తూరు పోలీసు పెరేడ్ గ్రౌండ్స్ లో మంగళవారం జరిగిన బహిరంగ సభలో ప్రజలను ఉద్దేశించి సిఎం మాట్లాడుతూ 21 సంవత్సరాల క్రితంవరకు చిత్తూరు జిల్లా కీర్తిప్రతిష్టలను దేశ స్థాయిలో చాటి చెప్పిన విజయ సహకార డెయిరీ పతనం అయ్యిందని, ఈ డెయిరీని ప్రస్తుతం ఆమూల్ సంస్థ సహకారంతో పునర్జీవనం చేసి మళ్ళీ రైతుల కళ్ళలో ఆనందం చూడాలని నిర్ణయించామన్నారు. అలాగే దివంగత సిఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కల సకారం చేయడానికి దేశంలోని మొదటి మూడు ప్రతిష్టాత్మకమైన మెడికల్ కళాశాలల్లో ఒకటైన వేలూరు సిఎంసి మెడికల్ కళాశాల ఏర్పాటుకు గుడిపాల మండలం చీలాపల్లి సిఎంసి ఆసుపత్రిలో చేస్తున్నామన్నారు. ఒకప్పుడు చిత్తూరు డెయిరీ ద్వారా ఇక్కడి రైతుల ముఖాల్లో చిరునవ్వులు కన్పించేవని,ఈ డెయిరీని 21 సంవవత్సరాల క్రితం 2002 లో కుట్రపూరితంగా మూసివేశారని, జిల్లాలో పాదయాత్ర చేస్తున్న సమయంలో ఇక్కడి రైతులు ఈ విషయంను నాకు చెప్పడం ఇప్పటికి గుర్తుందన్నారు. 1945 నాటికే చిల్లింగ్ ప్లాంట్‌గా ఏర్పడిన చిత్తూరు డెయిరీ 1988నాటికి రోజుకు 2లక్షల లీటర్ల పాల ప్రాసెసింగ్ సామర్థ్యం వున్న పరిస్థితి కళ్ళెదుట కన్పించేదన్నారు. 1988 నుండి 1993వరకు చిత్తూరు డెయిరీ రోజుకు 2.50నుండి 3 లక్షలలీటర్ల పాల ప్రాసెస్ చేసే స్థాయికి చేరిందన్నారు. ఈ పరిస్థితుల్లో చిత్తూరు డెయిరీపై కర్మకొద్ది చంద్రబాబునాయుడు అనే వ్యక్తి కళ్ళు పడ్డాయన్నారు. 1992లో చంద్రబాబునాయుడు సొంత డెయిరీ పురుడు పోసుకొన్న అనంతరం చిత్తూరు సహకార డెయిరీని కుట్రపూరితంగా నష్టాల్లోకి నెట్టివేశారన్నారు. 2002 ఆగస్టు 31న ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా డెయిరీని మూసి వేశారన్నారు. రైతులు, ఉద్యోగులకు కోట్లాది రూపాయలు బకాయిలు చెల్లించాల్సి వున్నప్పటికీ 2003 నవంబర్ 27న లిక్విడేషన్ ప్రకటించారన్నారు. సొంత డెయిరీ హెరిటేజ్ కోసం చంద్రబాబునాయుడు జిల్లా పాడి రైతులను నిలువునా ముంచివేశారన్నారు. ఓ వైపు సహకార డెయిరీ నష్టాలబాట పట్టి మూతపడితే అదే సమయంలో మరోవైపు చంద్రబాబు హెరిటేజ్ డెయిరీ లాభాల్లో పరిగెత్తిందన్నారు. ఆ కాలంలో చిత్తూరుడెయిరీ స్థాయిలోనే ఆమూల్ డెయిరీ వుండేదన్నారు. ఆమూల్ డెయిరీ ఆ కాలం నుండి మొదలుపెట్టి ప్రస్తుతం దేశం, ప్రపంచంలోనే అతి పెద్దసహకార డెయిరీగా మారిందన్నారు. ఇక్కడి రైతులు సహకారరంగంలో డెయిరీ లేకపోవడంతో పోటీ లేక గిట్టుబాటు ధర సైతం రాని పరిస్థితుల్లో పాదయాత్రలో ఇచ్చిన మాట మేరకు 'నేను విన్నాను..! నేను వున్నాను.!'అని చెప్పి డెయిరీకి సంబంధించి 182 కోట్ల రూపాయల బకాయిలను తీర్చి నేడు ఆమూల్ సంస్థతోఒప్పందం చేసుకొని వారి ద్వారా 385 కోట్ల రూపాయలతో పెట్టుబడులు పెట్టి డెయిరీని పునఃప్రారంభిస్తున్నామన్నారు. ఈ డెయిరీ ద్వారా పాడి రైతుకు గిట్టుబాటు ధరతోపాటు ప్రతి ఆరు నెలల్లో డెయిరీ లాభాల్లో బోనస్ చెల్లించే విధంగా నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. చిత్తూరు డెయిరీలో ఆమూల్ సంస్థ 150 కోట్లతో మొదటిదశ పనులు ప్రారంభించి 10 నెలల్లోనే ఒక లక్ష లీటర్లప్రాసెసింగ్ చేసేలా చర్యలు తీసుకొంటుందన్నారు. 8 సంవత్సరాల్లో ఈ డెయిరీ 10లక్షల లీటర్ల ప్రాసెసింగ్ ≫2

# చిరుధాన్యాల సాగుకు అత్యధిక ప్రోత్సాహం

## సిఎం జగన్

**విజయవాడ, జులై4 ప్రభాతవార్తప్రతినిధి:** చిరుధాన్యాలకు అధికప్రాధాన్యతను ఇవ్వడంతో పాటుగా పూర్తి స్దాయిలో ప్రోత్సాహం ఇస్తోందని ఏపీ సీఎం వైఎస్ జగనో్మహనరెడ్డి స్పష్టం చేసారు.మిల్లెట్లుకు మార్కెటింగ్ వ్యవస్దను కల్పిస్తామన్నారు.మాగాణి.వాణిజ్య పంటలకు తోడుగా ఈ పంటలకు అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు.సీఎం జగన్మోహనరెడ్డి తెలిపారు. రాష్ట్రంలో వ్యవసాయరంగంలో ప్రత్యామ్నయ పంటల సాగుకు అత్యంత ప్రాధ్యానతను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కల్పిస్తోంది. వరి, వాణిజ్యపంటల సాగుతో పాటుగా చిరు ధాన్యాల ఉత్పత్తికి ఊతంగా నిలస్తోంది.రైతులకు పంట పెట్టుబడి సాయంతో పాటు,వ్యవసాయ ఉత్పత్తుల నిల్వ,మార్కెటింగ్ సదుపాయాలను కల్పిస్తోందన్నారు.సన్న,చిన్నకారు రైతులకు, కౌలుదారులకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.చిరుధాన్యాలను ప్రోత్సహించే దిశలో సీడ్ కమ్ మిలెట్ ప్రోససింగ్ యూనిట్లు అందుబాటులోకి వస్తాయన్నారు.దురదృష్టవశాత్తు ఈ ఏడాది టమోటో సాగు ప్రకృతి వైపరీత్యాల కారణంగా దెబ్బతిందన్నారు.ఈ ఏడాది టమోటో ధరలు బాగున్నా, అందుకు తగిన దిగుబడి లేదన్నారు. ప్రభుత్వం టామోటోలను కొనుగోలు చేసి, ప్రజలకు రైతు బజారుల ≫2

# అసమాన వీరుడు అల్లూరి

## అతడి పోరాటం, దేశభక్తి స్ఫూర్తిదాయకం: రాష్ట్రపతి ముర్ము

## గొప్ప వ్యక్తుల స్మరణతోనే చరిత్రకు గుర్తింపు: కిషన్‌రెడ్డి

## సీతారామరాజు 125వ జయంతి వేడుకల ముగింపులో 30 అడుగుల కాంస్య విగ్రహం ఆవిష్కరించిన రాష్ట్రపతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జులై4:** మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 125 జయంతి వేడుకల ముగింపు కార్యక్రమం గచ్చిబౌలి స్టేడియంలో అంగరంగ వైభవంగా సాగాయి. ఈ కార్యక్రమానికి భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అతిధిగా హాజరయ్యారు. ఆమెతో పాటు ఈ వేడుకల్లో గవర్నర్ తమిళిసై,ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరావు,కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏపీలోని భీమవరంలో ఏర్పాటు చేసిన అల్లూరి స్మృతివనాన్ని వర్చువల్‌గా ద్రౌపది ముర్ము ప్రారంభించారు. అలాగే 30 అడుగుల అల్లూరి కాంస్య విగ్రహాన్ని కూడా ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడిన ద్రౌపది ముర్ము అన్యాయాలపై బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా పోరాడిన మన్యం వీరుడు అల్లూరి జీవనగాధ ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ఆయన అశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని ఆమె సూచించారు. భగత్ సింగ్



మంగళవారం హైదరాబాద్‌లో అల్లూరి సీతారామరాజు విగ్రహం వద్ద నమస్కరిస్తున్న రాష్ట్రపతి ముర్ము

బలిదానం తరహాలో.. అల్లూరి సీతారామరాజు త్యాగనిరతి యావత్ దేశ ప్రజలు గుర్తుంచుకోవాలన్నారు. మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు పోరాటం,దేశభక్తి అసమానమైనదని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. అల్లూరి సీతారామరాజు 125వ జయంతి వేడుకల ముగింపు కార్యక్రమం హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న ద్రౌపది ముర్ము మాట్లాడుతూ 'నేతాజీ పోరాటం వల్లే అల్లూరి సీతారామరాజు పోరాటం కూడా ప్రజల్లో స్ఫూర్తి నింపింది. మహనీయుల చరిత్రను భవిష్యత్ తరాలకు భద్రంగా అందించాలి. అల్లూరి ఒక ప్రత్యేకమైన యుద్ధ నైపుణ్యంతో అంగ్లేయులపై పోరాటం చేశారు' అని రాష్ట్రపతి వివరించారు. అల్లూరి జీవితం ఒక స్ఫూర్పిదాయకమని గవర్నర్ తమిళసై అన్నారు. అలాంటి వ్యక్తి జయంతి వేడుకల్లో పాల్గొనడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నామని హర్షం వ్యక్తం చేశారు. ≫2

# అల్లూరి అందరికి ఆదర్శం

## -సిఎం జగన్

**విజయవాడ, జులై 4, ప్రభాతవార్త ప్రతినిధి:** స్వాతంత్ర్య సమర యోధుడు,మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అల్లూరి సీతారామరాజుకు నివాళులర్పించారు. తెలుగుజాతి తెగువకు నిలువెత్తు నిదర్శనమైన మన్యం వీరుడు అల్లూరి జీవితం తరతరాలకు స్ఫూర్తిదాయకమని సిఎం వైఎస్ జగన్ కొనియాడారు. ఈ మేరకు ప్రజల హక్కుల కోసం, స్వాతంత్ర్య పోరాటం కోసం బ్రిటీష్ సామ్రాజ్యమనే మహా శక్తిని ఢీకొన్న విప్లవవీరుడు అల్లూరి సీతారామరాజు అని శ్లాఘించారు.ఆయన స్ఫూర్తితోనే దేశవ్యాప్తంగా అప్పటి ఉద్యమకారులో పరిపూర్ణ చైతన్యం చోటు చేసుకుందన్నారు.స్వాతంత్రం కోసం మృత్యువుకు ఎదురెళ్ళిన అల్లూరి తెలుగువారి తెగువకు ప్రతిబింబం అన్నారు.ఆయన చరిత్ర నేటి తరానికి స్ఫూరి_్తదాయకం కావాలన్నారు.అల్లూరి సీతారామరాజు మన తెలుగువారు కావడం గర్వకారణమన్నారు. అంతే కాకుండా ఆయన గిరిజన తెగల చైతన్యానికి,అభ్యుదయానికి కృషి చేశారన్నారు. ≫2



మంగళవారం సభావేదికపై గవర్నర్, శ్రీసత్యసాయి సెంట్రల్‌ట్రస్ట్ సభ్యులు

# డిజిటల్‌గా సత్యసాయి జిల్లా

## ప్రధాని నరేంద్ర మోడీ

## వర్చువల్‌గా సాయిహీరా గ్లోబల్ కన్వెన్షన్ సెంటర్‌ను ప్రారంభించిన ప్రధాని

**శ్రీసత్యసాయి జిల్లా, జులై 4, ప్రభాతవార్త ప్రతినిధి:**భగవాన్ సత్యసాయి బాబా మానవాళికి ఎన్నో సేవా కార్యక్రమాలు అందించారని, ఆయన చూపిన మార్గం సత్య, ధర్మ, శాంతి, అహింసలతో మానవతావిలువలతో తన సదేశం ద్వారా ఎంతో మందికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని దేశ ప్రధాని నరేంద్రమోడి పేర్కొన్నారు. పుట్టపర్తి ప్రశాంతి నిలయంలోని సాయిహీరా గ్లోబల్ కన్వెన్షన్ సెంటర్‌ను ప్రధానమంత్రి నరేంద్రమోడి వర్చువల్ విధానం ద్వారా న్యూ ఢిల్లీ నుండి బటన్ నొక్కి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ ముఖ్యఅతిథిగా, శ్రీసత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్.జె.రత్నాకర్, శ్రీసత్యసాయి ఇనిస్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ లర్నింగ్ ఛాన్స్‌లర్ కె.చక్రవర్తి, శ్రీసత్యసాయి సెంట్రల్‌ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ రహైకో హిర, ఎస్ఎస్.నాగనంద్, వి.మోహన్, శ్రీసత్యసాయి సేవా ఆర్గనైజేషన్ ఆల్‌ఇండియా ప్రెసిడెంట్ నిమిష్ పాండ్ల తదితరులు పాల్గొన్నారు. అనంతరం తొలుత సాయిరాం అంటూ ప్రధానమంత్రి నరేంద్రమోడి తన ప్రసంగాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ, ఏఆలోచన అయినా మానవతా విలువలతో కూడిన కార్యాచరణసాగించిప్పుడు అత్యంత ప్రభావితంగా ఉంటుందన్నారు. ఈ రోజు హిరాగ్లోబల్ కన్వెన్షన్ సెంటర్‌కే అంకితంకాకుండా శ్రీసత్యసాయి గ్లోబల్ కౌన్సిల్ లీడర్స్ కాన్ఫరెన్స్ కూడా జరుగుతోందన్నారు. దీని ఇతివృత్తం ఆచరణ మరియు ప్రేరేపణ అని ప్రధాన మంత్రి ప్రశంసించారు. సమాజం బాబాను అనుసరిస్తోందని, సమాజంలో నాయకత్వం, మంచి ప్రవర్తనల యొక్క ప్రాముఖ్యతను ప్రధాని వివరించారు. అందుకు శ్రీసత్యసాయి జీవితమే ప్రత్యక్ష ఉదాహరణ అని, ఈ రోజు భారత దేశం కూడా తన విధులకు ప్రాధాన్యతనిస్తూ కదులుతూ స్వాతంత్ర్య శతాబ్దిదిశగా ≫2

# ఎండోమెంట్స్‌చట్టం సవరణకు గవర్నర్ ఆమోదం

## ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ

**విజయవాడ,జులై4,ప్రభాతవార్తప్రతినిధి:** దేవాలయాల ఆస్తుల పరిరక్షణ కోసం ఎండోమెంట్స్ యాక్ట్‌కు సవరణ చేసేందుకు ఏపీ గవర్నర్ ఆమోదం తెలిపారు.దేవాదాయశాఖా మంత్రిత్వ శాఖ బాధ్యులు ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ ఈ విషయాన్ని మీడియాకు వెల్లడించారు.దేవాదాయ చట్టం సెక్షన్ 83లో మార్పులు చేర్పులతో దేవాలయ ఆస్తుల పరిరక్షణ జరు



గుతుందన్నారు.దేవాలయాల భూములు ఆక్రమణలను అడ్డుకోవడం కోసం రాష్ట్ర ,జిల్లా స్దాయి కమిటీలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్ర స్దాయిలోనే సీసీఎల్ఏ, జిల్లా స్దాయిలో జిల్లా కలెక్టరు అధ్యక్షతన కమిటీలు ఉంటాయన్నారు. రాష్ట్రంలో 4.53 లక్షల ఎకరాల దేవాలయాల భూములు ఉన్నాయన్నారు. దేవాలయాల భూములంటే కొందరికి ఎండోమెంట్ పోరంబోక భూములు అన్న అభి ≫2



# పోలవరం తొలి దశ పూర్తికి

# రూ.17,148కోట్లు

## కేంద్ర జలశక్తిశాఖ కీలక నిర్ణయం

**విజయవాడ,జులై4,ప్రభాతవార్తప్రతినిధి:** పోలవరం తొలి దశ పూర్తికి అవసరమై రూ.17,148 కోట్లు నిధుల మంజూరుకు కేంద్ర జలశక్తి శాఖ కీలక నిర్ణయం తీసుకుంది.ఇందుకు అవసరమైన ప్రతిపాదనలను ఈ మాసాంతానికి సిద్ధం చేయాలని కేంద్ర జలశక్తి వనరుల శాఖా మంత్రి గజేంద్రసింగ్ షేకావత్ అధికారులకు ఆదేశాలు జారీ చేసారు.ఢిల్లీలో పోలవరం ప్రాజెక్టు పనుల పురోగతిపై ఆయన సమీక్షించారు. రాష్ట్ర జలవనరుల శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్, ఈఎన్‌సీ నారాయణరెడ్డి, పీపీఏ సీఈవో శివ్‌నందన్‌కుమార్‌లు సమావేశంలో అన్ని వివరాలని కేంద్రమంత్రికి వివరించారు.ఈసీఆర్ఎఫ్ డ్యామ్ గ్యాప్-2వరదల ఉధృతికి ఏర్పడిన అగాధాలలో ఇసుక పూడ్చివేత పనులు పూర్తియ్యాయని వివరించారు. వైబ్రో కాంపాక్షన్ ద్వారా యథాస్ధితికి తెచ్చే పనులు చేస్తున్నామని అధికారులు తెలిపారు. షెడ్యూల్ ప్రకారమే పనులు చేస్తుండటం పట్ల కేంద్ర మంత్రి గజేంద్రసింగ్ షేకావత్ సంతృప్తిని వ్యక్తం చేసినట్లు సమాచారం.ఈ సమావేశ వివరాలను రాష్ట్ర జలవనరుల శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్, ఈఎన్‌సీ నారాయణరెడ్డి, పీపీఏ సీఈవో శివ్‌నందన్‌కుమార్‌లు మీడియాకు వివరిస్తూ ప్రాజెక్టు తొలిదశ పూర్తికి రూ.12,911,15 కోట్లు మంజూరు చేసేందుకు కేంద్ర ఆర్థిక ఆర్థికశాఖ అంగీకరించింది.41.5 మీటర్ల కాంటూరు పరిధిలోకి మరో 36 గ్రామాలు వస్తాయని వివరించినట్లు తెలిపారు.అక్కడి నిర్వాసితులకు పునరావాసంమ కల్పించాలని కోరినట్లు తెలిపారు.ఈ వ్యయాన్ని కలుపుకుంటే తొలిదశ పూర్తికి రూ.17,148కోట్లు అవసరమైన కేంద్రమంత్రికి వివరించామన్నారు, ఇందుకు మంత్రి షేకావత్ పూర్తి సుముఖతను తెలిపారన్నారు.ఈనెల 15లోగా సీడబ్ల్యుసీకి,పీపీఏకి పంపాలని సూచించారు.అనంతరంఈ నెల31లోగా కేంద్రజలశక్తిశాఖకు పంపాలని ఆదేశించారు. ≫2



ధరల పెరుగుదలకు నిరసనగా మంగళవారం న్యూఢిల్లీలో మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు మహార్యాలీ జరిపిన దృశ్యం

# పురందేశ్వరికి బిజెపి పగ్గాలు

ఆమె భర్త దగ్గుబాటి వెంకటేశ్వరరావు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు కొంత కాలం ఉపముఖ్యమంత్రి వ్యవహరించారు. పురందేశ్వరి(63) రాజకీయ జీవితాన్ని గమనిస్తే ఎన్టీఆర్ మరణానంతరం టీడీపీలో తొలి నుంచి చంద్రబాబుకు వ్యతిరేకంగా ఆమె వ్యవహరిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ నుంచి క్రియాశీలక రాజకీయాల్లోకి అడుగుపెట్టిన పురందేశ్వరి 2004లో బాపట్లనుంచి.2009 నుంచి కాంగ్రెస్ పార్టీ నుంచి పార్లమెంటుకు ఎన్నికయ్యారు. రాష్ట్ర విభజన అనంతర పరిణామాల్లో ఆమె భారతీయ జనతాపార్టీలో చేరారు. బీజేపీ,టీడీపీ పొత్తులో 2014లో ఆమె పార్లమెంటుకు పోటీ చేసి పరాజయం పాలయ్యారు. బిజెపిలో ఆమె మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శిగా వ్యవహరించారు. ప్రస్తుతం ఒడిశా బిజెపి ఇన్‌చార్జ్‌గా ఉన్నారు. రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలిగా అధిష్ఠానం పూర్వాపరాలతంగా నియమించినట్లు ఏపీలో రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. ఎన్టీఆర్ కుమార్తెగా, మాజీకేంద్రమంత్రిగా, పార్లమెంటేరియన్‌గా ఆమెకు ప్రజల్లోనుంచి గుర్తింపు ఉంది. ఆమెకు బిజెపి రాష్ట్ర పగ్గాలు అప్పగించినందువలన ఎన్టీఆర్ అభిమానులు, ప్రభుత్వంపై వ్యతిరేకతతో వున్న ఒక సామాజికవర్గ నాయకులు ఆమెకు మద్దతుగా నిలిచే అవకాశం ఉందంటున్నారు. అయితే ఆమెకు, ఆమె భర్తకు టీడీపీ నేత చంద్రబాబుతో సత్సంబంధాలు లేవు. 2014లో చంద్రబాబు ఉద్దేశపూర్వకంగానే ఆమెను ఎంపీగా ఓడించారనే దృష్టితో పురందేశ్వరి అభిమానులు బహిరంగంగానే వ్యక్తం చేస్తూ వచ్చారు. **బిజెపి జాతీయ కార్యనిర్వాహకవర్గ సభ్యుడిగా మాజీ సీఎం కిరణ్‌కుమార్‌రెడ్డి:** బిజెపి జాతీయ కార్యనిర్వాహకవర్గ సభ్యునిగా మాజీ సీఎం కిరణ్‌కుమార్‌రెడ్డికి ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా అవకాశం కల్పించారు. కిరణ్‌కుమార్‌రెడ్డి ఇటీవలే కాంగ్రెస్ నుంచి భారతీయ జనతాపార్టీలో చేరారు. ఆయనకు బిజెపి జాతీయ ఎగ్జిక్యూటివ్‌లో కీలక బాధ్యతనే అప్పగించింది. ఆయనకు తెలంగాణ ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించే అవకాశం ఉందంటున్నారు.

## పంజాబ్, జార్ఖండ్‌లోనూ కొత్త సారథులు

**న్యూఢిల్లీ,జులై 4:** సార్వత్రిక ఎన్నికలకు భవిష్యత్‌కార్యాచరణను ఇప్పటినుంచే బిజెపి రూపొందిస్తోంది. పలు రాష్ట్రాల బిజెపిచీఫ్‌లను కూడా మార్చింది. ఈ ఏడాది డిసెంబరులో ఎన్నికలకు రానున్న రాష్ట్రాల చీఫ్‌లను కూడా మార్చివేసింది. ఏపి తెలంగాణరాష్ట్రాలతోపాటు జార్ఖండ్, రాజస్థాన్ రాష్ట్రాలకు సైతం పార్టీ చీఫ్‌లను మార్చింది. ఇందులోభాగంగా పంజాబ్‌కు మాజీ ఎంపి కాంగ్రెస్‌పార్టీనుంచి బిజెపిలో గత ఏడాది వచ్చిచేరిన సీనియర్ నాయకుడు సునీల్‌కుమార్‌జాఖర్‌కు రాష్ట్ర బిజెపిసారధ్యబాధ్యతలు అప్పగించింది. పంజాబ్‌లో జాతీయత, సమైక్యత, సోదర భావంపెంపొందాలంటే బిజెపి ప్రభుత్వం రావాలని అందుకే బిజెపిలోకి వచ్చానని చెప్పిన సునీల్‌జాఖడ్ ఇపుడు పంజాబ్ బిజెపి చీఫ్‌గా నియమితులయ్యారు. అలాగే జార్ఖండ్ రాష్ట్ర మొట్టమొదటి ముఖ్యమంత్రి ప్రస్తుత అసెంబ్లీ విపక్షనేతగా ఉన్న బాబులాల్ మరాండి జార్ఖండ్ రాష్ట్ర బిజెపి అధ్యక్షుడుగా నియమిస్తున్నట్లు జాతీయ అధ్యక్షుడు జెపినడ్డా ప్రకటించారు. కొత్తచీఫ్‌లతోపాటు దేశవ్యాప్తంగా రాష్ట్రాల చీఫ్‌లు, ప్రధాన కార్యదర్శులు, రాష్ట్ర ఇన్‌ఛార్జిలను ఢిల్లీకి రావాలని బిజెపి ఆదేశాలు జారీచేసింది. చిత్తోర్‌ఘర్ ఎంపి సిపిజోషిని రాజస్థాన్ బిజెపి అధ్యక్షుడుగా ప్రకటించిన హైకమాండ్ బీహార్‌లో ఎమ్మెల్సీ సామ్రాట్‌చౌదరిని రాష్ట్ర బిజెపి అధ్యక్షుడుగా నియమించిన సంగతి తెలిసిందే. ఈ రాష్ట్రాలన్నీ ఇపుడు కొత్తగా అసెంబ్లీ ఎన్నికలకు వస్తున్నాయి. వీటితోపాటు వచ్చే ఏడాదిజరిగే సార్వత్రిక ఎన్నికలకు రాష్ట్రాల కేడర్‌ను సన్నద్ధం చేయడంకోసం కూడా ఈ నియామకాలుచేసినట్లు తెలుస్తోంది.

# శుభాలకు శ్రీకారం

కెపాసిటీ చేరుకొంటుందన్నారు. ఈ డెయిరీ ప్రారంభంతో ప్రత్యక్షంగా 5 వేల మందికి, పరోక్షంగా 2 లక్షల మందికి ఉపాధి లభిస్తోందన్నారు. జిల్లాలో ఆమూల్ డెయిరీ రావడంతో పాడి రైతులకు పాల ధర పెరిగిందన్నారు. 2020 డిసెంబర్ నాటికి గేదె పాలు లీటరు ధర రూ.67 వుంటే ఆమూల్ వచ్చాక ఈ రెండేళ్ళలో 8 సార్లు పాల ధర పెరిగి రూ.89.76కు చేరిందన్నారు. అలాగే ఆవు పాలు లీటర్ ధర ఆమూల్ రాకముందు లీటరుపై రూ.32 సైతం వుండేది కాదన్నారు. అయితే ప్రస్తుతం ఆవు పాల ధర రూ.43.69కు చేరిందన్నారు. అప్పటి వరకు పాడి రైతులను మోసం చేసిన ప్రైవేటు డెయిరీలు ఆమూల్ వచ్చిన అనంతరం వాళ్ల సైతం రేట్లు పెంచి రైతులకు చెల్లిస్తున్నారన్నారు. చిత్తూరు జిల్లాకు ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడు ఎన్ని అన్యాయాలు చేశారని ఎవరినైనా అడిగితే వారు కొకొల్లలుగా కథలు చెప్తారని అదే చిత్తూరు జిల్లాకు ఏమి మేలు చేశాడని ఎవరినైనా అడిగితే చెప్పడానికి ఒక్కటంటే ఒక్కటి కన్పించదన్నారు. రాజకీయ జీవితంను చంద్రగిరిలో ప్రారంభించి కుప్పంకు వలస వెళ్ళిన చంద్రబాబునాయుడు ఇప్పుడు కుప్పం ప్రజలు సైతం బైబై బాబు అంటున్నారన్నారు. ప్రస్తుతం 75 సంవత్సరాల వయస్సులో రాజకీయాల్లోకి వచ్చి ఇన్ని సంవత్సరాల తరువాత కుప్పంలో ఇప్పుడు ఇల్లు కట్టుకొంటానని మరో డ్రామాకు చంద్రబాబునాయుడు తెర లేపారన్నారు. కుప్పంలో నిరుపేదలకు ఇళ్ళు కట్టించి ఇస్తున్న తమ ప్రభుత్వం కుప్పంలో చంద్రబాబునాయుడు ఇల్లు కట్టుకోవడానికి పర్మిషన్ ఇవ్వలేదని ఆ నెపంను సైతం ఆయన తమపై వేస్తున్నారని సిఎం ఎద్దేవా చేశారు. రాష్ట్రానికి సిఎంగా చంద్రబాబు నాయుడు వున్న సమయంలో ఆయన వేలాది కార్మికులను బలి తీసుకొన్నారని సిఎం పేర్కొన్నారు. రాష్ట్రంలో చంద్రబాబునాయుడు సిఎంగా వున్న కాలంలో 54 ప్రభుత్వ, సహకార సంస్థలను మూసి వేయడం లేదా అమ్మకానికి పెట్టడం చేసి కార్మికుల కడుపులు కొట్టారన్నారు. ప్రతి సంస్థను ఓ పద్దతి ప్రకారం నష్టాల్లోకి తీసుకురావడం, ఆపై నష్టాల పెరుగుదలను చూపించి తనకు నచ్చిన వారికి నచ్చిన రేటుకు అమ్మేసేవారన్నారు. తన హెరిటేజ్ డెయిరీ కోసం రాష్ట్రంలోని రైతుల డెయిరీలను నష్టాల్లోకి లాగి ముడుపుల కోసం ఆల్విన్, రిపబ్లిక్ వంటి సంస్థలతో పాటు మిగిలిన సహకార సంస్థలను విక్రయించిన చరిత్ర చంద్రబాబునాయుడుదని ఎద్దేవా చేశారు. చంద్రబాబు నాయుడు హయాంలో సంస్థల అమ్మకాల కోసమే ప్రత్యేక విభాగం వుండేదన్నారు. హైదరాబాద్‌లో రాష్ట్ర సెక్రటేరియేట్‌లో మరొక సెక్రటేరియేట్ ఏర్పాటు చేసి దానికి ఇంప్లిమెంటేషన్ సెక్రటేరియేట్ అని పేరు పెట్టారన్నారు. 2004 సంవత్సరంలో ఎన్నికల్లో చంద్రబాబునాయుడు ఓడిపోకుండా వుంటే రాష్ట్రంలో ఆర్టీసీ, ప్రభుత్వ ఆసుపత్రులు వుండేవి కావన్నారు. అలాగే పిల్లలు చదువుకొనే పాఠశాలలు సైతం ప్రభుత్వ రంగంలో వుండేవి కాదన్నారు. అన్ని హోల్‌సేల్‌గా నారాయణ, చైతన్యలకు అమ్మివేసేవాడన్నారు. చంద్రబాబు నాయుడు ప్రభుత్వ రంగ సంస్థలను ఏ విధంగా మూసి వేయడం, లేదా విక్రయించడం ఎలా! అనే విషయంపై ఒక పుస్తకం రాసి దానికి ప్రైవేట్‌టైజేషన్ ఎ సక్సెస్ స్టోరీ అనే పుస్తకం రాసి ఘనత సాధించారన్నారు. ఈ సమావేశంలో డిప్యుటీ సిఎం నారాయణస్వామి, రాష్ట్ర మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఉషశ్రీ చరణ్, ఆర్‌కె రోజా, సిదిరి అప్పలరాజు, ఎంపీలు రెడ్డప్ప, ఎంవి మిధున్‌రెడ్డిలు, జడ్పీ ఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, ఎమ్మెల్సీ భరత్, ఎమ్మెల్యేలు ఆరణి శ్రీనివాసులు, ఎంఎస్ బాబు, నవాజ్ షరీఫ్, వెంకటేగౌడ, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, చిత్తూరు మేయర్ అముద, ఆర్టీసీ వైస్ ఛైర్మన్ విజయానందరెడ్డి, కలెక్టర్ సగిలి షన్మోహన్, జడ్పీ వైస్ ఛైర్మన్ భూమిరెడ్డి ధనం జయరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అల్లూరి అందరికి ఆదర్శం

అల్లూరి స్ఫూర్తితో తమ ప్రభుత్వం గిరిజన సంక్షేమానికి కృషి చేస్తోందన్నారు. తెలుగుజాతి పౌరుషాగ్నికి నిలువెత్తు నిదర్శనమైన మన్యం వీరుడు అల్లూరి జీవితం తరతరాలకు స్ఫూర్తిదాయకమని అల్లూరి జయంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తున్నా' అని ట్విట్టర్‌లోను సీఎం జగన్ ట్వీట్ చేసాం. ఇక రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో విప్లవవీరుడు అలూరి సీతారామరాజు జయంతి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతుంది. రాష్ట్ర ప్రభుత్వం అల్లూరి జయంతి కార్యక్రమాలను అదికారికంగా నిర్వహించాలని ఉత్తర్వులను జారీ చేసింది. దాంతో ఈ ఉత్సవాలను పంచాయతీల స్ధాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు అన్ని ప్రభుత్వ శాఖ పరిధిలో అల్లూరి జయంతిని ఘనంగా నిర్వహించారు.



మంగళవారం బాబా మహాసమాధి వద్ద నివాళులర్పిస్తున్న గవర్నర్ నజీర్ దంపతులు

# సత్యసాయి మహాసమాధిని సందర్శించిన గవర్నర్

**శ్రీసత్యసాయి జిల్లా, జులై 4, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రశాంతి నిలయంలోని సాయికుల్వంత్ సభా మండపం నందు భగవాన్ సత్యసాయిబాబా మహాసమాధిని రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ సతీసమేతంగా సందర్శించి నివాళులర్పించారు. అంతకుమునుపు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు, సంయుక్త కలెక్టర్ టి.ఎస్.చేతన్‌లు గవర్నర్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్ఛాలు అందించి దుశ్శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా నందివిగ్రహాన్ని గవర్నర్‌కు జ్ఞాపికగా కలెక్టర్, సంయుక్త కలెక్టర్లు అందించారు. అనంతరం ప్రశాంతి నిలయంలో పోలీస్ గౌరవ వందనాన్ని గవర్నర్ స్వీకరించి రోడ్డు మార్గం ద్వారా బెంగళూరుకు వెళ్లారు.

# డిజిటల్‌గా సత్యసాయి జిల్లా

పయనిస్తోందని, అమృత్ కాల్‌కి కర్తవ్యకాల్‌గా పేరుపెట్టడం జరిగిందనా న్నరు. ఆధ్యాత్మిక విలువల మార్గదర్శకత్వంలో వికాస్ (అభివృద్ధి), విరాసత్ (వారసత్వం) రెండూ ఉంటాయన్నారు. ఆధ్యాత్మిక ప్రాముఖ్యత కలిగిన ప్రదేశాలకు పునర్వైభవం ఉందని, భారత దేశంలో కూడా సాంకేతిక, ఆర్థిక వ్యవస్థలో అగ్రగామిగా ఉందన్నారు. ప్రపంచలోనే మూడవ అతిపెద్ద స్టార్టప్ ఎకో సిస్టమ్‌కు మద్దతునిచ్చే ప్రపంచంలోని టాప్ 5 ఆర్థిక వ్యవస్థలలో భారత దేశం ఇప్పుడు ఒకటిగా మారిందని ప్రధానమంత్రి నొక్కిచెప్పారు. డిజిటల్ టెక్నాలజీ 5జి వంటి రంగాల్లో ప్రపంచ అగ్రగామి దేశాలతో భారత్ పోటీ పడుతోందని, ప్రపంచంలో జరుగుతున్న రియల్‌టైంఆన్‌లైన్ లావాదేవీలలో 40% భారతదేశంలోనే జరుగుతున్నాయన్నారు. ఈ సందర్భంగా భక్తులు శ్రీసత్యసాయి జిల్లా మొత్తాన్ని డిజిటల్ ఎకానమీగా దిశగామార్చాలని ప్రధానిని కోరగా, ఈ తీర్మాణానికి అందరూ కలసి వస్తే భగవాన్ సత్యసాయి బాబా జయంతి నాటికి జిల్లా మొత్తాన్ని డిజిటల్‌గా మారుస్తామని ప్రధాని సూచించారు.

# అసమాన వీరుడు అల్లూరి

అల్లూరి భారతమాత ముద్దుబిడ్డ అని కొనియాడారు. పశ్చిమ గోదావరి జిల్లా భీమవరంలో ఏర్పాటు చేసిన అల్లూరి 30అడుగుల కాంస్య విగ్రహం, స్మతి వనాన్ని హైదరాబాద్ నుంచి రాష్ట్రపతి వర్చువల్‌గా ప్రారంభించారు. **కొత్త తరానికి ఆయన పోరాట స్ఫూర్తి: తెలంగాణ సిఎం కెసిఆర్ :** అల్లూరి సీతారామరాజు జయంతి ఉత్సవాలు కొత్త తరానికి ఆయన పోరాటం స్ఫూర్తిని తెలియజేశాయని తెలంగాణ సిఎం కెసిఆర్ అన్నారు. బ్రిటీష్ బంధనాల నుంచి భారతమాత విముక్తి కోసం పోరాడిన మన్యం వీరుడు అల్లూరిఅని చెప్పారు. అల్లూరి గొప్ప తనాన్ని,చరిత్రను ముందు తరాలకు తీసుకెళ్లాలి అని చెప్పారు. అల్లూరి సీతారామరాజు దైవాంశ సంభూతుడిని భావిస్తా. మహాకవి శ్రీశ్రీ అల్లూరి గురించి రాసిన తెల్లవారి గుండెల్లో నిదురించిన వాడా... మాలో నిదురించిన పౌరుషాగ్ని రగిలిం చిన వాడా' సినిమా ఆపట చాల పాపులర్ అయిందన్నారు. ఆ పాటను నేను చాలా ఇష్టంగా వినేవాడిని అని చెప్పారు. 26 సంవత్సరాల పిన్న వయసులోనే రవి అస్తమించని బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించారు. భరతజాతి చెప్పుకొనే ఎంతో మంది అమరవీరుల సరసన మేము తక్కువ కాదని మన తెలుగుజాని నిలబెట్టిన గొప్ప మహానీయుడు అల్లూరి అని సిఎం కెసిఆర్ కొనియాడారు. అన్నెంపున్నెం ఎరుగనటువంటి మన్యం బిడ్డల కన్నీరు తుడిచి, గడ్డిపరకలను గడ్డపారలుగా మార్చిన మహాయోధుడు మన అల్లూరి అని పేర్కొన్నారు. **గొప్ప వ్యక్తుల స్మరణతోనే చరిత్రకు గుర్తింపు: కిషన్‌రెడ్డి :** కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ... గొప్ప వ్యక్తుల స్మరణతోనే చరిత్రకు గుర్తింపు వస్తుందన్నారు. చరిత్ర స్మరించుకోదగ్గ వీరుడు అల్లూరి సీతామారాజు అని అభిప్రాయపడ్డారు. 125వ జయంతి వేశ దేశమంతా గర్వంగా నివాళి అర్పిస్తోందని కిషన్‌రెడ్డి గుర్తు చేశారు. అల్లూరిలో వీరత్వమే కాదు...అనేక కోణాలు ఉన్నాయని, అల్లూరి ఒక వర్గానికే పరిమితమైన వ్యక్తి కాదన్నారు. సూర్యచంద్రులు ఉన్నంత వరకు విస్మరించలేని క్షత్రియ వీరుడు అల్లూరి సీతారామరాజు అని కొనియాడారు. అల్లూరి వీరుడు మాత్రమే కాదని, వైద్యుడు, ఆధ్యాత్మిక వేత్త కూడా అని పేర్కొన్నారు. 125 జయంతి వేళ అల్లూరికి దేశమంతా గర్వంగా నివాళి అర్పిస్తోందని కిషన్‌రెడ్డి తెలిపారు.

# రూ.17,148 కోట్లు

ఈ ప్రతిపాదనను కేంద్ర మంత్రిమండలిలో ప్రవేశపెట్టి ఆమోదం తీసుకుంటామరి ప్రాజెక్ట్‌కు నిధులు విడుదల చేస్తామని షెకావత్ తెలిపారన్నారు. పోలవరం పనులకు సంబంధించి స్టాప్ వర్క్ ఆర్డర్‌ను మరో ఏడాది పాటు నిలిపి వేస్తూ కేంద్రం ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. 2024 జూలై లేదా సుప్రీం కోర్టులో కేంద్రజలశక్తి అఫిడవిట్ దాఖలు చేసే దాకా ఈ ఉత్తర్వులు అమలులోనే ఉంటాయని తెలిపారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు పోలవరం ప్రాజక్టు పనులను నిలిపేయాలంటూ జారీ చేసిన స్టాప్ వర్క్ ఆర్డర్ అమలును మరో ఏడాది పాటు నిలపుదల చేస్తూ కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ శాస్త్రవేత్త యోగేంద్రపాల్ సింగ్ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు.

# ఎండోమెంట్స్‌చట్టం సవరణకు గవర్నర్ ఆమోదం

ప్రాయం ఉంద న్నారు. దుర్గగుడిలో ఈవో, పాలకవర్గం నడుమ వివాదాలు ఉన్నయంటూ వస్తున్న ప్రచారంలో నిజం లేదన్నారు, అయితే పాలకవర్గం తన పరిధిని తెలుసుకోవాలన్నారు. వారి విధులు బాధ్యతలపై త్వరలోనే అవగాహన కల్పిస్తా మ న్నారు. రాష్ట్రంలో దేవాలయాల అభివృద్ధికి కీలక చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆలయాల్లో అవినీతి, అక్రమాలను అదుపులో ఉంచేందుకు చర్యలు చేపట్టామన్నారు. ప్రతి మూడు నెలలకు ఒక సారి ప్రధాన ఆలయాల్లో అంతర్గత బదిలీలు ఉంటాయన్నారు. ప్రతి ఆలయంలో భద్రతా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

## వారం - వర్జ్యం

**5-7-2023 బుధవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం,
ఆషాఢ మాసం, కృష్ణ పక్షం, కార్తె ఆరుద్ర
విదియ మ.12-56; ఉత్తరాషాఢ ఉ.08-48
వర్జ్యం మ.12-31 ల 02-00
రా.కా. మ.12-00 ల 1-30
యమగండం ఉ.7-30 ల 9-00 వ
దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ

# చిరుధాన్యాల సాగుకు అత్యధిక ప్రోత్సాహం

ద్వారా రాయితీపై అందిస్తున్నామన్నారు. ఇదే సందర్భంలో ప్రతి ఏటా టమోటో ఉత్పత్తులు మన రాష్ట్రంలో అత్యధిక స్థాయిలో ఉంటాయన్నారు. టమోటోను నిత్యావసర వినియోగంతో పాటుగా, ప్రాసెసింగ్ వీలుగా కుడా వినియోగంలోకి తీసుకునే విధంగా వంగడాలను ఎంపిక చేసి సాగు చేయాలన్నారు. పంటల ఉత్పత్తులకు ఖచ్చితంగా డిమాండ్ ఉంటుందని, మార్కెటింగ్‌లో దళారుల ధరలను మందగింప చేయడం వలన ఇబ్బందులు తలెత్తున్నాయన్నారు., ఈ పరిస్ధితిని నియంత్రించడానికే మనం రైతులకు మార్కెటింగ్ కల్పిస్తున్నామన్నారు. అరటి, చీనీ., టమోటా, బత్తాయి, నిమ్మ ఇతర పంటల సాగుదారులు లాభాల్లో ఉండాలన్నారు. నియోజకవర్గాల వారిగా తొలివిడుతలో 3250 కమ్యూనిటీ హైరింగ్ సెంటర్లు, మలి విడుతలో అదే సంఖ్యలో ఏర్పాటు చేసా_మన్నారు. వీటిలో హార్వేస్టర్లు, 85హబ్స్ ఏర్పాటు చేస్తారు. మూడవ దశలో ఈ ఏడాది డిసెంబరునాటికి 4250 సెంటర్లు. 535 హార్వెస్టర్లు, 85 హబ్స్ ఏర్పాటు చేస్తారు. రాష్ట్రంలో నిర్దిష్ట వ్యవధిలో మొత_ంగా 10750 కమ్యూనిటి కేం ద్రాలు అందుబాటులోకి వస్తాయన్నారు. మల్టీ పర్పస్ ఫెసిలిటీ సెంటర్లల్లో సదుపాయాల కోసం రూ.14,562 కోట్లు వ్యయం చేస్తున్నట్లు వివరించారు. అరటి, చీనీ, టమోటా, ఉల్లి, నిమ్మ, పసుపు, మిర్చి తదితర పంటలకు మార్కెట్ లేక, కనీస గిట్టుబాటు ధరలు లభించక ఆందోళన చెందుతున్నారన్నారు. పంటలు అమ్ముకునేందుకు ఏ రైతు ఇబ్బంది పడకూడదన్నారు. ఆయా పంటల విషయంలో ఫుడ్ ప్రాసెసింగ్‌ను ప్రోత్స హించాలన్నారు. పంటల అమ్మకాల కోసం రైతులు రోడ్డు ఎక్కే పరిస్ధితి రావొద్దన్నారు. మళ్ళీ అలాంటి పరిస్ధితులు ఎక్కడా కన్పించలేదన్నారు. రైతుల ప్రయోజనాలు కాపాడాలంటే ఏ పంట, ఎంత వరకు కొనుగోలు చేయాలి., ఎంత ఫుడ్ ప్రాసెసింగ్‌కు తరలించాలన్న దానిపై అధికారులు దృష్టిపెట్టాలన్నారు. ప్రత్యేక చిరు ధాన్యాల(మిల్లెట్స్)బోర్డు ద్వారా కొనుగోళ్ళను వేగవంతం చేస్తోంది. వ్యవసాయంలో తక్కువ పెట్టుబడితో సేంద్రీయ సాగుపద్దతుల్లో ఎక్కువ ఉత్పత్తులను సాధించే దిశగా రైతులకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందన్నారు. రైతుల అభ్యున్నతికి రాష్ట్రప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తోందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు. రైతుల కష్టాలను తీర్చడానికి వ్యవస్థీకృతంగా సిద్ధం కావాలన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్‌తో పాటుగా, మిల్లెట్ ప్రాసెసింగ్‌పైన దృష్టి పెట్టాలన్నారు. ఉద్యాన పంటలను సాగు చేసే రైతులను దృష్టిలో ఉంచుకుని వారికి ప్రయోజనం కలిగించేందుకు రాష్ట్రంలో పార్లమెంటు నియోజకవర్గానికి ఒక్కటి తగ్గకుండా 25 ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాట్లు చేయాలని సీఎం జగన్ ఆదేశించారు. సరిగ్గా మార్కెటింగ్ జరుగక, గిట్టుబాటు ధర లభించక ఇబ్బందులు కలిగిస్తున్న ఏడు, ఎనిమిది రకాల పంటను గుర్తించి, వాటి ప్రాసెసింగ్‌తో పాటు, వాల్యు ఎడిషన్ ఏం చేయగలమో ఆలోచించాలన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్‌పై ప్రఖ్యాత కంపెనీలతో ఒప్పందం చేపుకోవాలన్నారు. పంటలు అమ్ముడు పోవడం లేదని, రైతులు ఆందోళన పడకూడదన్నారు. వీటన్నింటికి సంబంధించి ఎక్కడెక్కడ ఏమీ చేస్తున్నారో దానిపై నెల రోజుల్లో నివేదిక సిద్దం చేయాలన్నారు. అదే విధంగా రైతు భరోసా కేంద్రాల స్థాయి నుంచి ఎక్కడెక్కడ ఫుడ్ ప్రాసెసింగ్ చేయగలమనే ఆలోచన చేయాలన్నారు. ఎప్పటిలోగా వాటిని ఏర్పాటు చేయగలం, ఇందుకు ఎంత ఖర్చు అవుతుందనే వాటిపై సమగ్ర నివేదికను రూపొందించాలన్నారు. తదనుగుణంగా ఒక కార్యచరణ ప్రణాళికతో ముందుకు వెళ్దామన్నారు. ప్రాథమిక స్థాయిలో ఫుడ్ ప్రాసెసింగ్, మండల ,నియోజకవర్గాల స్థాయిల్లో తదుపరి ప్రాసెసింగ్‌కు సంబంధించి అంచనాలు తయారు చేయాలన్నారు. రాయలసీమ, ప్రకాశం వంటి ప్రాంతాల్లో 10 ఎకరాల్లోపు, మిగిలిన చోట్ల అయిదు ఎకరాల్లోపు రైతులకు డ్రిప్, స్ప్రింక్లరు సదుపాయాల్లో ప్రాముఖ్యతను ఇవ్వాలన్నారు. దీనిపై పూర్తి స్థాయిలో ఆలోచనలు చేసి, ఒక కచ్చితమై కార్యచరణ ప్రణాళికను రూపొందించాలన్నారు. ౦తు భరోసా కింద ప్రభుత్వం వీరికి మూడు పరా య్యాలుగా ప్రతి ఏడాది పంటల సీజనుల్లో పెట్టుబడి సాయాన్ని అందిస్తుందన్నారు. అయినప్పటికి సాగు పద్దతుల్లోను, విత్తనాలు, ఇతరత్రా వారికి అండగా నిలిచివుండాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేన్నారు. ఆ దిశలోనే వారికి రైతు భరోసా కేంద్రాల ద్వారా పరిపూర్ణ సహకారాన్ని అందిస్తోందన్నారు. రైతు భరోసా కేంద్రాలకు అనుసంధానంగా ఏర్పాటు చేస్తున్న బహుళార్దక ప్రయోజన (మల్టీ పర్పస్ పెసిలిటీ సెంటర్ల)పై అధికార యంత్రాంగం ప్రత్యేక శ్రద్ధను చేపట్టాల్సి వుందన్నారు. ఈ కేంద్రాల్లో దాదాపు 14 రకాల సదుపాయాలు అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు. డ్రైస్టోరేజీ, డ్రైయింగ్ ఫ్లాట్ ఫాం, గౌడౌన్లు, హార్టికల్చర్ ఇన్‌స్రాస్టక్చర్, ప్రైమరీ ప్రాసెసింగ్ సెంటర్లు, యంత్రపరికరాలు, ప్రొక్యూర్‌మెంట్ సెంటర్లు, ఈ- మార్కెటింగ్, జనతా బజార్లు, ప్రైమరీ ప్రాసెసింగ్ యూనిట్లు తదితర సదుపాయాలు అందుబాటులో ఉంటాయన్నారు. ప్రతి రైతు భరోపా కేంద్ర పరిధిలోను సేంద్రీయ, సహజ వ్యవసాయ పద్దతులను ప్రమోట్ చేయాలని ఈ సందర్భంగా సీఎం జగన్ కీలకాదేశాలు జారీ చేసారు

## వార్తాఫలం

**మేషం:** రుణాలు చేస్తారు. క్రయ-విక్రయాలు యథాతథంగా ఉంటాయి.

**వృషభం:** స్త్రీలకు సమస్యలుంటాయి. చోర భయం పొంచి వుంది.

**మిథునం:** వ్యాపారులకు లాభాలుంటాయి. కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి.

**కర్కాటకం:** భాగస్వామ్య వ్యాపారులు విడిపోతారు. రుణాలు చేస్తారు.

**సింహం:** వృత్తి రంగాల్లోనివారికి సమస్యలు ఉంటాయి. స్వల్ప ధన నష్ట సూచన.

**కన్య:** కుటుంబ సభ్యులతో ఉత్సాహంగా గడుపుతారు. సమస్యలు పరిష్కారమవుతాయి.

**తుల:** ప్రశాంతత కరువవుతుంది. ఉద్యోగంలో ఒడుదుడుకులు ఉంటాయి.

**వృశ్చికం:** కుటుంబ గౌరవం పెంపొందుతుంది. ఉద్యోగులకు పదోన్నతి.

**ధనస్సు:** బంధు, మిత్రులను కలుసుకుంటారు. ఉద్యోగం లభిస్తుంది.

**మకరం:** దూర ప్రాంత ప్రయాణ సూచనలున్నాయి. విద్యార్థులకు శుభ యోగం.

**కుంభం:** ఆర్థికంగా బాగుంటుంది. కుటుంబ ఖర్చులు పెరుగుతాయి.

**మీనం:** వ్యాపారాభివృద్ధి బాగుంటుంది. కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. స్త్రీలకు శుభ యోగం.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

### SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:04/07/23

DAY - SINGAM SERIES Dr No:194
1st Prize Rs.100000/- 986714
2nd Prize Rs.7000/- 95639
3rd Prize Rs.3500/-
27437 39899 41331 45921 45966
76704 77992 79111 87348 99433
4th Prize Rs.200/-
2458 3390 4089 4708 5492 6209 6494
8060 8747 9287
5th Prize Rs.100/-
0453 0758 1236 2956 4490 4557 4585
5125 8141 9626
6th Prize Rs.50/-
0096 2283 4053 5256 6633 7307 9199
0341 2284 4258 5461 6725 7403 9414
0519 2302 4300 5512 6758 7486 9479
0573 2874 4399 5579 6774 7620 9589
0665 3111 4407 5587 6826 7643 9593
0995 3184 4559 5645 6882 7659 9641
1015 3302 4579 5691 6901 7793 9686
1187 3331 4637 5738 6925 8037 9803
1201 3426 4651 5747 6958 8106 9911
1451 3546 4772 5930 7001 8152 9939
1533 3642 4897 5967 7019 8237
1569 3767 4909 5994 7096 8383
1665 3872 5149 6078 7164 8629
1847 3874 5207 6242 7213 8991
1940 3929 5208 6492 7247 9196

DAY - KUIL SERIES Dr No:194
1st Prize Rs.100000/- 336636
2nd Prize Rs.7000/- 77210
3rd Prize Rs.3500/-
12504 41099 45915 46737 50283
68947 71169 74617 79001 94883
4th Prize Rs.200/-
0056 1562 1582 2254 2509 4544 5702
6495 6725 8034
5th Prize Rs.100/-
1278 1777 2059 4016 6004 6162 6279
7727 8277 8958
6th Prize Rs.50/-
0213 1725 2510 4051 5804 7315 8891
0227 1843 2629 4083 5909 7321 8932
0353 1909 2683 4225 5919 7351 9019
0470 1925 2771 4370 6316 7401 9046
0515 1991 2805 4495 6532 7543 9198
0580 2043 2825 4522 6635 7784 9234
0641 2119 2910 4778 6661 7819 9306
0686 2157 2984 4889 6756 7891 9359
0861 2280 3055 5114 6759 7977 9720
0894 2290 3106 5240 6935 8365 9771
1095 2292 3108 5294 7019 8393
1101 2371 3385 5475 7151 8408
1188 2393 3644 5501 7191 8466
1352 2470 3806 5658 7229 8479
1509 2501 4004 5740 7293 8878

### ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:04/07/23

DAY - ROSA SERIES Dr No:194
1st Prize Rs.100000/- 485729
2nd Prize Rs.7000/- 65003
3rd Prize Rs.3500/-
06838 08738 29467 55349 56594
72151 74773 77342 88892 98880
4th Prize Rs.200/-
0927 3051 4127 4604 5133 5577 5908
6464 7701 8180
5th Prize Rs.100/-
0914 1990 2701 3392 5192 5456 6256
6281 8559 8663
6th Prize Rs.50/-
0071 0973 2414 4188 5293 7408 9177
0125 1020 2484 4221 5317 7569 9287
0175 1108 2623 4236 5412 7621 9294
0183 1141 2763 4239 5522 7855 9310
0300 1180 2839 4284 5593 8046 9443
0344 1234 2982 4327 5798 8154 9479
0418 1265 3069 4573 6301 8596 9544
0422 1318 3170 4679 6347 8612 9915
0474 1446 3267 4690 6550 8723 9949
0574 1536 3383 4819 6732 8745 9954
0587 1919 3468 4837 6999 8833
0595 1965 3493 5141 7145 8900
0715 1976 3566 5180 7209 9030
0759 2087 4053 5266 7325 9144
0930 2288 4169 5290 7403 9174

DAY - DEAR SERIES Dr No:194
1st Prize Rs.100000/- 538541
2nd Prize Rs.7000/- 96564
3rd Prize Rs.3500/-
12708 25739 29535 35415 53309
71112 77124 79273 84440 90954
4th Prize Rs.200/-
1352 1359 3317 6110 6286 6942 7934
8075 8956 9060
5th Prize Rs.100/-
1025 3134 4595 6111 6125 6320 6470
7442 8687 9792
6th Prize Rs.50/-
0052 1630 3249 4958 6506 7944 9113
0116 1802 3263 5110 6598 8007 9236
0132 1927 3473 5231 6623 8048 9262
0197 2005 3707 5371 6694 8203 9412
0589 2055 3711 5435 6810 8451 9454
0598 2168 3956 5626 6877 8458 9533
0761 2242 3972 5675 6952 8554 9664
0844 2372 4003 5718 7648 8561 9713
0855 2483 4158 5754 7713 8789 9782
1042 2517 4523 5854 7750 8845 9803
1135 2692 4694 5945 7778 8885
1304 2714 4762 6092 7797 8891
1308 2903 4847 6299 7804 8910
1315 2988 4856 6400 7869 8990
1414 3159 4941 6489 7905 9021

### THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:04/07/23

DAY - THANGAM SERIES Dr No:194
1st Prize Rs.100000/- 299109
2nd Prize Rs.7000/- 25270
3rd Prize Rs.3500/-
08560 09035 10420 18656 29028
29922 65403 76485 92250 99832
4th Prize Rs.200/-
0046 0081 1294 1355 1588 1978 3989
7617 8504 9045
5th Prize Rs.100/-
2166 2789 4040 6151 6442 7484 7612
7881 8693 9002
6th Prize Rs.50/-
0180 1455 3051 4323 6405 7842 8722
0190 1609 3241 4338 6486 8057 9099
0215 1635 3315 4434 6519 8128 9101
0331 1860 3431 4457 6641 8207 9545
0372 1871 3433 4589 6663 8244 9633
0644 2000 3485 4645 6695 8278 9751
0723 2205 3602 4668 7159 8281 9819
0890 2343 3603 5239 7280 8352 9825
0930 2369 3621 5306 7300 8404 9886
0962 2852 3663 5475 7329 8411 9918
0989 2853 3679 5577 7363 8475
1231 2887 3748 5706 7373 8498
1336 2900 4097 5726 7674 8548
1380 2944 4170 6009 7729 8634
1404 2969 4208 6202 7789 8647

DAY - VAIRAM SERIES Dr No:53
1st Prize Rs.50000/- 923478
2nd Prize Rs.7000/- 42089
3rd Prize Rs.3500/-
13080 14625 21968 27748 51940
66261 72188 87995 89043 90727
4th Prize Rs.200/-
0320 0367 1367 2536 3859 4807 5516
5923 8222 9344
5th Prize Rs.100/-
0366 2776 3264 3712 4317 4643 5017
6215 6375 9259
6th Prize Rs.50/-
0064 1617 3102 4373 5964 7371 8849
0072 1747 3112 4594 6107 7384 9122
0121 1815 3253 4671 6380 7441 9359
0232 1889 3552 4700 6464 7529 9469
0492 2101 3565 4749 6581 7637 9496
0554 2164 3734 4805 6622 7932 9548
0800 2449 3770 4879 6656 7948 9593
0890 2532 3800 5031 6701 8000 9626
0937 2637 3848 5370 6704 8220 9772
0947 2657 3909 5448 6933 8250 9824
0967 2822 3975 5590 6964 8386
1077 2842 4018 5717 7010 8434
1296 2886 4034 5856 7177 8554
1404 2952 4168 5873 7281 8663
1610 2956 4363 5879 7305 8806

### NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:04/07/23

DAY - NALLANERAM SERIES Dr No:194
1st Prize Rs.50000/- 387160
2nd Prize Rs.7000/- 86596
3rd Prize Rs.3500/-
03524 10855 17490 28000 31470
40691 42327 61125 63460 79526
4th Prize Rs.200/-
0501 2011 3304 4123 5676 5858 6671
7029 9039 9868
5th Prize Rs.100/-
1445 2747 3071 3542 3612 4810 6724
7856 8988 9032
6th Prize Rs.50/-
0042 1604 3150 4353 5366 6630 8432
0088 1615 3252 4373 5400 6718 8510
0102 1798 3396 4396 5413 7047 8944
0297 1837 3409 4398 5556 7164 9265
0300 1885 3440 4403 5577 7354 9371
0385 1999 3457 4420 5691 7369 9436
0483 2019 3491 4476 5748 7496 9479
0524 2041 3623 4506 5814 7599 9501
0620 2307 3653 4512 5850 7616 9621
0667 2376 3788 4658 5873 7928 9754
0732 2837 3926 4779 6028 8002
0803 2892 3971 4855 6065 8042
1047 2937 4024 4961 6214 8052
1287 3004 4159 5095 6250 8120
1432 3082 4261 5151 6534 8173

DAY - MANI SERIES Dr No:53
1st Prize Rs.50000/- 336672
2nd Prize Rs.7000/- 43688
3rd Prize Rs.3500/-
04979 05390 13807 20455 20741
49819 54632 61594 85383 97529
4th Prize Rs.200/-
1348 4719 5483 5757 6518 6782 8435
8823 9249 9552
5th Prize Rs.100/-
1662 3364 5875 6635 6999 7327 7447
8361 9557 9702
6th Prize Rs.50/-
0105 1349 2599 4301 5488 7207 8927
0164 1526 2698 4456 5582 7394 8984
0256 1539 2943 4460 5641 7535 9064
0444 1552 3010 4678 5769 8316 9442
0663 1610 3126 4706 5861 8414 9507
0703 1794 3173 4847 6293 8526 9597
0727 1826 3195 4883 6416 8543 9804
0814 1850 3262 4907 6673 8652 9814
0819 1966 3298 4946 6677 8695 9838
0951 2251 3308 4968 6760 8720 9876
1024 2354 3395 5031 6764 8729
1074 2387 3479 5050 6928 8776
1256 2497 3926 5099 7060 8817
1257 2508 4163 5245 7079 8879
1306 2544 4251 5482 7131 8910

### KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:04/07/23

DAY - KUMARAN SERIES Dr No:194
1st Prize Rs.50000/- 137726
2nd Prize Rs.7000/- 45535
3rd Prize Rs.3500/-
14027 19112 25538 26415 53025
65348 72338 81732 86825 87263
4th Prize Rs.200/-
0461 0507 1490 2149 2514 5436 6701
8235 8963 9201
5th Prize Rs.100/-
0181 1277 1576 1633 5596 7401 7412
8833 8879 9225
6th Prize Rs.50/-
0075 2203 3547 5422 7331 8470 9356
0147 2226 3552 5425 7371 8546 9370
0264 2382 3652 5482 7483 8587 9427
0293 2462 3904 5543 7501 8683 9452
0318 2553 4143 6010 7517 8837 9459
0375 2608 4472 6273 7518 8895 9564
0449 2872 4502 6302 7923 8901 9851
0488 2936 4656 6420 7951 9010 9853
0523 2962 4763 6522 8086 9033 9880
0908 3125 4838 6750 8150 9057 9901
1015 3167 4890 6995 8212 9093
1145 3191 4956 7049 8354 9139
1183 3206 5083 7078 8356 9167
1286 3404 5238 7139 8421 9211
2181 3472 5372 7186 8429 9247

DAY - VISHNU SERIES Dr No:194
1st Prize Rs.50000/- 652518
2nd Prize Rs.7000/- 63531
3rd Prize Rs.3500/-
00525 19759 30015 30819 32131
63485 67407 77944 80829 94893
4th Prize Rs.200/-
0036 0057 1503 2375 3997 5266 7238
8422 8739 9513
5th Prize Rs.100/-
0137 1268 2116 2184 4606 4621 5394
5758 8085 9674
6th Prize Rs.50/-
0232 1204 2667 4153 6188 7384 9180
0269 1355 2804 4241 6245 7470 9261
0352 1407 2884 4295 6312 7572 9363
0378 1479 2952 4753 6385 7671 9474
0394 1769 3007 4845 6503 7837 9592
0407 1807 3111 4929 6532 7997 9725
0429 1917 3158 4958 6551 8267 9744
0537 2243 3323 5031 6868 8606 9836
0660 2295 3426 5064 6870 8896 9944
0778 2298 3430 5349 6975 8897 9958
0877 2349 3611 5389 7000 9029
0995 2373 3653 5629 7093 9047
1100 2463 3660 5645 7128 9085
1152 2491 3777 5718 7260 9092
1179 2521 4131 6153 7360 9139

### SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:04/07/23

SWARNALAXMI SERIES Dr No:194
1st Prize Rs.50000/- 948400
2nd Prize Rs.7000/- 83734
3rd Prize Rs.3500/-
15242 26435 26811 37407 48993
59812 61602 72828 83514 94541
4th Prize Rs.200/-
2556 2795 3137 4230 4392 5424 6820
7005 8404 8817
5th Prize Rs.100/-
2408 3233 4493 5156 5292 5363 6397
7651 7731 8693
6th Prize Rs.50/-
0006 1614 2926 4562 6313 7637 8407
0069 1700 3028 4717 6368 7710 8914
0071 1705 3067 4742 6756 7723 8973
0211 1978 3260 5027 6940 7766 9030
0477 2020 3276 5051 7041 7785 9260
0585 2022 3277 5088 7054 7838 9361
0656 2039 3355 5144 7112 8013 9388
0680 2216 3476 5243 7115 8108 9521
1036 2402 3581 5357 7200 8111 9655
1182 2411 3838 5572 7217 8122 9921
1228 2446 3946 5671 7257 8156
1329 2496 3979 5838 7372 8187
1334 2710 4081 6018 7405 8227
1368 2827 4248 6021 7529 8293
1603 2900 4378 6112 7551 8326

DAY - LION SERIES Dr No:53
1st Prize Rs.50000/- 725123
2nd Prize Rs.7000/- 47942
3rd Prize Rs.3500/-
14553 25896 36322 47109 58879
69651 71319 82304 82908 93501
4th Prize Rs.200/-
0498 1356 1960 3684 5070 5140 7518
8647 9399 9565
5th Prize Rs.100/-
0351 1297 1663 1684 4017 4596 5347
7591 7848 9435
6th Prize Rs.50/-
0016 2254 3982 4693 5993 7762 8697
0189 2292 4079 4915 6126 7783 8806
0485 2323 4095 4968 6215 7820 8925
0880 2523 4111 5003 6398 7835 9170
0903 2526 4222 5165 6418 7909 9227
0939 2880 4255 5263 6562 7943 9312
1182 3079 4284 5272 6894 8019 9451
1195 3372 4375 5291 7030 8038 9687
1465 3539 4410 5430 7069 8045 9907
1550 3616 4432 5453 7182 8170 9996
1818 3703 4484 5499 7202 8203
1947 3722 4539 5738 7280 8476
2012 3835 4580 5763 7375 8517
2115 3906 4601 5800 7432 8630
2199 3909 4660 5980 7486 8696

# జగన్ చర్యలతో 'పోలవరం' పనులు ప్రశ్నార్థకం



## కేంద్రమంత్రి షెకావత్ వ్యాఖ్యలపై నోరుమెదపని ప్రభుత్వం

## టిడిపి అధికారంలోకి వచ్చి ఉంటే 2020 నాటికే 'పోలవరం' పూర్తయ్యేది

## మీడియా సమావేశంలో ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు

**అమరావతి, జులై 4, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిప ప్రభుత్వం 2019లో అధికారంలోకి వచ్చిఉంటే చంద్రబాబు నేతృత్వంలో పోలవరం ప్రాజెక్టు 2020 నాటికి పూర్తయ్యేదని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు, ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు అన్నారు. మంగళవారం ఇక్కడి పార్టీ జాతీయ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. నదుల అనుసంధానమనే గొప్ప ప్రక్రియ పూర్తికావటంతోపాటు, గోదావరి జలాలతో ఆంధ్రప్రదేశ్ సస్యశ్యామలమై ఉండేదని అన్నారు. జగన్‌రెడ్డి సిఎం కావటమే పోలవరంకు శాపంగా మారిందని అన్నారు. సిఎం ధనదాహం, చేతగానితనం, అసమర్థత పోలవరానికి గ్రహణాలుగా దాపురించాయని అన్నారు. పోలవరం ప్రాజెక్టులో అంతర్భాగమైన గైడ్ బండ్ కుంగిపోవటంపై కేంద్ర జలవనరులశాఖ మంత్రి గజేంద్ర షెకావత్ ఎపి ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తంచేశారని గుర్తు చేశారు. కేంద్ర మంత్రి పోలవరం నిర్మాణంపై చేసిన వ్యాఖ్యలు రాష్ట్రం పరువు ప్రతిష్టలను మంటగలిపిన జగన్‌రెడ్డి చేతగాని పాలనకు దర్పణంగా నిలిచాయని అన్నారు.. పోలవరం రిటైనింగ్ వాల్ మొత్తం ఎలా కుంగింది? గైడ్ బండ్ రిటైనింగ్ వాల్ జాయింట్స్ లేకుండా నిర్మించాల్సి ఉంటే,, జాయింట్స్‌తో ఎందుకు నిర్మించారు?..ఎగువ కాపర్‌డ్యామ్ నుంచి నీరు ఎందుకు లీక్ అవుతోంది? గైడ్ బండ్ రిటైనింగ్ వాల్ ఫైలింగ్ ఎందుకు సక్రమంగా జరగలేదన్న కేంద్ర ప్రభుత్వ ప్రశ్నలకు జగన్ ప్రభుత్వం వద్ద సమాధానం లేదన్నారు. నాలుగు నెలల్లో పూర్తి చేయాల్సిన గైడ్‌బండ్ నిర్మాణం, జగన్‌రెడ్డి అసమర్థత, చేతగానితనం వల్ల ఏడాదికిపైగా పట్టిందన్నారు.. గైడ్ బండ్ నిర్మాణ సమయంలో భూమిలో వచ్చిన అంతర్గత మార్పుల వల్లే అది కుంగిపోయిందని నిపుణులు చెప్పటం జగన్‌రెడ్డి పోలవరం నిర్మాణానికి శాపంగా మారారు అని అనటానికి నిదర్శనం అన్నారు. పోలవరం ప్రాజెక్టు అనేది అత్యంత క్లిష్టమైన, కీలకమైన ప్రాజెక్టు అని అన్నారు. దానిలో పనులు చేయాలంటే ప్రతిసీజన్‌లో జరిగే మార్పులను బట్టి ముందుకెళ్లాల్సి ఉంటుందన్నారు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకుండా జగన్‌రెడ్డి తొలినాళ్లలో అర్థాంతరంగా ప్రాజెక్టు పనులు ఆపివేయటమే పెద్ద తప్పు అని అన్నారు.. ఒకే పనిని రెండు ఏజన్సీలను నియమిస్తే జరిగే పనులకు ఎవరు బాధ్యత వహిస్తారని పిపిఎ (పోలవరం ప్రాజెక్టు అథారిటీ) ప్రశ్నించినా వినకుండా జగన్‌రెడ్డి ఇష్టానుసారంగా నిర్ణయాలు తీసుకున్నారని అన్నారు. ప్రాజెక్టు పనులు చేస్తున్న సంస్థలనుకాదని, రివర్స్ టెండరింగ్ డ్రామాలు ఆడి 2019 జూలై 29న నవయుగ సంస్థను తర్వాత వెంటనే జర్మనీ సంస్థ బేకమ్ ఇన్ ప్రా ప్రాజెక్ట్స్ సంస్థను టర్మినేట్ చేశారన్నారు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకుండా, పనులు చేస్తున్న సంస్థలను పక్కన పెట్టడంతోపాటు అధికారులెవరూ ప్రాజెక్టు ప్రాంతంలో లేకపోవటంతో ఎగువ నుంచి వచ్చిన వరదను నియంత్రించేవారు లేకపోవటంతో డయాఫ్రమ్ వాల్ పూర్తిగా దెబ్బతిందని అన్నారు.. డయాఫ్రమ్ వాల్ పైన ఉన్న ఎగువ కాపర్ డ్యామ్ పనులు తెదేపా ప్రభుత్వంలోనే 80శాతం పూర్తయ్యాయని ఆయన గుర్తుచేశారు. మిగిలిన 20శాతం పనుల్ని 2020 నాటికి జగన్ ప్రభుత్వం పూర్తిచేయించలేకపోవటంతోనే డయాఫ్రమ్‌వాల్ దెబ్బతిందని ఐఐటి హైదరాబాద్ నివేదిక ఇచ్చిందన్నారు. ఆ నివేదికను బయటకు పొక్కనీయకుండా చేసిన జగన్‌రెడ్డి, ఆయన మంత్రులు 2021జూన్ నాటికి, 2022 జూన్‌కి మొత్తం ప్రాజెక్టు పూర్తిచేస్తామని చెప్పటం ప్రజల్ని వంచించడం కాదా అని అన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించి కేంద్ర మంత్రి షెకావత్ వ్యాఖ్యలపై సిఎం ఏం సమాధానం చెబుతారని నిమ్మల ప్రశ్నించారు.

# మేల్‌ఛాట్ వస్త్రం, అభిషేకం టిక్కెట్ల పేరుతో భక్తులకు బురిడీ

## దళారీపై కేసు నమోదు

**తిరుమల,జులై 4ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామికి వైఖానస ఆగమోక్తంగా జరిపించే వారపుసేవల్లో శుక్రవారం రోజు నిర్వహించే మేల్‌ఛాట్‌వస్త్రం, అభిషేకం సేవలు ఎంతో విశిష్టమైనవి. ఈ సేవలకు సంబంధించి టిక్కెట్లు దొరికితే ఆ భక్తుల జీవితం ధన్యమైనట్లేనని భావిస్తుంటారు. ఇలా ఎన్టీఆర్‌జిల్లా జి.కొండూరుకు చెందిన విజయకుమార్ మరో ముగ్గురు భక్తులు ఆన్‌లైన్‌లో దళారీ లలిత్‌కుమార్ అనే అతనిని సంప్రదించారు. అతను భక్తులతో మాట్లాడి గత శుక్రవారంరోజున మేల్‌ఛాట్‌వస్త్రం సేవ టిక్కెట్లు ఇప్పిస్తానని నమ్మించాడు. నలుగురు భక్తులకు 1.04లక్షల రూపాయల పైగా నగదు డిమాండ్ చేశాడు. ఈమొత్తాన్ని ఆన్‌లైన్‌లో డిజిటల్ పేమెంట్ చేస్తే సేవా టిక్కెట్లు ఇప్పి స్తానని నమ్మబలికాడు. అయితే భక్తులు తొలివిడతగా 65 వేల రూపాయలు నగదును లలిత్‌కుమార్‌కు పంపారు. ఆ మొత్తం తీసుకున్న దళారీ భక్తులకు తిరిగి సమాచారంగానీ, సమాధానం గానీ ఇవ్వలేదు.పైగా భక్తులు స్వామివారి సేవకుగత శుక్రవారం వస్తే ఫోన్‌స్విచ్‌ఆఫ్ చేశాడు. దీంతో చేసేది లేక భక్తులు మోసపోయామని గుర్తించి మంగళవారం తిరుమల 2టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. 2టౌన్ సిఐ చంద్రశేఖర్ కేసు నమోదు చేశారు. తాజాగా ఓ కార్పొరేషన్ ఉద్యోగి భక్తులను మోసంచేసి 300 రూపాయలు దర్శన టిక్కెట్ల పేరుతో ఎలాంటి టిక్కెట్లు లేకున్నా నలుగురు భక్తులను దర్శనానికి పంపు తుండగా టిటిడి విజిలెన్స్‌వింగ్ అదికారులు పట్టుకున్నారు. నకిలీ టిక్కెట్లు తో భక్తులను దర్శనానికి కార్పొరేషన్ ఉద్యో గులుపంపుతున్నట్లు గుర్తించారు. దీంతో ఒప్పంద సిబ్బం దిని విజిలెన్స్‌వింగ్ అధికారులు అదుపులోకి తీసుకుని విచారణ చేస్తున్నారు.

# బెయిల్ కోసం సుప్రీంకు వెళ్లండి

## కోడికత్తి కేసులో నిందితునికి సూచించిన విజయవాడ ఎన్ఐఎ కోర్టు

**విజయవాడ,జులై4,ప్రభాతవార్తప్రతినిధి:** సీఎం జగన్‌పై ఆయన ప్రతిపక్షనేతగా ఉన్న సమయంలో కోడికత్తి హత్యాయత్నం కేసుపై విజయవాడ ఎన్ఐఎ కోర్టులో విచారణ జరిగింది.ఈ సందర్భంగా తనకు బెయిల్ ఇవ్వాలని నిందితుడు శ్రీనివాస్ ఎన్ఐఏకోర్టును తన న్యాయవాది ద్వారా అభ్యర్థించాడు.దీనిపై కోర్టు స్పందిస్తూ నిందితుడు బెయిల్ కోసం సుప్రీంకోర్టుకు వెళ్లాలని సూచించింది.గతంలో శ్రీనివాస్‌కు ఎన్ఐఎ కోర్టు ఇచ్చిన బెయిల్‌ను ఏపీ హైకోర్టు కొట్టివేసింది.ఈ కేసుల వాదనలన్నింటిని లిఖితపూర్వకంగా దాఖలు చేయాలని సీఎం జగన్‌తరపు న్యాయవాదిని న్యాయస్థానం ఆదేశించింది.ఈ కేసు తదుపరి విచారణను ఈ నెల11కు వాయిదా వేసింది.తన కేసులో విచారణ జాప్యాన్ని నిరసిస్తూ జైల్లోనే దీక్ష చేపడతామని నిందితుడు శ్రీనివాసరావు తెలిపాడు. ఈనెల 11నుంచి దీక్షను ప్రారంభిస్తానని తెలిపాడు.జగన్ ఎన్నికల ప్రచారానికి వెళ్లే కార్యక్రమంలో భాగంగా 2018లో విశాఖ విమానాశ్రయంలో ఉండగా ఆయనపై కోడి కత్తి శ్రీనివాసరావు దాడి చేసారు.ఈ ఘటనపై ఎన్ఐఎ దర్యాప్తు చేస్తోంది.ఘటనా స్థలంలోనే పట్టుబడిన నిందితునిగా వున్న శ్రీనివాస్‌కు దాదాపు గత ఐదేళ్లుగా బెయిల్ లభించడంలేదు.

# 'అల్లూరి' మనకు స్ఫూర్తి: విజయసాయిరెడ్డి

## వైఎస్సార్సీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా అల్లూరి సీతారామరాజు జయంతి



మంగళవారం వైఎస్సార్సీ కేంద్ర కార్యాలయంలో అల్లూరి జయంతి వేడుకల్లో మాట్లాడుతున్న రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి

**అమరావతి, జులై 4, ప్రభాతవార్త ప్రతినిధి:** బ్రిటీష్ వలస పాలకులకు వ్యతిరేకంగా ఆదివాసీల హక్కుల కోసం పోరాడిన విప్లవ యోధుడు అల్లూరి సీతారామరాజుఅని అన్నారు. ఆయన చేసిన పోరాటం చరిత్ర పుటల్లో సువ ర్ణాక్షరాలతో లిఖించా లని పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్, జాతీయ ప్రధాన కార్య దర్శి, రాజ్యసభ సభ్యుడు విజయ సాయిరెడ్డి అన్నారు. మన్యం వీరుడు అల్లూరి సీతారా మరాజు జయంతి వేడుకలను వైకాపా కేంద్ర కార్యాలయంలో ఘనంగా నిర్వ హించారు. పార్టీ నేతలు డాక్టర్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, డొక్కా మాణిక్యవరప్రసాద్, లేళ్ల అప్పిరెడ్డి, వరదు కల్యాణి తదితరులు అల్లూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా విజయసాయిరెడ్డి మాట్లాడుతూ, ఎంతో ఘనచరిత్ర కలిగిన స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరిని తరతరాలవారు స్మరించుకునేలా సిఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఒక జిల్లాకు ఆయన పేరు పెట్టటం జరిగిందన్నారు. అల్లూరి స్ఫూర్తితో, ఆదివాసీల హక్కులని కాపాడటంలోనూ, వారికి అన్నిరకాలుగా అండదండలు అందించటంలో వైకాపా ప్రభుత్వం ముందుగా ఉందన్నారు.గిరిజనులకు ఇళ్ల స్థలాలను పంపిణీ చేశామని, వారి ఆధీనంలోని పోడు భూముల వ్యవసాయాన్ని ఎవరూ ఆటంకపరచకుండా వ్యవసాయ పట్టాలను ఇచ్చామన్నారు.. గిరిజనుల హక్కుల పరిరక్షణకు ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని అన్నారు.. అల్లూరిగారి లాంటి కారణజన్ములు చాలా అరుదుగా పుడతారని, అలాంటివారిని స్మరించుకోవటం మన అదృష్టమని అన్నారు. డాక్టర్ ఉమ్మారెడ్డి మాట్లాడుతూ, అల్లూరి వింటేనే ప్రతిఒక్కరిలో పోరాట స్ఫూర్తి రగులుతుందని తెలిపారు. డొక్కా మాణిక్య వరప్రసాద్ మాట్లాడుతూ, తెలుగుజాతి ముద్దుబిడ్డ అల్లూరి 126వ జయంతి సందర్భంగా ఆయన్ని తలచుకోవటమే తెలుగు వారి గొప్పదనాన్ని ప్రపంచానికి చాటుతున్నట్టుగా మనం భావించాలని అన్నారు. అల్లూరి త్యాగాలకు ప్రత్యేకస్థానం ఉందన్నారు.కార్యక్రమంలో బాపట్ల ఎంపి నందిగం సురేష్, ఎమ్మెల్సీలు మొండితోక అరుణ్‌కుమార్, పార్టీ ఎస్టీ విభాగ అధ్యక్షుడు హనుమంతు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పోరాటస్ఫూర్తితో ప్రజల్లో చైతన్యం నింపిన వీరుడు 'అల్లూరి'

## మన్యంవీరుని త్యాగాలను విస్మరించిన వైఎస్సార్సీ ప్రభుత్వం

## టిడిపి పొలిట్ బ్యూరోసభ్యుడు వర్ల రామయ్య

**అమరావతి, జులై 4, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి జాతీయ కార్యాలయంలో మన్యంవీరుడు అల్లూరి సీతారామరాజు జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా అల్లూరి చిత్రపటానికి పార్టీనేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య మాట్లాడారు. రవి అస్తమించని బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించి తన పోరాట స్ఫూర్తితో మన్యం ప్రజలను చైతన్యం చేసిన వీరుడు అల్లూరి అని కొనియాడారు.. నేడు రాష్ట్రవ్యాప్తంగా ఇటువంటి కార్యక్రమాన్ని జగన్ ప్రభుత్వం నిర్వహించకపోవటం తెలుగు ప్రజలను తీవ్రదిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు.. మహాత్మాగాంధీ చేతనే ఘనంగా కొనియాడబడిన పోరాట యోధుడి పటిమను, త్యాగాన్ని జగన్ రెడ్డి ప్రభుత్వం విస్మరించిందని వర్ల రామయ్య దుయ్యబట్టారు. అల్లూరి విషయంలో సిఎం చారిత్రక అవగాహన రాహిత్యం, నిర్లక్ష్యవైఖరి వెల్లడిస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. సోమవారం సాయంత్రం టిడిపి అధ్యక్షుడు చంద్రబాబునాయుడు సమ క్షంలో విజయవాడలో మంగళవారం సాయంత్రం అల్లూరి జయంతి సంగతి తెలుసుకుని హడావుడిగా సిఎం కలెక్టర్లకు ఫోన్‌చేసి కంటితుడుపుగా అల్లూరి జయంతి కార్యక్రమాలను నిర్వహించాలని ఆదేశించటం జరిగింద న్నారు. అల్లూరి 125వ జయంతి ప్రారంభోత్సవ కార్యక్రమం ప్రధానిమోడీ సమక్షంలో భీమవరంలో జరిగిందని, కానీ, ముగింపు సభ హైదరాబాద్‌లో జరగటం ఆ కార్యక్రమానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హాజరై నివాళులర్పించారని అన్నారు.. దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావటానికి ముఖ్య నాయకుడు అల్లూరి అని అన్నారు. అలాగే బ్రిటీషుపాలకులపై తిరుగుబాటు చేసిన మొట్టమొదటి నాయకుడు అని అన్నారు. కాగా సిఎం జగన్ జోక్యంచేసుకుని అల్లూరి జయంతి ముగింపు సభ కూడ మన్యం జిల్లాలో ఏర్పాటు చేసి ఉంటే అల్లూరికి నిజమైన నివాళి అయ్యేదన్నారు. మన సిఎం లోపం తెసుకుని తెలంగాణ సిఎం ఈ అల్లూరి జయంతి ముగింపు సభ నిర్వహించే అవకాశాన్ని దక్కించు కున్నారని అన్నారు. కార్యక్రమంలో మాజీ మంత్రి కొత్తపల్లి శామ్యూల్ జవహర్ మాట్లాడుతూ అల్లూరి కేవలం 27 ఏళ్ల వయసులోనే నిరక్షరాస్యులు, నిరుపేదలు, అమాయకులు అయిన అనుచరులతో చాలా పరిమితి వనరులతో బ్రిటీషు సామ్రాజ్యమనే మహా శక్తి ఢీకొన్నారని అననఆనరు. ఆయన పుట్టుకతో క్షత్రియుడు అయినా, మన్యం ప్రాంతంలో గిరిజనులు పడుతున్న బాధలను చూసి చలించిపోయి బ్రిటీషు నాయకుల గుండెల్లో నిద్రపోయారన్నారు. గిరిజనులకు బ్రిటీషు సామ్రాజ్యం నుంచి విముక్తి కల్పించారన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ పరుచూరి అశోక్‌బాబు, పార్టీ నాయకులు పివి రమణ, పారా రామకృష్ణ, పరుచూరి కృష్ణ, దేవినేని శంకర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.



మంగళవారం టిడిపి కేంద్ర కార్యాలయంలో అల్లూరి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న వర్ల రామయ్య తదితరులు



# యేడాదికి మోక్షం!

## రూ.2.07కోట్లతో నూతన మండపం నిర్మాణానికి శ్రీకారం

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** శేషాచలంకొండల్లో తిరుమల పాపవినాశనం మార్గంలో ఎంతో విశిష్టమైన పురాతన పార్వేటమండపం స్థానంలో కొత్తగా అధునాతన మండపం నిర్మించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీకారం చుట్టింది. ఈ పనులు చేపట్టేందుకు గత ఏడాది జులై 11వతేదీ తిరుమలలో జరిగిన తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మకర్తలమండలి సమావేశంలో నిర్ణయించి ఆమోదించారు. 2.07కోట్ల రూపాయల అంచనాతో పాతమండపం స్థానంలో కొత్తగా ఆధునిక సౌకర్యాలతో నిర్మించాలని తీర్మానించారు. అయితే ఈ పనులు ఏడాది కాలంలో చేపట్టలేక పోయారు. పాత పార్వేటమండపాన్ని యధాతధంగా కొనసాగిస్తూ వచ్చారు. ఇటీవల టిటిడి అభివృద్ధి పనుల జాబితాలో ఉన్న వాటిని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి పరిశీలించి పునః సమీక్షిస్తున్నారు. ఇందులో ఎంతో ప్రాధాన్యత ఉన్న పార్వేటమండపం పనులు కూడా చేపట్టలేదని గుర్తించారు. ఈ పనులు చేపట్టాలని, నాణ్యతతో ఏడాదిలో జరిగే కొన్నిరోజులు జరిగే స్వామివారి కైంకర్యాలకు అనుకూలంగా అధునాతనమండపాన్ని నిర్మించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ పనులు తాజాగా మంగళవారం ఉదయం మొదలయ్యాయి. ఇప్పటికే పురాతనంగా ఉన్న పార్వేటమండపాన్ని తొలగించి ఆ స్థానంలో కొత్తమండపం 2.07కోట్ల రూపాయల అంచనాతో నిర్మించేందుకు పనులు మొదలుపెట్టారు. సాధారణంగా కలియుగంలో శ్రీనివాసుడు కనుమపండుగ మరుసటిరోజు వేటకు వెళ్ళడం ఆనవాయితీ. ఈ ఉత్సవాన్ని పార్వేటమండపం లోనే తిరుమల ఆలయ అర్చకులు, అధికారులు ఆనవాయితీగా జరిపిస్తారు. అంతేగాక ప్రతి ఏటా కార్తీకమాసంలో వనభోజన కార్యక్రమం కూడా ఈ పరిసరాల్లోని ఉసిరిచెట్ల నడుమ పార్వేటమం డపంలోనే వేదోక్తంగా కైంకర్యాలు, పూజా కార్యక్రమాలతో జరిపిస్తారు. దీంతో ఈ మండపం ప్రాశస్త్యం సంతరించుకుంది. ఈ పనులు వీలైనంత త్వరగా పూర్తిచేసేందుకు చూడనున్నారు. ఇందుకోసం నూతన మండపాన్ని నిర్మించే పనుల కోసం చరిత్ర చెరిగిపోకుండా రాతిస్తంభాలను సిద్ధం చేశారు.

# 11న గోవిందుని ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

## అష్టదళపాదపద్మారాధన సేవ రద్దు

## 10న విఐపి బ్రేక్ దర్శనాలకు సిఫార్సులేఖలుస్వీకరించరు

**తిరుమల,జులై 4ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ఈనెల 17వతేదీ సోమవారం జరిగే ఆణివార ఆస్థానం పర్వదినం పురస్కరించుకుని 11వతేదీ మంగళవారం ఆలయంలో"కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం"నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా ఉదయం 6గంటలకు ఒక మహాయజ్ఞంలా జరిగే ఈ కార్యక్రమం సుమారు ఐదుగంటల పాటు కొనసాగుతుంది. తిరుమంజనం కార్యక్రమం సందర్భంగా 11వతేదీ విఐపి బ్రేక్ దర్శనాలు రద్దుచేస్తారు. ముందురోజు 10వతేదీ విఐపి బ్రేక్ దర్శనాలకు సిఫార్సులేఖలు స్వీకరించరు. ప్రోటోకాల్ విఐపిలు స్వయంగా వస్తే అనుమతినిస్తారు. ఉదయం ఆలయం లోపల మూలవిరాట్టును తెల్లనివస్త్రంతో కప్పి ఆలయంలోపల ఉప ఆలయాలు, బంగారు వాకిలి, ఆనందనిలయం పరిసరాలు, మహాద్వారం వరకు సుగంధద్రవ్యాలు కలగలిపిన నీటితో శుద్ధిచేస్తారు. అనంతరం ఆలయ అర్చకులు ఆగమోక్తంగా పూజాది కార్యక్రమాలు నిర్వహించి మధ్యాహ్నం12గంటలకు భక్తులకు స్వామివారి దర్శనం కల్పిస్తారు. కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం సందర్భంగా 11వతేదీ ఆలయంలో జరిగే అష్టదళపాదపద్మారాధన సేవ రద్దుచేశారు. సంవత్సరంలోనాలుగుదఫాలు ఈ కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం పవిత్రకార్యక్రమం నిర్వహిస్తారు. ఆణివార ఆస్థానం,ఉగాది ఆస్థానం, బ్రహ్మోత్సవాలు,వైకుంఠ ఏకాదశి పర్వదినాలకు ముందు వచ్చే మంగళవారం ఈ కార్యక్రమం చేపడతారు.

## 17న ఆపదమొక్కులవాడికి 'ఆణివార ఆస్థానం'

### సాయంత్రం పుష్పపల్లకి,ఆర్జితసేవలు రద్దు

**తిరుమల,జులై 4ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామికి పూర్వం వార్షిక లెక్కలు నివేదించే 'సాలకట్ల ఆణివార ఆస్థానం"ఆనవాయితీగా ఆషాడమాసం దక్షిణాయనం పుణ్యకాలంలో తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు నిర్వహిస్తారు. ఈ ప్రాధాన్యత ఘట్టం ఈనెల 17వతేదీ సోమవారం గోవిందుని ఆలయంలో బంగారువాకిలిలో జరిపిస్తారు. ఆణివార ఆస్థానంకు తిరుమల ఆలయంలో ఎంతో ప్రాశస్త్యం ఉంది. ఆరోజు ఉదయం సుప్రభాతసేవతో మేల్కొలిపే అర్చకులు ఉదయం మొదటి గంటి తరువాత విశ్వక్సేనులవారిని, ఉత్సవమూర్తులను బంగారువాకిలిలో కొలువుదీర్చుతారు. అక్కడ జీయర్లు, ఆలయ అర్చకులు, వేదపండితులు, టిటిడి అధికారులు స్వామివారికి వేదోక్తంగా ఆస్థానం నిర్వహిస్తారు. 17వతేదీ సోమవారం ఆలయంలో జరిగే కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జితబ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకారసేవలు రద్దుచేశారు.

BAJAJ FINSERV

బంగారు ఆభరణాల వేలం కోసం దిన పత్రిక ప్రకటన
బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిస్టర్డ్ కార్యాలయం: ముంబయి-పూణె రోడ్డు, అకుర్ది, పూణె - 411035

గోల్డ్ లోన్ పొందే సమయంలో, ఆయా రుణ ఖాతాలలో మరియు రుణ మొత్తాన్ని చెల్లించలేకపోయిన డీఫాల్టర్స్ లేదా కావలసిన లాభాన్ని కేటాయించడంలో విఫలమైనవారు, నోటీసులను పునరావృతంచేసినా కూడా రుణగ్రహీతలుచే సెక్యూరిటీగా ఉంచబడిన గోల్డ్ జ్యువెలరీ "యథాతథంగా మరియు ఎక్కడైతే మరియు ఎలా ఉందో దాని ఆధారంగా" వేలం వేయబడుతుందని ఇందుమూలముగా బీఎఫ్ఎల్ సంబంధిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియచేస్తోంది. బిడ్డర్స్ ఈ క్రింది నియమాలను అనుసరించాలని అభ్యర్థిస్తున్నాము:

(a) ప్రకటన గురించి పూర్తి వివరాలు తెలుసుకోవడానికి (లోన్, జ్యువెలరీ, స్థూల బరువు, ప్రదేశం మరియు వేలం వేసే తేదీ) ప్రక్కన ఉన్న QR కోడ్ స్కాన్ చేయాలి;
(b) ఈ ప్రకటనకు సంబంధించిన బిడ్డర్ నియమాలు, షరతులు గురించి పూర్తిగా చదవడానికి ("నియమాలు & షరతులు") వెబ్‌లింక్ https://cms-assets.bajajfinserv.in/is/content/bajajfinance/bidder-tcpdf?scl=1&fmt=pdf పై క్లిక్ చేయాలి;
(c) నియమాలు&షరతులు అర్థం చేసుకోవడానికి, తదుపరి ధరావతు సొమ్ము రూ.25,000/- ను వేలం వేసే తేదీ నాడు లేదా అంతకు ముందు ఫండ్ ట్రాన్స్‌ఫర్ (ఎన్ఈఎఫ్‌టీ/ఆర్‌టీజీఎస్) ద్వారా డిపాజిట్ చేయడానికి;
(d) ఉదయం 10 గంటలకు వేలం వేసే వేదిక వద్దకు వ్యక్తిగతంగా హాజరవ్వాలి; మరియు
(e) వేలం వేసే వేదిక వద్దకు తమ చెల్లుబాటయ్యే ఐడీ కార్డ్/పాన్ (PAN) కార్డ్‌ను తీసుకురావాలి.

నన్ను స్కాన్ చేయండి

వేదికలో మరియు వేలం వేసే తేదీలో ఏవైనా మార్పులు ఉంటే, వేలం వేసే వేదిక వద్ద ప్రదర్శించబడతాయి. మీరు బిడ్ సమర్పించడం పైన చెప్పిన నియమాలను మీరు ఆమోదించినట్లుగా భావించబడుతుంది. ప్రజా వేలం సేల్‌ను రద్దు చేయడం/ఆపు చేయడం చేసినట్లయితే బీఎఫ్ఎల్ రుణగ్రహీత (లు) యొక్క విషయంలో కూడా ప్రైవేట్ సేల్ ద్వారా జ్యువెలరీని విక్రయించే హక్కు బీఎఫ్ఎల్ కు ఉంది. మీకు ఏవైనా సందేహాలు ఉంటే మీరు మమ్మల్ని ఈ మెయిల్ ఐడీ పై సంప్రదించవచ్చు - gold.auction@bajajfinserv.in

(17-07-23): అక్కయ్యపాలెం జిఎల్; PI90GOL4490174, 4542192. అమలాపురం; P5T2GOL4406087, 4490291, 4490169, 4490656, 4490504. అనకపల్లి; P570GOL4463809, 4464209, 4463877, 4598317. అనంత్‌పూర్; P567GOL4412894, 4456130, 4520067, 4524472. చీరాల; P6R9GOL4421224, 4429121, 4437298, 4455324, 4510666, 4523639, 4530335. కడప P583GOL4571398. డాబాగార్డెన్స్ జీఎల్; PI55GOL4399916, 4499660. ద్వారకానగర్ జీఎల్; PI52GOL4524299, 4600057, 4609325, 4627706. ఏలూరు; P566GOL4422780, 4422961, 4422871, 4422823, 4422708, 4436736, 4438913, 4449527, 4563709, 4574711, 4574837, 4600526, 4631815. గుడివాడ; P563GOL4436345, 4596441. గూడూర్; P5N7GOL4549320, 4623014. (18-07-23): గుంటూర్; P443GOL4484224. గుంటూర్; P443GOL4484224, 4519589, 4605400. హెచ్‌బి కాలోని జిఎల్; PI58GOL4402808, 4480419. హిందూపూర్ P4J6GOL4499134. జంగారెడ్డిగూడెం; PU29GOL4402622, 4421416, 4428207, 4429474, 4436294, 4457255, 4456163, 4479689, 4529944, 4541044, 4564874, 4581525. కాకినాడ; P469GOL4491686, 4540030. కంచర పాలెం జిఎల్; PI54GOL4400104, 4416215, 4440493, 4542720, 4552634, 4570409, 4601094. కాసీబుగ్గ; P6X9GOL4440256, 4440054, 4564502. కొత్తపేట గుంటూర్; P73FGOL4399170, 4502233, 4499228. కూర్మన్నపాలెం జిఎల్; PI57GOL4408076, 4428833, 4429171, 4457045, 4466892, 4466607, 4466449, 4508753, 4541976, 4552029, 4564187, 4566016, 4571051, 4570998, 4570952, 4571211, 4571647, 4604857, 4619031, 4618225, 4628537, 4632913. కర్నూల్; P482GOL4529103, 4528935, 4549137, 4564508. మదనపల్లె; P6Q8GOL4529237. (19-07-23): మధురవాడ జీఎల్; PI93GOL4403200. మధురవాడ జీఎల్; PI93GOL4403200, 4455224, 4584088. మార్కాపూర్; PW03GOL4413732, 4428583, 4428755, 4428489, 4428663, 4564491, 4583145, 4622923. మంత్రిపాలెం జీఎల్; PI94GOL4436869, 4480598, 4564383, 4563352, 4628539. నంద్యాల్; P4J5GOL4437288, 4445590, 4459377, 4459141, 4459225, 4519474, 4549620, 4549683, 4549756, 4549494. నరసారావుపేట; P6W7GOL4520928, 4521088, 4570521. నెల్లూర్; P468GOL4439522, 4484534, 4503388, 4501247, 4501209, 4541422, 4548282, 4548238, 4570802, 4583469, 4628583. నెల్లూరు జిఎల్; P19IGOL4398961, 4406187, 4423552, 4427250, 4439842, 4448973, 4446215, 4464966, 4464898, 4464856, 4475918, 4475973, 4476000, 4475725, 4482758, 4524487, 4525001, 4524142, 4523975, 4523647, 4549403, 4589083, 4627210. కొత్త గాజువాక జిఎల్; PI53GOL4483762, 4561513. పాత గాజువాక జిఎల్; PB47GOL4413024, 4415610, 4415758, 4412308, 4423899, 4431673, 4448840, 4454646, 4465865, 4523306, 4534808, 4535346, 4534632, 4534958, 4544818, 4563940, 4571783, 4582244, 4587988. ఒంగోలె; P564GOL4421990, 4422084, 4489574, 4487571, 4488664, 4504451, 4530021, 4597704, 4630574. పెద్దవాల్తైర్ జిఎల్; PI56GOL4440377, 4599701, 4620603, 4620492. పెందుర్తి జిఎల్; PI92GOL4406073, 4415849, 4419773, 4420060, 4440400, 4448873, 4459375, 4466197, 4471941, 4489902, 4488331, 4530033, 4540964, 4551774, 4566236, 4571834, 4592886, 4605023, 4612869, 4618915, 4627620, 4627703. (20-07-23): రైల్వే కోడూరు; PW04GOL4520629. రాజమండ్రి; P467GOL4421508, 4483008, 4630373. రాజాం; PU36GOL4522272. రవీంద్ర నగర్ జీఎల్; PI95GOL4458285. రాయచోటి; P6Y3GOL4436266, 4455483, 4455539, 4463674, 4498976, 4523445, 4548063, 4564396, 4561370, 4573534, 4592265, 4592154, 4596670, 4620307. శ్రీకాకుళం; P525GOL4406999, 4406951, 4406872, 4407051, 4414566, 4474772, 4512796, 4562257, 4562081, 4570709, 4588795. శ్రీకాళహస్తి; PX96GOL4474418, 4582846, 4589454, 4623106. శృంగవరపు కోట; P25WGOL4411986, 4439059, 4455573, 4503405, 4503064, 4503310, 4540650. సూళ్లూరుపేట; PT47GOL4399887, 4455821, 4521127, 4606590, 4606508. తాడిపత్రి; P6F5GOL4499534, 4499658. తణుకు; P6I4GOL4436642, 4436552, 4483327, 4481741, 4561039, 4588986. తెనాలి; P5L0GOL4401712, 4399737. (21-07-23): తిరుపతి; P442GOL4400439. తిరుపతి; P442GOL4400439, 4400714, 4400879, 4400064, 4400552, 4448813. తుని; P6I3GOL4399922, 4463054, 4491359, 4530226. విజయవాడ; P409GOL4398993, 4399026, 4508347, 4513412, 4510507, 4513632, 4513770, 4542571, 4549625, 4575908, 4592549. విజయవాడ అడిషనల్; PA76GOL4430525, 4438138, 4457693, 4509610, 4549672, 4549589, 4583513, 4604901. వైజాగ్; P408GOL4401838, 4400448, 4399161, 4413871, 4435860, 4464737, 4483484, 4501837, 4520272, 4521056, 4552039, 4565067, 4561115, 4573346, 4591068, 4592039, 4600980, 4600725, 4605860, 4620320, 4623371, 4628279, 4628293, 4630924. వైజాగ్ గోపాలపట్నం జిఎల్; PB91GOL4403785, 4413754, 4430295, 4454673, 4458230, 4490385, 4490950, 4542679, 4549387, 4566275, 4573093, 4598033, 4605930, 4607794, 4608610, 4628359, 4631368. విజయనగరం; P470GOL4436640, 4448321, 4472293, 4474150, 4492080, 4504154, 4502357, 4511172, 4522034, 4534476, 4552315, 4562482, 4562370, 4562399, 4561593, 4571040, 4583767, 4592207, 4617861.

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్


ఏ సమస్యనైనా
ఎదుర్కోగలవాడు మేధావి.

-కార్లైల్

# అడ్రస్సులేని రహదారి భద్రత!

మానవుడు సుఖానికి సంతోషానికి అభివృద్ధి దోహదం కావాలి. సుఖం కోసం అభివృద్ధిమార్గాలను అన్వేషిస్తాం. రోడ్ల అభివృద్ధికి సోపానాలని అందరికి తెలిసిందే. మరీ ఆ సోపానాలే మృత్యువుకు మార్గాలైతే ఎవరికి చెప్పుకోవాలి? ఏమని చెప్పుకోవాలి? రోడ్డు ప్రమాదాల్లో మరణించేవారి, క్షతగాత్రులయ్యేవారి సంఖ్య అంతకంతకు పెరిగిపోతున్నది. ఇలాంటి సందర్భాల్లో మృతులకు సంబంధించిన బంధువులు, స్నేహితులు గుండెలు బాదుకొని ఏడ్చేవారిని చూసి కన్నీరు సైతం ఘనీభవించే స్థితికి చేరుకున్నామేమోననిపిస్తున్నది. రహదారి భద్రత విషయంలో ఎన్నోసార్లు న్యాయస్థానాలు అటు కేంద్రాన్ని, ఇటు రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించాయి. పెద్దపెద్ద ప్రమాదాలు జరిగినప్పుడు,లేక ప్రముఖులు ఎవరైనా ప్రమాదాల్లో చనిపోయినప్పుడు అన్నిస్థాయిల్లో చర్చలు జరుగుతుంటాయి. నివారణ చర్యలు తీసుకుంటున్నట్లు, పునరావృతం కాకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేస్తామని ప్రకటించడం, ఆ తర్వాత మరిచిపోవడమో లేక మరిచిపోయినట్లు నటించడమో ఆనవాయితీగా మారిపోయింది. తాజాగా మొన్న శనివారం తెల్లవారుజామున మహారాష్ట్రలో ఘోర ప్రమాదం చోటుచేసుకున్నది. బుల్దానా జిల్లాలో జాతీయ రహదారిపై జరిగిన ఈ ఘోర దుర్ఘటనలో ఇరవైఐదు మంది ప్రయాణికులు అగ్నికి ఆహుతయ్యారు. శుక్రవారం సాయంత్రం నాలుగు గంటలకు నాగ్‌పూర్ నుంచి పూణెకి ముప్పైమూడు మందితో బయలుదేరిన బస్సు పింపల్‌ఖూటా వద్ద జాతీయ రహదారిపై స్తంభాన్ని డివైడర్‌ను ఢీకొన్న బస్సు బోల్తాపడిపోయింది. నిమిషాల వ్యవధిలో మంటలు చెలరేగడంతో ప్రయాణికులు తప్పించుకునే అవకాశం లేకుండాపోయింది. ఇరవై ఐదు మంది సజీవదహనం కాగా అందులో పదకొండు మంది పురుషులు, పద్నాలుగు మంది మహిళలు ఉన్నారు. మృతదేహాలు గుర్తుపట్టలేని విధంగా కాలి మాంసం ముద్దలుగా మిగలడంతో డిఎన్ఎ పరీక్షల ద్వారానే గుర్తించాల్సిన పరిస్థితి ఏర్పడింది.ప్రమాదానికి అతి వేగంతో పాటు డ్రైవర్ నిర్లక్ష్యమే కారణమని ప్రాథమిక దర్యాప్తులో వెలుగుచూసినట్టు తెలిసింది. ఘటనపై ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే విచారణకు ఆదేశించారు. మృతుల కుటుంబాలకు ఐదులక్షల చొప్పున పరిహారం ప్రకటించారు. ఈ ప్రమాదంతోనైనా ప్రభుత్వానికి కనువిప్పు కలగాలని ప్రైవేట్ వాహనాల వేగాన్ని నియంత్రించాలని ఎన్‌సిపి అధినేత శరద్‌పవార్ అభిప్రాయ పడ్డారు. ప్రమాదాలను అడ్డుకోవడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదని మాజీ ముఖ్యమంత్రి ఉద్ధవ్‌థాకరే ప్రస్తుత పాలకులపై విమర్శనాస్త్రాలు సంధించారు. ఈ ప్రమాదం గూర్చి మరవక ముందే మంగళవారం మహారాష్ట్రలోనే జరిగిన రోడ్డు ప్రమాదంలో మరో పదిమంది మృత్యువాత పడ్డారు.ముంబాయి ఆగ్రా జాతీయ రహదారిపై ధులేజిల్లా పలస్నేర్ గ్రామసమీపంలో ఒక ట్రక్కు బ్రేకులు ఫెయిల్ కావడంతో నియంత్రణ కోల్పోయి కార్లు బైకులపైకి దూసుకుపోవడంతో పదిమందివరకు మరణించగా మరో అరడజనుమంది గాయపడ్డారు.అలాగే తెలంగాణలో మంగళవారం జరిగిన ప్రమాదాల్లో ఆరుగురుమరణించారు. దేశంలో ప్రమాదాలు అంతకంతకు పెరిగిపోతుండడం అందులో అధికశాతం ప్రమాదాలు చోదకుల నిర్లక్ష్యం, తప్పిదంవల్లనే జరుగుతున్నాయని నిపుణుల అధ్యయనాల్లో తేలింది.కొందరు డ్రైవర్లు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండడంవల్ల ఈప్రమాదాలు జరుగుతున్నాయి. మరొకపక్క రహదారుల్లో మద్యం షాపులు పెట్టి అమ్మేందుకు పాలకులు కూడా ప్రోత్సహిస్తున్నారు. దీనివల్ల ఆశించిన మేరకు ఆదాయం పెరుగుతుండవచ్చు కానీ జరుగుతున్న అనర్థాలను పట్టించుకోకపోవడం దురదృష్టం. ఒకరుకాదు, ఇద్దరుకాదు పదులు, వందలు కాదు ఏటా వేలసంఖ్యలో రోడ్డుప్రమాదాల్లో అసువులు బాస్తున్నారు. కుటుంబ సభ్యులను కోల్పోయిన అభాగ్యులకు ఏమిచ్చినా, మాటలతో ఎంత ఊరట కల్పించినా ఆ లోటు తీర్చలేం, పూడ్చలేం. తమ ఆప్తులను కడసారి చూడడానికి కూడా నోచుకోని వారెందరో ఉన్నారు. ఈ ప్రమాదాల నివారణలో పాలకులు త్రికరణశుద్ధిగా ప్రయత్నం చేయడం లేదేమోననిపిస్తున్నది. గంటకు రెండు వందల కిలోమీటర్లకుపైగా వేగంతో దూసుకువెళ్లే వాహనాలు తయారు చేస్తున్నారు. వాటిలో భద్రతకు సంబంధించిన అనేక జాగ్రత్తలు తీసుకుంటున్నారు. నిబంధనల మీద నిబంధనలు పెడుతున్నారు. కానీ అవి పూర్తిగా ఆచరణకు నోచుకోవడం లేదు. ప్రపంచవ్యాప్తంగా ప్రమాదాలు పెరుగుతున్నా భారతదేశం అగ్రస్థానంలో ఉందని చెప్పొచ్చు. యేటా ప్రపంచంలో రహదారి ప్రమాదాల్లో దాదాపు పద్నాలుగు లక్షల మందికిపైగా ప్రాణాలు కోల్పోతున్నట్లు అంచనా. భారత్‌లో లక్షాయాభైవేల మందికి పైగా చనిపోతున్నారు. ప్రపంచంలోని మోటారు వాహనాల్లో భారత్‌లో ఉన్నది రెండు శాతం మాత్రమే. అయినా మొత్తం రహదారి ప్రమాదాల మరణాల్లో పదకొండు శాతం భారత్‌లోనే జరగడం ఆందోళనే కాదు ఆవేదన కలుగుతున్నది. ఆస్తినష్టం కూడా భారీగానే జరుగుతున్నది. ఆస్ట్రేలియా, బ్రిటన్ తదితర దేశాల్లో ఆయా ప్రభుత్వాలు చట్టాలు తీసుకురావడమే కాదు సమర్థవంతంగా అమలు చేయడంతో కొంతవరకు ప్రమాదాలు నివారించగలిగాయి. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర పాలకులు చట్టాలు చేయడమేకాదు అవి అమలు చేసేందుకు త్రికరణశుద్ధిగా ప్రయత్నం చేయాలి. మానవతాదృష్టితోనైనా ఈ ప్రమాదాల నివారణకు నడుం కట్టాలి. ఇంకా ఇలాగే నిర్లక్ష్యం చేస్తే వాహనాలు మృత్యుదేవతల్లా రోడ్లపై వీరవిహారం చేయక మానవు. వేలాది మంది ప్రాణాలు అర్థాంతరంగా ముగియక తప్పవు.

మనిషిలో అంతర్గత పోరాటం
ఆరంభమైనదంటే ఆ మనిషి ఎంతో
కొంత విలువైనవాడే.



రాబర్ట్ బ్రౌనింగ్

మానవ మేధ స్వేచ్ఛగా ఉన్నప్పుడే
సమాజ సంక్షేమానికి నిజమైన
భద్రత లభిస్తుంది.



లాస్కీ

# ప్రజావాక్కు



### కోతుల బెడద పరిష్కరించండి

రాష్ట్రంలో కోతుల బెడద రోజురోజుకి పెరిగిపోతుంది. అడవులను విడిచి గ్రామీణ ప్రాంతాల్లోకి అవి ప్రవేశిస్తున్నాయి. పల్లెలను వాటి జీవన ఆవాసాలుగా మార్చుకుంటున్నాయి. ఆకలితో అలమటిస్తూ ఊర్లలో ప్రజలపై దాడులు చేస్తున్నాయి. జనాల చేతుల్లో ఏదైనా కనిపిస్తే లాక్కునే సమయంలో వారిని తీవ్రంగా గాయపరుస్తున్నాయి.ఇలాంటి పరిస్థితుల మధ్య జనాలు బెంబేలెత్తుతున్నారు. అడవుల్లో కోతులకు సరైన ఆహారం దొరక్కపోవడంతో ఇలాంటి పరిస్థితి నెలకొనడానికి ముఖ్య కారణంగా చెప్పవచ్చు. ప్రభుత్వం స్పందించి కోతులను పట్టి అడవుల్లో విడిచిపెట్టాలి. స్థానికంగా ఆయా గ్రామపంచాయతీల పాలకవర్గం తక్షణ చర్యలు తీసుకోవాలి. అదే విధంగా అడవుల్లో వాటికి అవసరమైన సరిపడా ఆహారాన్ని సమకూర్చాలి. వాటికోసం ఏర్పాటు చేసిన మంకీ ఫుడ్‌కోర్టులను పునరుద్ధరించి సక్రమంగా నిర్వహించాలి.

-తలారి గణేష్, యాదాద్రిజిల్లా

### షిప్పింగ్ హార్బర్ నిర్మాణం

శ్రీకాకుళం జిల్లా ప్రజలు మత్స్యకారులు దాదాపు మూడున్నర దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న భావనపాడు షిప్పింగ్ హార్బర్ ఎట్టకేలకు నిర్మాణానికి నోచుకోబోతోందన్న వార్తనిజంగా ఒక శుభవార్త. భావనపాడువద్ద షిప్పింగ్ హార్బర్ నిర్మాణానికి గత 30 ఏళ్లుగా స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. 1996వ సంవత్సరంలో ఇక్కడ పనులకు శంకుస్థాపన కూడా జరిగినా పలు కారణాల వలన నిర్మాణం ముందుకు సాగలేదు. అయితే గత ఎన్నికల్లో ఇచ్చిన హామీకి అనుగుణంగా దాదాపు మూడువేల కోట్ల రూపాయలతో దీనిని నిర్మించేందుకు అదానీ కంపెనీతో ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం అవగాహన కుదుర్చుకుంది. దీని ద్వారా ఎగుమతులు, దిగుమతులు సులభతరమవడమే కాకుండా మత్స్యకారులకు కూడా మత్స్యసంపదను ఇతర ప్రాంతాలకు పంపించుకునేందుకు వీలుంటుంది.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### రైతుకు కరవైన ఆదరణ

అకాల వర్షాలతో నష్టపోయిన రైతులు అరకొరగా పండిన ధాన్యాన్ని తీసుకొచ్చి కొనుగోలు కేంద్రాల్లో పోసిన ధాన్యం విక్రయించడంకోసం అడుగడుగునా లంచం ఇవ్వక తప్పట్లేదు. తూకంచేసే గుమస్తాల నుంచి విక్రయ దస్తావేజులు పరిశీలించే అధికారుల వరకు అందిన కాడికి దండుకుంటున్నారు. ఆరుగాలం కష్టపడి నష్టపోయిన రైతును ఆదరించాల్సిన అధికారులు సైతం ఇటువంటి దురాక్రమణాలకు పాల్పడుతున్నారు.

-పుప్పాల నవీన్‌పటేల్, మహబూబాబాద్

### అంటురోగాలు షురూ!

రెండు తెలుగురాష్ట్రాల్లో రుతుపవనాల రాకతో వానలు మొదలయ్యాయి.వర్షాకాలం వచ్చేసింది. వాతావరణంలో తేమ, చల్లగా ఉండడంవలన దోమలు,ఈగలు ఎక్కువవుతున్నాయి. సూక్ష్మ జీవులు,వైరస్‌లు వృద్ధిచెందుతాయి.వీటి కారణంగా మలేరియా, ఫైలేరియా, డెంగీ, టైఫాయిడ్, కలరా, అతిసారం, ఫ్లూ వంటి జబ్బులతోపాటు వైరస్ జ్వరాలు సోకే ప్రమాదం పొంచి ఉంది. ఎక్కువగా చిన్న పిల్లలు, వృద్ధులు, వ్యాధి నిరోధక శక్తి తక్కువగా ఉండే వారు వీటి బారిన పడతారు. మలేరియా తీవ్రమైన చలిజ్వరంతో మొదలవుతుంది. రోజూ విడిచి రోజూ జ్వరం వస్తూ ఉంటుంది. తలనొప్పి, ఒళ్లునొప్పులు కూడా ఉంటాయి. చికెన్‌గునియాలో చలితో జ్వరం, వాంతులు, కీళ్లనొప్పులు, శరీరంపై దద్దుర్లు వంటి లక్షణాలు కనబడతాయి. వర్షాకాలంలో వ్యాధులకు దూరంగా ఉండాలంటే రోగనిరోధక శక్తిని పెంచే పాలు,పండ్లు, కూరగాయలు, డ్రైఫ్రూట్స్‌ల తీసుకోవాలి. పిల్లలకు టీకాలు వేయించాలి. పౌష్టికాహారం ఎక్కువగా తీసుకోవాలి. జంక్‌ఫుడ్‌లకు దూరంగా ఉండాలి.

-డి.జె.మోహన్‌రావు, ఆమదాలవలస, శ్రీకాకుళం

### ఆదేశాలతో సరి?

ఇక నుంచి ప్రతి సంవత్సరం మూడు నెలలు భూసార పరీక్షలు నిర్వహించాలని ముఖ్యమంత్రిగారు మూడునెలల క్రితం ఆదేశించారు.అయినా రాష్ట్రంలో ఎక్కడా భూసార పరీక్షలు నిర్వహిస్తున్న దాఖలాలు లేవు. ఈభూసార పరీక్షలు గత ప్రభుత్వంలో యేటా క్రమంతప్పకుండా నిర్వహించేవారు. రైతులకు తగు సూచనలు, సలహాలు ఇచ్చేవారు. వాస్తవం చెప్పాలంటే గత నాలుగు సంవత్సరాల నుంచి నామమాత్రంగా కూడా భూసార పరీక్షలు నిర్వహించడం లేదు. సిబ్బందికొరత, ప్రయోగశాలల్లో సదుపాయాలు మృగ్యం.ఇవేమీ సమీక్షించకుండా ఊరికే ఆదేశాలు ఇస్తే ప్రయోజనం లేదు. అధికారులు ముఖ్యమంత్రి మెప్పు కోసం లెక్కలుచెప్పడంతప్పవాస్తవాలు భిన్నంగా ఉంటున్నాయి.

-జి.రామకృష్ణ, కృష్ణాజిల్లా

### ఎన్నికల హడావిడి

రాష్ట్రంలో ఎన్నికలు ఇప్పుడే అన్నట్లుగా ఎన్నికల వేడి, వాతావరణం ఊపందుకుంటున్నాయి. రాష్ట్రరాజకీయ పార్టీ అధ్యక్షులు వారి వారి పార్టీలలో అభ్యర్థుల ఎంపిక కోసం వివిధ రకాలైన సర్వేలునిర్వహించడం జరుగుతుంది. రాబోయే ఎన్నికల కోసం పార్టీ తరపున అభ్యర్థి నిలబెట్టడం కోసం,కార్యకర్తల సూచనలు, సలహాలు, అభ్యర్థి సెలక్షన్ కోసం పార్టీ ముఖ్య నాయకులు చేస్తున్న హడావుడి అంతా ఇంతాకాదు

- మహేష్, వరంగల్

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# అంతరాలు తొలగించే విద్య అవసరం

**ప్రపంచవ్యాప్తంగా ఏదేశంలో నైనా, ఏరాష్ట్రంలోనైనా అనుసరించే విద్యావిధానంపై సమాజ ప్రభావం దీర్ఘకాలికంగా ఉంటుంది. విద్య అనేది విద్యార్థులను సమాజ అవసరాలకు అనుగుణంగా తయారు చేస్తుంది. కనుక ఇప్పటికైనా పాలకులు విద్యావ్యాపారాన్ని అన్ని రూపాల్లో అరికట్టి ప్రజల ఆర్థిక,రాజకీయ సాంస్కృతిక అభివృద్ధికి అవసరమైన విద్యావిధానాలను రాజ్యాంగ విలువలపై రూపొందించి కేజీ నుంచి పీజీ వరకు, పరిశోధన రంగంలో కూడా సమాన అవకాశాలతో కూడిన సమాన ఉచితవిద్యను అందించి, ఇతర అభివృద్ధి చెందిన దేశాలలోవలె కామన్‌స్కూల్ విధానాన్ని నిర్వహించిశాస్త్రీయ లౌకిక ప్రజాతంత్ర విద్యావిధానాన్ని మానవీయ విలువలు పెంపొందించే విధంగా ఏర్పాటు చేయవలసిన అవసరం పాలకవర్గాలపైఉంది.**



తండ సదానందం

విద్యా వికాసంతోనే పురోగమనాభివృద్ధి జరుగుతుంది. దేశ ప్రగతికి సాధనం విద్య. అభివృద్ధిని సాధించిన దేశాలే నేడు అభివృద్ధి పథంలో దూసుకు వెళుతున్నాయి. ఏ దేశమైనా అభివృద్ధి చెందిన దేశమంటే అక్కడ విద్యాభివృద్ధిని సాధించినట్లే. విద్యకు అధిక నిధులు కేటాయించి అందరికీ సమాన విద్యను ఉచితంగా అందుబాటులోకి తేవడం మూలంగానే ప్రగతి పథంలో పయనించడానికి మార్గం సుగమమైంది అని చెప్పవచ్చు. ప్రపంచ దేశాలలో నార్వే, స్వీడన్, ఫిన్లాండ్, కెనడా, అమెరికా దేశాలలో సైతం అత్యుత్తమ విద్యా విధానం అమల్లో ఉంది. అంతరాలు లేని విద్యను ప్రజలందరికీ ఒకే రకమైన విద్యను నాణ్యతతో కూడిన గుణాత్మక విద్యను అందిస్తున్నాయి. కానీ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి అయినను అందరికీ అంతరాలు లేని విద్య అందుబాటులోకి రాలేదు. రకరకాల విధానాలు రకరకాల పద్ధతులతో కూడిన విద్య ధనవంతులకు ఒకరకమైన విద్యఅనగా నాణ్యమైన విద్య, పేదలకు ఒకరకమైన విద్య అనగా నాసిరకం విద్యను ప్రభుత్వాలు అందిస్తున్నాయి. ప్రభుత్వాలు మారినప్పుడల్లా విద్యావిధానాలు మారుతున్నాయి. వాటి అవసరాలకు, ఆలోచనలకు అనుగుణంగా మారడం వల్ల విద్య సమాజ అభివృద్ధికి దోహదపడటం లేదు. సమాజ హితం, సంక్షేమం కోసం విద్యావిధానాలు రాలేదు. ఇప్పటికీ భారతీయ విద్యావిధానం ఫలితాలు ఇవ్వని ప్రయోగంగానే, విద్య పాలకవర్గాలకు ఉపయోగపడేవిధంగా మిగిలిపోయింది. పరిపాలన సౌలభ్యం కోసం వలస పాలకులు మెకాలే విద్యావిధానం తెచ్చి అమలు చేయడం జరిగింది. అధికార మార్పిడి జరిగిన తర్వాత దేశంలో కొంత మేరకు నాణ్యమైన విద్యను అందించాలని మొదటి తరం పాలకులు తాపత్రయపడ్డారు. తర్వాత ముఖ్యంగా ఆర్థిక సంస్కరణలు అమలైన తర్వాత ప్రపంచీకరణ నేపథ్యంలో పెట్టుబడిదారీ విధానాన్ని పెంచిపోషించే విధంగా ప్రయత్నాలు శరవేగంగా జరిగాయి. నేటి పరిస్థితుల్లో విద్య లాభసాటి వ్యాపారంగా మారి,కార్పొరేట్ విద్య మూడుపువ్వులు ఆరు కాయలుగా బలంగా పునాదులు వేసుకుంది. ఫలితంగా ఎన్నో దురావస్థలు మొదలయ్యాయి.భావితరాల బాల్యాన్ని, వారి అమూల్యమైన జీవితాలను చిదిమేస్తున్నాయి. మార్కెట్లో వస్తువులను ఆకర్షించడానికి ఎలాగైతే మాయాజాల పద్ధతులను ఉపయోగిస్తారో విద్యలో కూడా వాటిని ప్రవేశపెట్టి కార్పొరేట్ సంస్థలలో చదివితేనే ఉన్నతంగా స్థిరపడతారు అనే విధంగా వ్యవస్థను రూపొందించి, చదివిస్తే అందులోనే చదివించాలని ప్రజల మనసుల్లో విషబీజాలు మొలకెత్తింపచేసిఉన్న అరకొర ఆస్తులను తెగనమ్మి విద్యకు అధికంగా ఖర్చు చేస్తూ ఆర్థిక ఇబ్బందులతో తల్లిదండ్రులు సతమతమవుతుండగా, మరోపక్క ఇష్టంలేని చదువులతో,రకరకాల పరీక్షలలో మార్కులు తెచ్చుకోలేక, అటు తల్లిదండ్రుల ఆశయాలు, నమ్మకాలను నిలబెట్టుకోలేక తనువులు చాలిస్తున్న విద్యార్థులు అనేకం. ఇలాంటి విషాద సంఘటనలు లేని రోజులు లేవు. ప్రాణాలను పణంగాపెట్టే ఇలాంటి విద్యావిధానం మరి ఎక్కడ ఉండదు. ఉండకూడదు. భావితరాలు బలయ్యే విధానం ఎందుకు? ఇలాంటి దుర్మార్గపు విధానాన్ని అంతమొందించడానికి పాలకులు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలి. కానీ ఈ రాష్ట్రంలో ఈ దేశంలో అలాంటి చర్యలు మచ్చుకైనా కూడా కనపడవు.రాజ్యాంగం ప్రకారం ప్రభుత్వాల చట్టాల ప్రకారం సమాన విద్య, నిర్బంధ ఉచిత విద్య, శాస్త్రీయ విద్య, అందరికీ అందించాలనే నిబంధనలను తుంగలోతొక్కి ప్రైవేటీకరణ కార్పొరేషన్ విధానాలకు వత్తాసుపలుకుతూ, విద్యను అలక్ష్యం చేయడం దేశ ప్రగతికి నిరోధం. ప్రభుత్వమే రకరకాల సంస్థల, పద్ధతుల పేరిట విద్యను అందించడం అభ్యంతరకరం. ప్రభుత్వ, జిల్లా పరిషత్, మండల పరిషత్,జనరల్ రెసిడెన్షియల్, సోషల్ వెల్ఫేర్,



బిసి వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, మైనారిటీ, ఏకలవ్య, ఆదర్శ పాఠశాలలు,కస్తూరిబా గాంధీ పాఠశాలలు, కేంద్రీయ విద్యాలయాలు, నవోదయ విద్యాలయాలు, సింగరేణి, సైనిక్‌స్కూల్స్, రైల్వే స్కూల్స్ వంటి వాటిని ప్రభుత్వరంగంలో నిర్వహిస్తుండగా, మిషనరీ స్కూల్స్, సరస్వతి విద్యామందిర్, టెక్నో, కాన్సెప్ట్, ఇంటర్నేషనల్, ఐఐటి ఫౌండేషన్, మెడికల్ ఫౌండేషన్ పేరిట పలు రకాల పాఠశాలలు ప్రైవేట్‌రంగంలో నిర్వహిస్తున్నారు. వీటన్నింటిలో ఒకే రకమైన విద్య, ఒకే రకమైన బోధన ఉండదు. ఒకే దేశం, ఒకే భాష, ఒకే మతం, ఒకే చట్టం, ఒకే ఆలోచన, ఒకే అభిప్రాయం, ఒకే జెండా, ఒకే పార్టీ ఇలా ఏక్‌భారత్, శ్రేష్ట్ భారత్ ప్రస్తావనతో ముందుకు సాగుతున్న నేటి కేంద్రప్రభుత్వం అందరికీ ఒకే విద్యావిధానం ఉండాలని కోరుకోకపోవడంలో మతలబ్‌ఏమిటో?వ్యాపార సంబంధాలలో విదేశీ వ్యవహారాల సంబంధాలలో అంటకాగుతున్న అమెరికా దేశంలో కూడా ఒకే విద్యావిధానం అది ప్రభుత్వం రంగంలోనే ఉండడం విశేషం.అక్కడ 87శాతం పిల్లలు ప్రజాధనంతో నడిచే ప్రభుత్వస్కూల్లోనే చదువుతున్నారు. ఇతర దేశాల కంటే అమెరికాలో ఒక్కో విద్యార్థిపై పెట్టే ఖర్చు చాలా ఎక్కువ. సగటున యేడాదికి ఒక విద్యార్థిపైసుమారు 14,840 డాలర్లు అనగా మన కరెన్సీలో 12లక్షల 17వేలు, కాగా మన దేశంలో ఒక్కో విద్యార్థిపై కేవలం 8297 రూపాయలు మాత్రమే ఖర్చు చేస్తున్నారు. ఈ విషయం ఇటీవల అమెరికాను పర్యటించిన పాలకపెద్దలకు తెలియందికాదు. పలు విషయాలలో ఆ దేశాన్ని అనుసరిస్తున్న విద్యావిధానంలో మాత్రం అనుసరించకపోవడం శోచనీయం. దేశంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కొన్ని రకాల పాఠశాలలో నాణ్యమైన విద్యను, అన్ని రకాల భౌతిక మౌలిక వసతులను సమకూర్చ ప్రయత్నం చేయడం, గ్రామీణ ప్రాంతాల్లో ముఖ్యంగా మారుమూల పల్లెల్లో ఉన్న సర్కారు బడులపై శీతకన్ను వేయడం విద్యనుపేదలకు దూరం చేయడమే.ఈ మధ్య కాలంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా 26వేల 65 సర్కార్ స్కూళ్లలో మౌలిక సదుపాయాల కల్పన లక్ష్యంగా రెండేళ్ల కిందట 7289.54 కోట్లతో మూడు దశలలో పాఠశాలల అభివృద్ధి చేస్తామని ఎక్కువ మంది పిల్లలు చదివే 9123 బడులను ఎంపిక చేసి 3497.62 కోట్లు ఖర్చు చేస్తామని ప్రకటించి 2022-23 విద్యాసంవత్సరానికి కేవలం 299.33కోట్లు మాత్రమే ఖర్చు చేసి ఈ యేడాదికి మండలానికి రెండు స్కూళ్ల మాత్రమే అభివృద్ధి చేస్తామని పూర్తిస్థాయిలో చేయలేకపోవడం చేసిన పనులకు సకాలంలో బిల్లు చెల్లించకపోవడంతో పనులన్నీ మధ్యలోనే ఆగిపోవడంతో పాఠశాలలో చదివే విద్యార్థినీలు మూత్రశాలలుమరుగుదొడ్లు లేక నానాఅవస్థలు పడుతున్నారు. మధ్యాహ్నభోజన కార్మికులు అప్పులపాలై శ్రమకు తగ్గఫలితం కనీసం రోజువారి కూలీ కూడా గిట్టుబాటుకాక నాణ్యమైనభోజనం అందించడంలో అనేకఅవరోధాలు ఎదుర్కొంటున్నారు. పాఠశాలకు వచ్చే విద్యార్థులలో నూటికి అరవై శాతం పైగా అర్ధాకలితో వచ్చే పౌష్టికాహారం ఎరుగని పిల్లలే ఉంటారు.పాఠశాలల్లోనే కాదు అన్నిరకాల ప్రభుత్వసంస్థల హాస్టల్‌లో యూనివర్సిటీలలో నాణ్యమైన,శుచికరమైన భోజనం అందించకపోవంతో తరచుగా ఆయా విద్యార్థులు హాస్పిటల్స్ బారినపడి తీవ్రఅనారోగ్యానికిగురై ప్రాణాలు కోల్పోయిన సంఘటనలుఅనేకం, ఎన్నో అనుభవంలో ఉన్నాయి.అలాగే నేడు ప్రభుత్వ యాజమాన్యంలో నడిచే అన్నిరకాల విద్యాసంస్థలలో ప్రాథమికస్థాయినుండి యూనివర్సిటీ స్థాయి వృత్తిపరమైన మెడికల్, ఇంజినీరింగ్ లాంటి ప్రతిష్టాత్మకమైన కోర్సులకు చెందిన కళాశాలలో సైతం బోధన, బోధనేతర సిబ్బంది ఖాళీలుఎక్కిరిస్తున్నాయి. నాణ్యమైన విద్య అందక విద్యార్థుల భవిష్యత్తు అగమ్యగోచరంగా నిర్వీర్యం అవుతుంది. పాఠశాల విద్యాశాఖలో 24వేల ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాల్సిన అవసరం ఉంది.వీటికితోడు రాష్ట్రంలో విద్యార్థులకు ఫీజురీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ల కింద 5117 కోట్లు చెల్లించకుండా పెండింగ్‌లో ఉంచడం, విద్యాసంవత్సరం ప్రారంభమై 20రోజులు గడుస్తున్నప్పటికీ పూర్తిస్థాయిలో పుస్తకాలు, యూనిఫామ్స్ ఈ సంవత్సరం నుంచి అందచేస్తామన్న నోటుపుస్తకాల పంపిణీకూడా జరగలేదు. దీంతో జూన్ నెలలో కావలసిన సిలబస్ ప్రారంభంకాకపోవడం ఇబ్బందికరం. ప్రపంచవ్యాప్తంగా ఏదేశంలో నైనా, ఏరాష్ట్రంలోనైనా అనుసరించే విద్యావిధానంపై సమాజ ప్రభావం దీర్ఘకాలికంగా ఉంటుంది. విద్య అనేది విద్యార్థులను సమాజ అవసరాలకు అనుగుణంగా తయారు చేస్తుంది. కనుక ఇప్పటికైనా పాలకులు విద్యావ్యాపారాన్ని అన్ని రూపాల్లో అరికట్టి ప్రజల ఆర్థిక,రాజకీయ సాంస్కృతిక అభివృద్ధికి అవసరమైన విద్యావిధానాలను రాజ్యాంగ విలువలపై రూపొందించి కేజీ నుంచి పీజీ వరకు, పరిశోధన రంగంలో కూడా సమాన అవకాశాలతో కూడిన సమాన ఉచితవిద్యను అందించి, ఇతర అభివృద్ధి చెందిన దేశాలలోవలె కామన్‌స్కూల్ విధానాన్ని నిర్వహించిశాస్త్రీయ లౌకిక ప్రజాతంత్ర విద్యావిధానాన్ని మానవీయ విలువలు పెంపొందించే విధంగా ఏర్పాటు చేయవలసిన అవసరం పాలకవర్గాలపైఉంది.●

# సిలికాన్ ఇండియా కలలు సాకారమయ్యేనా?

బి. మధుపాళి


సెమికండక్టర్, కంప్యూటర్, మైక్రో లేదా ఇంటిగ్రేటెడ్ చిప్స్‌రూపంలో ఇన్ఫర్మేషన్ కమ్యూనికేషన్ టెక్నాలజీ ఐసిటి ఉపకరణాల ముఖ్య భాగాలుగా ప్రపంచ మానవాళి ముందు మరో అద్భుత ప్రపంచాన్ని నిలుపుతున్నాయి. నేటి అత్యాధునిక డిజిటల్ విప్లవంతో దేశ సరిహద్దు రేఖలు చెరిగిపోయి,దూరాలు అర్థరహితం కావడంతో భూగోళం ఓ కుగ్రామంగా మారిపోవడం చూస్తున్నాం. అరచేతిలో స్మార్ట్‌ఫోన్ వైకుంఠం తిష్టవేసింది. డిజిటల్ అంతర్జాలవలలో ప్రపంచ నలుమూలలు అనుసంధానించబడ్డాయి. ఎలక్ట్రానిక్ ఉపకరణానికి మెదడుగా కంప్యూటర్ సిలికాన్ చిప్ పనిచేస్తుంది. ఆధునిక డిజిటల్ ప్రపంచానికి గుండెకాయగా సెమికండక్టర్ చిప్స్ పేరు పొందాయి. నేటి ఆధునిక శాస్త్రసాంకేతిక యుగంలో సెమికండక్టర్ చిప్స్ రూపంలో సమాచారాన్ని నిల్వ ఉంచడం ఆప్తులతో ప్రేమల్ని పంచుకోవడం (కమ్యూనికేషన్ చిప్స్)వేకువనే నిద్ర లేవడం (లాజిక్ చిప్స్)నిద్రించినప్పుడు అవయవాల పర్యవేక్షణ (సెన్సార్ చిప్స్)చేయడం లాంటి పలుఅంశాలతో సెమికండక్టర్ చిప్స్ బహువిధాలుగా మన జీవనశైలిలో తెలియకుండానే భాగం అయ్యాయి. ప్రపంచంలో ఏ భాగంలో ఏ సమయంలో పయనించినా మనకు సుస్పష్టంగా దారిని చూపగల గూగుల్ మ్యాప్‌లు మానవాళికి ఎంతో మేలు చేస్తున్నాయి. చిప్స్‌లో అంతర్భాగంగా ఎలక్ట్రానిక్ సర్క్యూట్‌పొరలు సిలికాన్ ఉపరితలంపై ఏర్పడి ఉంటాయి.సమాచార నిల్వ,సమాచార ప్రసారం, వేగంగా డేటాను విశ్లేషించడం లాంటి ముఖ్య విధులను సెవికండక్టర్ చిప్స్ నిర్వహిస్తూ, నేటి డిజిటల్ విప్లవానికి కారణమవుతూ ఐసిటి వ్యవస్థలకు పునాదులుగా మారుతున్నాయి. ఆధునిక డిజిల్ ప్రపంచంలో అర్థవాహక చిప్స్‌హీరోలుగా అగ్రభాగాన నిలుస్తున్నాయి.ముఖ్యంగా సెమికండక్టర్ చిప్స్‌లాజిక్, మెమోరీ చిప్స్‌అనబడే రెండు రకాలు ఉంటాయి.ప్రతి ఎలక్ట్రానిక్ ఉపకరణంలో ఈ రెండు రకాల చిప్స్‌అవసరం అవుతాయి.ప్రాసెసర్స్, గ్రాఫిక్ కార్డులు లాంటివి లాజిక్ చిప్స్‌కు ఉదాహరణలు కాగా ర్యామ్, యస్‌డి కార్డులు మెమొరీ చిప్స్‌కు ఉదాహరణలుగా పేర్కొనవచ్చు. 1971లో 4004 ట్రాన్సిస్టర్‌చిప్స్ తయారు చేసిన ప్రపంచం నేడు బిలియన్ల ట్రాన్సిస్టర్లను తయారు చేసేస్థితికి చేరినా డిమాండ్‌కు తగిన ఉత్పత్తులను చేయలేకపోవడం విచారకరమే.కొవిడ్ సమయంలో మానవాళిని ఏకంచేసిన సెమికండక్టర్ చిప్స్‌తో కూడిన స్మార్ట్ ఫోన్, డిజిటల్ టివిలాంటి అనేక ఎలక్ట్రానిక్ ఉపకరణాలు వాడుకుంటున్నాం. ఆన్‌లైన్ విద్యాబోధనలు, వర్క్‌ఫ్రమ్‌హోమ్, ఇ-వాణిజ్యాలు మన జీవనశైలిలో అనివార్యంగా భాగం కావడంచూశాం. అనేక ఎలక్ట్రానిక్ ఉపకరణాలు తయారు చేసే పరిశ్రమలు తమ ఉత్పత్తులను తగ్గించుకున్నాయి. అత్యంత చిన్నదైనప్పటికీ చిప్స్ లేకుండా డిజిటల్ ప్రపంచం క్షణం కూడా గడవదు. ఆసియాకు చెందిన తైవాన్, చైనా, దక్షిణ కొరియాల్లోని కంపెనీలు సిలికాన్ చిప్స్‌ను పెద్దఎత్తున తయారు చేయడం జరుగుతోంది.రష్యా, ఉక్రెయిన్ యుద్ధం, యూయస్-చైనా సంబంధాలు చెడిపోవడంతో చిప్స్ కొరత పెరిగింది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న చిప్స్‌కొరత ఇండియాలో కూడా తీవ్ర ప్రభావాన్ని చూపిస్తున్నది. ఈ చిప్స్ కొరతను తీర్చడానికి భారత ప్రభుత్వం స్వదేశీ ఉత్పత్తులను సిలికాన్ ఇండియా ప్రోగ్రామ్స్‌నుప్రోత్సహిస్తున్నది. నేడు రాజస్థాన్, ఆంధ్ర, గుజరాత్, పశ్చిమబెంగాల్, తమిళనాడు లాంటి రాష్ట్రాల్లో సిలికాన్ ముడి సరుకులు అందుబాటులో ఉన్నాయి. ప్రపంచ దేశాలతో పోటీ పడటానికి సిలికాన్ చిప్స్ తయారీలో స్వయంసమృద్ధిని పొందడం కనీస అవసరం అయింది. ●

# నిరుద్యోగులకు ఉపాధి కల్పించలేరా?



డాక్టర్ ఎనుగొండ
నాగరాజ నాయుడు

భూగోళంలో ఆరింట ఒకవంతు జనాభా భారత్‌లోనే ఉందనే సంగతి మర్చిపోకూడదని, భారత్ అభివృద్ధి ప్రపంచ అభివృద్ధి అని అమెరికా కాంగ్రెస్‌లో ఇటీవల మన ప్రధానమంత్రి ప్రసంగించారు. భారత్ త్వరలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారిపోతుందని కూడా అన్నారు. ప్రపంచం మొత్తం భారత్‌వైపే చూస్తుందని అన్నారు. మనదేశంలో 70శాతం జనాభా పనిచేసే వయసున్న వారు ఉండడం వలన దేశాన్ని యంగ్ ఇండియా అని పిలుస్తున్నారని, యువశక్తి అధికంగా ఉండడం వలన (సగటు భారతీయుని వయసు 28 సంవత్సరాలు)మనదేశం ప్రపంచంలో మొదటిస్థానంలో రావడం మూలాన జనాభా ఉత్పత్తి కారకంగాను, వినియోగకారకంగానూ కూడా ఉన్నందున అగ్రరాజ్యంగా మనదేశం అవతరించేస్తుందని, ఇక ఈ శతాబ్దం మనదేనని భావిస్తున్నారు. మంచిదేగాని మన ప్రజలు ఉద్యోగరీత్యా, ఆదాయాలరీత్యా, విద్య, ఆరోగ్య, లింగ,వర్ణ కుల వివక్ష రీత్యా ఉన్నతమైన ఆర్థిక వ్యవస్థవైపు ప్రజలందరూ పాల్గొని ఆనందంగా ఉండే విధంగా భారత్ మెరిసిపోతుందా అనేది ఇప్పుడు ఉండే పరిస్థితుల రీత్యా పరిశీలించాల్సిందే! ఎందుకంటే ఉద్యోగం లేదా పనిచేసే వయసు 15-64 సంవత్సరాలు అనుకుంటే అలాంటి వాళ్లు 92.5 కోట్ల మంది ఉన్నారు. వీళ్ల ఉత్పత్తి వినియోగం, ఆదాయం కూడా చేయగలరు.ఉద్యోగాల విషయానికి వస్తే గత యేడాది జులైలో పార్లమెంట్‌లో అడిగిన ఒక ప్రశ్నకు కేంద్రప్రభుత్వం సమాధానమిస్తూ 2014-22 మధ్యకాలంలో ప్రభుత్వానికి 22.05 కోట్లు దరఖాస్తులు వచ్చాయని అయితే అందులో ఉద్యోగనియామక ఉత్తర్వులు అందుకున్నది కేవలం 7.2 లక్షలు మాత్రమే లేదా 0.3 శాతం మందికి ఉద్యోగాలు మాత్రమే లభించాయి. ప్రస్తుతం దేశంలో ఉద్యోగాలు లేక నిరాశ నిస్పృహాలతో అల్లాడుతున్నారు. అంతేకాకుండా ప్రపంచ జనాభా లెక్కల ప్రకారం దేశ యువజనాభాలో 30.7శాతం అటు చదువు లేదు ఇటు ఉద్యోగం లేదు. పోనీ ఏదైనా శిక్షణ పొందుతున్నారా అంటే అదీలేదు. మెరిసే భారత దేశంలో వీళ్లపాత్రఏమో అర్థం కాదు. 2022 ఏప్రిల్ నాటికి 48 లక్షల ఉద్యోగస్తులు కేంద్ర ప్రభుత్వంలో ఉండగా వారిలో ప్రభుత్వరంగ సంస్థల్లో 10 లక్షలు, ప్రభుత్వ బ్యాంకుల్లో 8లక్షలు, రాష్ట్రప్రభుత్వ ఉద్యోగస్తులు 1.32 కోట్లు. మొత్తం రెండుకోట్ల మంది దేశంలో ఉద్యోగస్తులు ఉన్నారు. అయితే మనదేశ జనాభా 140 కోట్ల మంది ఉంటే ఉద్యోగస్తులు మాత్రం 1.5 శాతంగా ప్రజలకు తమ సేవలు చేస్తున్నారు. ఈ విధంగా దేశంలో ఉద్యోగాలు లేకుండా ఉత్పత్తి కార్యక్రమాలు లేకుండాపోతే ఆదాయాలు ఉండవు. ఆర్థికవ్యవస్థ ఎలా పురో



గమనవైపు పయనిస్తుంది. దేశం ఎలా మెరిసిపోతుంది? దేశం ఎదుర్కొంటున్న ఇంకో ముఖ్యమైన సవాల్ మహిళల సాధికారిత. లింగ వివక్షత రీత్యా 147 దేశాలలో మనదేశం స్థానం 127వది. స్త్రీల ఆదాయాలు అధికారిత రాజకీయ సాంకేతిక సామాజిక పరిస్థితులు బేరీజు వేసి మనదేశానికి 127వ ర్యాంకు వరల్డ్ ఎకనామిక్ ఫోరం ఇచ్చింది. ఈ శతాబ్దంలోనైనా స్త్రీల సాధికారిత జరిగేనా? మహిళలు అతి తక్కువగా కేవలం 22 శాతం మాత్రమే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పొందుతున్నది మనదేశంలోమాత్రమే.అమెరికాలో అయితే 73శాతం,చైనాలో ఇది 76శాతంగా ఉన్నది. ఆరోగ్యంపై దేశం పెడుతున్న ఖర్చు ప్రపంచంలోనే అత్యాల్పం. నేషనల్ ఫ్యామిలీ హెల్త్‌సర్వే ప్రకారం (2021) దేశంలో ఐదేళ్ల కంటే తక్కువ వయసు వారిలో 35 శాతం మంది వృద్ధి కుంటుపడింది. ప్రపంచ ఆరోగ్య సంస్థల లెక్కల ప్రకారం మనదేశంలో ప్రతి పది వేలమంది పౌరులకు కేవలం ఐదు ఆస్పత్రి బెడ్లు మాత్రమే ఉన్నాయి. మహిళల్లో సగం మంది రక్తహీనతతో బాధపడుతున్నారు. ఆకలి ఎక్కువగా ఉన్న 107 దేశాలలో భారత్‌ది 94వస్థానం. ప్రపంచంలో 1/4 మంది పేదలు భారతీయులే. ఇలా ప్రజల సేవల విషయంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యం కనపరిచి నౌకాశ్రయాలను, విమానాశ్రయాలను నిర్మించి రోడ్లు, రైల్వేలని ఈ దేశంలో అన్ని వసతులు సదుపాయాలు ఉన్నాయని ప్రపంచ పారిశ్రామికవేత్తలు ఈ దేశానికి వచ్చి పెట్టుబడులు పెట్టి దేశ ఆర్థిక అభివృద్ధికి సహాయపడాలని ప్రధాని, మంత్రులు, ముఖ్యమంత్రులు విదేశీ పెట్టుబడిదారులను యాచిస్తున్నారు. దేశ స్వాతంత్ర్య తొలిరోజుల్లో భారత ప్రభుత్వ రంగ సంస్థలను స్థాపించి తద్వారా ఉత్పత్తులను ఉద్యోగ కల్పన పెంచాలని తలపెట్టి సఫలీకృతులయ్యారు. నేడు అవే సంస్థలను అమ్మేస్తున్నారు. ప్రభుత్వరంగ సంస్థలను ప్రభుత్వం అమ్మడాన్ని పెట్టుబడులు ఉపసంహారణ అంటాం. ప్రస్తుతం మనదేశంలో 3200 విదేశీ కంపెనీలు ఉన్నాయి. వారి దప్పిక తీరలేదు అన్నట్లుగా ప్రైవేటీకరణ ప్రక్రియ ఇప్పుడు పతాకస్థాయికి చేరుకున్నది. 2017-18 వరకు 347439 కోట్ల రూపాయలకు ప్రభుత్వరంగ సంస్థలను అమ్మేశారు. ఇటువంటి పరిస్థితుల్లో ఉద్యోగ కల్పన వీలుకాదు. అశేష ప్రజానీకం నిరుద్యోగంతో కనీస సౌకర్యాలు పొందలేకపోతున్నారు. దేశంలో 42.5 శాతం సంపద ఒకే ఒక శాతం జనాభా దగ్గర ఉంది. 50 శాతం జనాభా దగ్గర 2.8 శాతం సంపద మిగిలి ఉంది. మనదేశం అత్యంత అసమానతతో కూడుకున్న దేశమని 157 దేశాలలో 95వస్థానంలో ఉన్నదని సిఐఎ ప్రపంచ ఫేస్‌బుక్‌లో తెలియచేసింది. మంచినీరు కూడా లభించని దేశాలలో మనదేశం 122 దేశాల్లో 120వస్థానంలో ఉంది. దీనికంతటికి కారణం ప్రభుత్వాలు ఉద్యోగ కల్పనపై పెట్టుబడులు పెట్టకపోవడం వలన మెరిసే భారత్ ధనికుల పరంగానే ఉంది. ఇప్పుడు మరలా అగ్రరాజ్యం అమెరికాతో న్యూవరల్డ్ ఆర్డర్ ఆవిష్కరణ అంటూ భారత్‌ప్రగతి అమెరికాకు ఉత్తమం అంటూ అమెరికా టెక్నాలజీ భారత్‌కు ఉపయోగపడాలని సాంకేతిక బదలాయింపులు జరగాలని, పెట్టుబడులు రావాలని వాణిజ్య ఒప్పందాలు, చేసుకునేందుకు శతవిధాలా ప్రయత్నించడం మూలాన ఈ శతాబ్దంలో మనదేశం ఎలా అభివృద్ధి చెందుతుందో వేచి చూడాలి. ●

# సుప్రీంకోర్టులో ఢిల్లీ ప్రభుత్వానికి ఊరట



**న్యూఢిల్లీ, జూలై 4:** దేశ అత్యున్నత న్యాయ స్థానం సుప్రీంకోర్టులో కేజ్రీ వాల్ సర్కార్‌కు లభించింది. ఢిల్లీ ఎలక్ట్రిసిటీ రెగ్యు లేటరీ కమిషన్ (డిఇ ఆర్‌సి) చైర్మన్ నియామంపై సుప్రీంకోర్టు స్టే విధించింది. దీనిపై తుది విచారణను జూలై 11న చేపడతామని పేర్కొంది. అప్పటి వరకు డిఇఆర్‌సి చైర్ పర్సన్‌గా జసిస్టస్ ఉమేష్ కుమార్ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని వాయిదా వేయాలని సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది. కాగా ఢిల్లీ స్పీకర్ వికె సక్సేనా ఆదేశాల మేరకు గతంలో అలహాబాద్ హైకోర్టు జడ్జిగా పని చేసిన జస్టిస్ ఉమేష్ కుమార్ జూన్ 21న డిఇఆర్‌సి చైర్మన్‌గా పదవి బాధ్యతలు చేపట్టాల్సి ఉంది. అయితే ఆ రోజు ఢిల్లీ విద్యుత్ శాఖ మంత్రి అతిషి అనారోగ్యానికి గురవ్వడంతో జస్టిస్ కుమార్ ప్రమాణా స్వీకారం జూలై 6కు వాయిదా పడింది. అయితే ఈ ఉమేష్ కుమార్ నియామకాన్ని వ్యతిరేకిస్తూ ఢిల్లీ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆదేశించింది. దీనిపై మంగళవారం విచారణ చేపట్టిన ధర్మాసనం, కేంద్ర ప్రభుత్వానికి, గవర్నర్‌కు నోటీసులు జారీ చేస్తామని పేర్కొంది. అదే విధంగా డిఇఆర్‌సి చైర్‌పర్సన్‌గా జస్టిస్ ఉమేష్ కుమార్ స్వీకారోత్సవాన్ని వాయిదా వేస్తున్నటున్ల వెల్లడించింది. అంతేకాకుండా జస్టిస్ కుమార్ ప్రమాణ స్వీకారం గురించి ఢిల్లీ స్పీకర్ వికె సర్సేనా కేజ్రీవాల్ ప్రభుత్వాన్ని కోరరాదని సూచించింది. ప్రస్తుతం సుప్రీంకోర్టు తదుపరి విచారణ 11న చేపడతామని చెప్పడంతో ఉమేష్ కుమార్ నియామకం జులై 11వరకు వాయిదా పడినట్లే. అయితే కేజ్రీవాల్ నేతృత్వంలోని ఢిల్లీ సర్కార్ జస్టిస్ సంగీత్ రాజ్ లోధా పేరును జూన్ 21న ప్రతిపాదించింది. అయితే ఆప్ ప్రభుత్వ విజ్ఞప్తిని పక్కనపెడుతూ జస్టిస్ కుమార్ పేరును ప్రకటిస్తూ కేంద్రం అదే రోజు నోటిఫికేషన్ విడుదల చేసింది. దీంతో ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం, ఢిల్లీ ప్రభుత్వం మధ్య వార్ నడుస్తున్న విషయం విదితమే. రాష్ట్ర ప్రభుత్వ అధికారులపై నియంత్రణకు సంబంధించి కేంద్రం ఆర్డినెన్స్ తీసుకొచ్చిన విషయం విదితమే. దీనిపై కూడా ఆప్ సర్కార్ సుప్రీంకోర్టులో పోరాడుతోంది. తాజాగా డిఇఆర్‌సి చైర్మన్ వివాదంతో వీరి మధ్య వైర్యం మరింత పెరిగినట్లైంది.

# అఖిలపక్ష నేతలతో పవార్ సమావేశం



**ముంబయి,జూలై 4:** ఎన్సీపీలో తలెత్తిన రాజకీయ ప్రకంపనలు ఇప్పటికీ జోరుగా సాగుతున్నాయి. పార్టీ రెండుగ్రూపుల నాయకులు వేరువేరుగా ఎమ్మెల్యేలు, పార్టీ నాయకులతో సమావేశాలునిర్వహించారు. తిరుగుబాటునేత డిప్యూటీ సిఎం అజిత్‌పవార్ తన వర్గం ఎమ్మెల్యేలు, మద్దతుదార్లతో ముంబయిలోని బాంద్రాలో ఉదయం 11 గంటలకు సమావేశాన్నినిర్వహిస్తే ఎన్సీపీ చీఫ్ వ్యవస్థాపకులు శరద్‌పవార్ అటువంటి నాయకులతో సమావేశం నిర్వహించారు. మధ్యాహ్నం ఒంటిగంటకు యశ్వంతరావు చవాన్‌కేంద్రం ఆడిటోరియంలో ఈ సమావేశం జరిగింది. అజిత్‌వర్గం తమకు 42 మంది ఎమ్మెల్యేల మద్దతున్నదని చెబుతుంటే వీరిలో అత్యధికులు తమకు సరైన సమాచారం లేకుండానే తమతో సంతకాలుచేయించుకున్నారని శరద్ పవార్‌కు చెప్పారు. అయితే శరద్‌వర్గం మాత్రం తమవద్ద ఎంతమంది ఎమ్మెల్యేలు మద్దతుదారులుగా ఉన్నారు అన్నది స్పష్టంచేయలేదు.

## రెబెల్ ఎమ్మెల్యేలు నేతలతో అజిత్ భేటీ

## పోటాపోటీగా ఎన్సీపీ రాజకీయాలు

అయితే ఫిరాయింపుదారులు అతికొద్దిమంది మాత్రమేనని, ఎన్సీపీ చీఫ్ వెంటనే అంతా ఉన్నారని చెపుతున్నారు. పార్టీలో తలెత్తిన పరిణామాలను ప్రజలకు వివరించేందుకుగాను శరద్‌పవార్ నాశిక్‌నుంచి ఈనెల 8వ తేదీనుంచి పర్యటన చేస్తున్నారు. ప్రజల మద్దతు సాధిస్తానని ఆయన ధీమాతో ఉన్నారు. సీనియర్‌పవార్ పూణె, సోలాపూర్, నాశిక్, బీడ్, విదర్భ ప్రాంతంలోని కొన్ని ఏరియాలు, చగన్‌భుజబల్, ధనంజయ్‌ముండే ఇతర రెబెల్ ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లో పర్యటించనున్నారు. పార్టీని క్షేత్రస్థాయినుంచి నిర్మిస్తామని, అంతేకాకుండా న్యాయపరమైన అంశాలను కూడా పరిగణనలోనికి తీసుకుని క్రమశిక్షణ వేటుకు కృషిచేస్తామని చెప్పారు. ఇప్పటికే మహారాష్ట్ర స్పీకర్ వద్ద అనర్హత వేటు పిటిషన్ దాఖలుచేసిన శరద్‌పవార్ వర్గీయులు తమ కార్యాచరణను ముమ్మరం చేస్తున్నారు. అంతకు ముందు రోజే ఎ న్సీపీ చీఫ్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రఫుల్‌పటేల్, ప్రధాన కార్యదర్శి సునీల్ తత్కారేలను పార్టీ నుంచి తొలగించారు.


# కేరళను అతలాకుతలం చేస్తున్న భారీ వర్షాలు



**తిరువనంతపురం, జూలై4:** కేరళపై నైరుతి రుతుపవనాల ప్రభావం అధికంగా ఉంది. గత కొన్ని రోజులుగా కేరళను భారీ వర్షాలు అతలాకుతలం చేస్తున్నాయి. ఇప్పటికే జలాశయాలు నిండుకుండల్లా తొణికిసలాడుతున్నాయి. కేరళ తీర ప్రాంతాల్లో మరో 5 రోజులపాటు వర్షాలు పడతాయన్న భారత వాతావరణ సంస్థ హెచ్చరికతో ఆందోళన నెలకొంది. ఇడుక్కి, కన్నూర్‌జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసిన ఐఎండి, మరో 10 జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసిన ఐఎండి, మరో 10 జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఇప్పటికే ఎర్నాకుళం, అళప్పుజ విద్యాసంస్థల మూసివేతకు ఆదేశాలు ఇచ్చారు. కాసర్‌గోడ్ జిల్లాలో స్కూళ్లు మూసివేయనున్నారు. ఈ జిల్లాలో చెట్టు విరిగిపడడంతో ఓ బాలిక మృతి చెందింది. కేరళ సిఎం పినరయి విజయన్ రాష్ట్రంలో వర్షభీభత్సాన్ని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు. అన్ని విభాగాలు సర్వసన్నద్ధంగా ఉండాలని ఆదేశించారు. వర్ష ప్రభావం అధికంగా ఉన్న పలు జిల్లాల్లో ఎన్డీఆర్ఎఫ్ బృందాలను మోహరించారు. కేరళలో 2018, 2020లో భారీ వరదలు సంభవించడం తెలిసిందే. ముఖ్యంగా 2018లో కేరళ వరదలకు 483 మంది మృత్యువాత పడ్డారు. ఈ వరదలపై 2018 పేరుతో ఇటీవల వచ్చిన సినిమా విజయవంతమైంది. 2020లోనూ కేరళను వరదలు ముంచెత్తగా, 104 మంది మరణించారు. అలాగే కర్ణాటక సరిహద్దుప్రాంతాలను కూడా వర్షాలు వరదలు ముంచెత్తుతున్నాయి. పాఠశాలలు విద్యాసంస్థలను మూసివేయాలని రాష్ట్రప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది. అలాగే లోతట్టుత ప్రాంతాల్లోనివసిస్తున్న కుటుంబాలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని కర్ణాటక ప్రభుత్వం కేరళ సరిహద్దుప్రాంతాలను అప్రమత్తంచేసింది.

# అజిత్ కొత్త ఎన్సీపీ కార్యాలయానికి తాళం
## బయటే వేచి ఉన్న అజిత్ వర్గీయులు

**ముంబయి,జూలై 4:** తన బాబాయ్‌పై తిరుగుబాటుప్రకటించి షిండేప్రభుత్వంతోచేతులు కలిపిన ఎన్సీపీ నాయకుడు అజిత్‌పవార్ కొత్త పార్టీ ఆఫీసును ప్రారంభించాలని తలపోస్తే ఆదిలోనే బ్రేకులు పడ్డాయి. సెక్రటేరియట్ సమీపంలో ఎన్సీపీ కొత్త కార్యాలయం ప్రారంభించాలనినిర్ణయించారు. అజిత్‌పవార్ విధేయులు కొత్తరాష్ట్రవాదిభవన్‌కు వెళ్లగానే అక్కడ తాళం వేసి ఉంది. సంబంధిత కార్యాలయం తాళాలు గల్లంతయినట్లు వెల్లడించడంతో అందరూ విస్తుపోయారు. తలుపులకు తాళాలువేసి ఉన్న కార్యాలయం బయటనే కుర్చీలువేసకుని అజిత్ నేతలు కూర్చున్నారు. ఆతర్వాత యువత నాయకులు వచ్చి తాళం పగులగొట్టి లోపలికి ప్రవేశించారు. అయితే లోపలికి వెళ్లాకా అక్కడ కూడా సమస్యే ఎదురయింది. అక్కడ లోపలి గదుల్లో తలుపులు కూడా తెరుచుకోలేదు. కొత్తకార్యాలయంగా ఎంపికచేసిన ఈభవనం అంబాదాస్ దాన్వేకు చెందినది. మహారాష్ట్ర మండలిలో ప్రతిపక్ష నేతగా కొనసాగారు. ఉద్ధవ్‌థాకరేకు విదేయుడుగా కొనసాగారు. అయితే దాన్వేకు మరొక



బంగ్లాను కేటాయించారు. ఎన్సీపీ నేత అప్పాసావంత్ మాట్లాడుతూ దాన్వే వ్యక్తిగత సహాయకుడు బంగ్లావద్దనే పడుకున్నాడని, లోపల అన్ని ఏర్పాట్లుచేసామని, అయితే పిఎ తలుపులకు తాళాలు వేసుకుని వెళ్లిపోయాడని, ఆతడినిపిలిపించామని తెలిపారు. ఆయన మంత్రాలయానికి వెళుతున్నట్లు చెప్పాడని, తమకు తాళాలు అందచేస్తానని చెప్పిటన్లు సావంత్ తెలిపారు.ముంబయి ఎన్సీపి విబాగానికి సావంత్ ఉపాధ్యక్షుడుగా ఉన్నారు. అయితే ఈ ఉదంతం వెనుక కుట్ర ఉన్నట్లు తెలుస్తోందని ఆయన విమర్శలుచేసారు. ఇదిలా ఉంటే తిరుగుబాటు అనంతరం బాబాయ్ అబ్బాయి వర్గాలు రెండూ కూడా పోటాపోటీగా సమావేశాలునిర్వహిస్తే భవిష్యత్తు కార్యాచరణను రూపొందించుకుంటున్నాయి. ఎన్సీపి మిత్రపక్షాలు కాంగ్రెస్, శివసేన ఉద్ధవ్‌బాలాసాహెబ్ థాకరే వర్గం కూడా గడచిన రెండురోజులుగా కొనసాగుతున్న పరిణామాలపై సమావేశాలునిర్వహిస్తున్నాయి. తమదే అసలైన ఎన్సీపీ అని రెండు వర్గాలు పేర్కొంటున్నాయి. అయితే ఎంతమంది ఎమ్మెల్యేలు మద్దతిస్తున్నారనది మాత్రం స్పష్టంచేయడంలేదు. శరద్‌పవార్‌వరకూ చూస్తే రెబెల్స్‌పై క్రమశిక్షణ వేటువేసారు. సీనియర్ నేతలు ప్రఫుల్‌పటేల్ వంటి వారిని తొలగించారు. పవార్ వర్గం సీనియర్‌నేతొకరు ఎనిమిది మంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని స్పీకర్ రాహుల్ నర్వేకర్‌కు లేఖ ఇచ్చారు. అజిత్‌తోపాటు ఎనిమిది మందిపైనా అనర్హత వేటువేయాలని డిమాండ్‌చేసారు. అంతేకాకుండా ఎన్నికల సంఘానికి కూడా పార్టీ లేఖరాసింది. ఎన్సీపీ అధినేతగా శరద్‌పవార్ మాత్రమే కొనసాగుతారని ఆయనే పార్టీని పర్యవేక్షిస్తారని ప్రకటించారు.

# ఉక్రెయిన్‌లో 1.80లక్షల మంది సైనికులను మొహరించిన రష్యా

**మాస్కో, జులై 4:** రష్యా భవిష్యత్తులో ఉక్రెయిన్‌పై యుద్ధాన్ని మరింత తీవ్రం చేసేందుకు యత్నాలు ప్రారంభించింది. దీనిలో భాగంగా లేమన్-కుపియాన్స్క్, బక్ముత్ వద్ద 1,80,000 మంది సైనికులను మోహరించింది. ఈ విషయాన్ని ఉక్రెయిన్ తూర్పు ప్రాంత సైనిక ప్రతినిధి షెర్రీ చెరేవటి వెల్లడించారు.' మా పరిధిలోని తూర్పు సరిహద్దు వద్ద లేమన్-కుపియాన్స్క్ సమీపంలో దాదాపు 1.8 లక్షల మంది సైనికులను రష్యా మోహరించింది' అని ఓ ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. వీటిల్లో గగనతలం నుంచి దాడి చేసే దళాలు, సాయుధ వాహన పటాలాలు, బార్స్ కాంబాట్ ఆర్మీ రిజర్వులు, స్థానిక టెరిటోరియల్ ఆర్మీ సేనలు ఉన్నాయని వివరించారు. ఖైదీలతో ఏర్పాటు చేసిన స్టార్మ్ జెడ్ బలగాలు కూడా వీటితోపాటు



పనిచేస్తున్నట్లు పేర్కొన్నారు. మరోవైపు బక్ముత్ వద్ద దాదాపు 50వేల వరకు బలగాలు ఉన్నాయని షెర్రీ వివరించారు. లేమన్-కుపియాన్స్క్ నగరాలు బక్ముత్‌కు 100 కిలోమీటర్ల దూరంలో ఉన్నాయి. ఉక్రెయిన్ డిప్యూటీ డిఫెన్స్ మినిస్టర్ హన్నా మాలియర్ మాట్లాడుతూ బక్ముత్ వద్ద తరచూ ఇరువైపులా సేనలు ఘర్షణ పడుతున్నాయని పేర్కొన్నారు. పరిస్థితి చాలా వేగంగా మారిపోతోందన్నారు. ఉక్రెయిన్ ల్యాండ్ ఫోర్స్ చీఫ్ ఒలెక్సాండర్ సిరిస్కి మాట్లాడుతూ,' శత్రువులు ఎదురు దాడి కోసం ఇబ్బందికర మార్గాలవైపు బలగాలను తరలిస్తున్నారు. పరిస్థితిని అస్థిర పర్చేందుకు యత్నిస్తున్నారు. ఉక్రెయిన్ రక్షణ దళాల లాజిస్టిక్స్‌ను దెబ్బతీసి నష్టపర్చాలనే యత్నాలు చేస్తున్నారు. బక్ముత్ వైపు నుంచి ఛాసివ్ యార్ వైపు శత్రువుల ముప్పు పొంచి ఉంది' అని వెల్లడించారు. చాసివ్ యార్ బక్ముత్‌కు కేవలం 15 కిలోమీటర్ల దూరంలో ఉంది. మరోవైపు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ మాట్లాడుతూ తమ దేశాన్ని నాటో కూటమిలోకి ఆహ్వానించాలని అమెరికా అధ్యక్షుడు బైడెన్‌ను కోరారు. ఓ ఇంటర్వ్యూలో ఈ మేరకు పిలుపునిచ్చారు.

ఉక్రెయిన్‌కు నాటోలో స్థానం కల్పించడంలో కీలక వ్యక్తి బైడెన్ అని ఆయన వెల్లడించారు. నాటోలో మా భవిష్యత్తుకు బైడెన్ మద్దతు ఇస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. జులై 11, 12 తేదీల్లో నాటో సమావేశాలు లిథువేనియాలో జరగనున్నాయి.

# మహారాష్ట్రలో ఘోర రోడ్డు ప్రమాదం

## 10 మంది మృతి



**ముంబయి, జులై4:** మహారాష్ట్రలోని ధులే జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ముంబైకి 300 కిలోమీటర్ల దూరంలో ఉన్న ధులే జిల్లాలోని పలస్నేర్ గ్రామ సమీపంలో గల ముంబై, ఆగ్రా జాతీయ రహదారిపై ఉదయం 10.45 గంటలకు ఈ ప్రమాదం జరిగిందని పోలీసులు తెలిపారు. ఓ ట్రక్కు బ్రేక్‌లు ఫెయిల్ కావడంతో డ్రైవర్ నియంత్రణ కోల్పోయాడని, దీంతో ఆ ట్రక్కు భీభత్సం సృష్టించిందని తెలిపారు. రెండు మోటార్ సైకిల్స్, ఒక కారు, మరో కంటైనర్‌ను ట్రక్ ఢీకొట్టింది. ఆ తర్వాత జాతీయ రహదారిలోని బస్టాప్ సమీపంలో గల హోటల్‌లోకి దూసుకెళ్లి బోల్తా పడింది. ఈ ఘటనలో 10 మంది మృత్యువాత పడినారని, ఇరవై మందికి పైగా గాయపడ్డారని పోలీసులు తెలిపారు. ఈ ట్రక్కు మధ్యప్రదేశ్ నుండి ధులే వైపు వెళుతోంది. బస్టాప్‌లో బస్సు కోసం వేచి చూస్తున్న కొంతమంది కూడా ఈ ప్రమాద బాధితుల్లో ఉన్నారు. విషయం తెలియగానే పోలీసులు సంఘటనాస్థలికి చేరుకుని, క్షతగాత్రులను శిర్పూర్, ధులేలోని ఆసుపత్రులకు తరలించారు.

# మణిపూర్ కుకీజో ప్రతినిధి ఇంటిని దగ్ధంచేసిన మిలిటెంట్లు

**ఇంపాల్,జులై 4:** మణిపూర్ అల్లర్లలో స్తంభింపచేసిన రెండోనెంబరు జాతీయరహదారిని తిరిగి తెరిపించడంలో కీలకంగా వనయవహరించిన మిలిటెంట్ నేత ఇంటిని అర్థరాత్రి గుర్తుతెలీని వ్యక్తులు దగ్ధంచేసారు. కుకీ నేషనల్ ఆర్గనైజేషన్ ప్రతినిధిగా ఉన్న డాక్టర్ సీలెన్ హావకిప్ ఇంటిని దుండగులు దారుణంగా తగులబెట్టేసారు. కొండప్రాంతజిల్లాచుర్‌చందాపూర్‌లో ఆయన నివసిస్తున్నారు. కెఎన్ఒ కొన్ని ఉగ్రవాదగ్రూపుల కూటమిగా పనిచేస్తోంది. ఈ గ్రూప్ ప్రభుత్వంతో శాంతిస్థాపన ప్రయత్నాలపై ఒప్పందం కూడాచేసుకుంది. ఇంటిని తగులబెట్టిన సమయంలో ఇంట్లో ఎవ్వరూ లేకపోవడం కొంత ప్రాణాపాయం




తప్పింది. అల్లరిమూకలు కాదని ఒక తెగకు చెందిన దుండగులే ఈ దుశ్చర్యకు పాల్పడ్డారని హోకిప్ తెలిపారు. అస్సాం, కేంద్రప్రభుత్వ ప్రతినిధులతో కుకిజో నేతలు మరికొందరు రాజకీయ నాయకులు చర్చలుజరుపుతున్నట్లు తనపేరిట సోషల్‌మీడియాలో వచ్చిన సందేశాలే ఈ దుర్ఘటనకు కారణమని భావిస్తున్నట్లు తెలిపారు. ఎంతమాత్రం తాను లేనని, ఈ చర్చల సమాచారం కూడా తనకు తెలియదని, కేవలం అపోహలతోనే తన ఇంటిని తగులబెట్టారని హోంవ్‌కిప్ తెలిపారు. కుకి పౌరసమాజం సంస్థలు, సంఘాలు, వివిధగ్రూపులు తరచూ రాజకీయ నేతలతో చర్చలుజరుపుతున్నారని, మణిపూర్‌భద్రతకు అవసరమైన సూచనలు సలహాలు ఇస్తున్నారని కుకీజో, మైయిటీ తెగలమధ్య రగులుతున్నరావణకాష్టాన్ని కట్టడిచేసేందుకు కృషిచేస్తున్నట్లు తెలిపారు. కుకీల డిమాండ్లపై ప్రభుత్వానికి పూర్తి అవగాహన ఉన్నదని, ఈ అంశానికి ఒక సాహసనిర్ణయం అవసరమని ఆదిశగా సాగుతుందనే విశ్వాసం వ్యక్తంచేసారు.

# 51మంది ఎమ్మెల్యేలు బిజెపితో కలిసి వెళదామన్నారు

## తిరుగుబాటు అనంతరం కేంద్ర మాజీ మంత్రి ప్రఫుల్‌పటేల్

**ముంబయి,జులై 4:** ఎన్సీపీలోని 53 మంది ఎమ్మెల్యేల్లో 51 మంది ఎమ్మెల్యేలు బిజెపితో చేతులు కలిపి ముందుకుపోదామని పార్టీ చీఫ్ శరద్‌పవార్‌వద్దప్రతిపాదించారని అజిత్‌వర్గం నేత ప్రఫుల్‌పటేల్ వెల్లడించారు. గత ఏడాది ఎంవిఎ ప్రభుత్వం కుప్పకూలిన సంఘటనను పరిగణనలోనికి తీసుకుని బిజెపితోనే వెళదామని సూచించామని అన్నారు. శివసేనతో కలిసి ఎన్సీపి ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయగలిగితే బిజెపితో ఎందుకువెళతామని ఆయన పేర్కొన్నారు. ఎంవిఎ ప్రభుత్వం కుప్పకూలినవెంటనే ఎన్సీపీ బిజెపితో కలిసి వెళదామని పదేపదే చెప్పిందని, ఆతర్వాతనే షిండే వర్గం చీలికతీసుకురావడంతో బిజెపితో కలిసి మహారాష్ట్రలోప్రభుత్వం ఏర్పాటుచేయగలిగిందనిఅ న్నారు. అప్పట్లో విస్తృత స్థాయి చర్చలుజరిగాయని, అయితే ఒకనిర్ణయానికి రాలేకపోయారన్నారు. ఇపుడు స్పష్టమైన పిక్చర్‌తో ఉన్నామని అజిత్‌పవార్, లేదా తాను



సొంతంగా తీసుకున్న నిర్ణయం కాదని, పార్టీలో మెజార్టీ ఎమ్మెల్యేలు తీసుకున్న నిర్ణయం ప్రకారమే షిండేవర్గానికి మద్దతుపలికామని చెప్పారు. అంతేకాకుండా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, శరద్‌పవార్ విదేయుడు జయంత్‌పాటిల్‌కూడా ప్రభుత్వంలో చేరే అంశాన్ని పరిశీలించాలని కోరారని ఆనాడు కేవలం అనిల్‌దేశ్‌ముఖ్, నవాబ్‌మాలిక్‌లు మాత్రమే సమావేశంలో లేరని ప్రఫుల్‌పటేల్ చెప్పారు. ఎన్సీపీ మంత్రులు శరద్‌పవార్‌కు లేఖరాస్తూ పార్టీ అధికారంలో లేకుండా ఉండకూడదని, ప్రభుత్వంలో చేరడం వల్ల వచ్చిన ముప్పు ఏమీ ఉండదని కూడా చెప్పారని ప్రఫుల్‌పటేల్ మీడియాతో మాట్లాడుతూ చెప్పారు. తాను తిరుగుబాటు వర్గంలో చేరడంపై శరద్‌పవార్ షాక్‌కు గురయి ఉంటారని, తనపై ఎలాంటి అభిప్రాయం ఉంచినా తాను ఎదుర్కొనేందుకు సిద్ధమేనని అన్నారు. జయంత్‌పాటిల్ స్పీకర్‌కు లేఖరాసి అనర్హత వేటు వేయాలన్న డిమాండ్‌పై పటేల్ మాట్లాడుతూ పార్టీలో ఇప్పటివరకూ ఎలాంటి అంతర్గత ఎన్నికలు లేవని జయంత్‌పాటిల్ రాష్ట్ర పార్టీ అధ్యక్షుడుగా ఎన్నుకోలేదన్నారు. ఆయన తీసుకున్న నిర్ణయాలు చెల్లుబాటు కావని ఆయన అన్నారు. పార్టీనుంచి తొలగిస్తూ శరద్‌పవార్‌నిర్ణయంపై స్పందించబోనని ఆయన అన్నారు. కేంద్ర కేబినెట్‌లో చేరుతున్నట్లు వచ్చినప్రచారం కూడా వాస్తవం కాదని, ఇప్పటివరకూ ఎలాంటి నిర్ణయాలు లేవన్నారు. ఇప్పటికిప్పుడుచూస్తే మేం బిజెపితోనే కలిసి ఉన్నామని అన్నారు.

# షారూక్‌ఖాన్‌కు అమెరికాలో శస్త్రచికిత్స



**న్యూఢిల్లీ, జులై 4:** బాలివుడ్ బాద్‌షా షారూక్‌ఖాన్‌కు శస్త్రచికిత్స జరిగింది. లాస్ ఏంజెల్స్ పర్యటనలో ఉన్న షారూక్ అక్కడే ప్రమాదానికి లోనుకావడంతో ఆయన్ను హడావిడిగా ఆసుపత్రికి తరలించారు. లాస్‌ఏంజెల్స్‌లోనే ఒక చిత్రం షూటింగ్‌లో ఆయన పాల్గొంటున్నారు. శస్త్రచికిత్స అమెరికాలోనే పూర్తిచేసారు. వెనువెంటనే భారత్‌కు వచ్చిన షారూక్‌ఇంటివద్దనే విశ్రాంతి తీసుకుంటున్నట్లు ఆయన కుటుంబీకులు తెలిపారు. ఎస్సార్కెగా పరిచయం అయిన షారూక్ లాస్‌ఏంజెల్స్‌లో ఒక ప్రాజెక్టుషూటింగ్‌లో ఉండగానే జరిగిన ప్రమాదంలో ఆయన ముక్కుకు బలంగా దెబ్బతగిలింది. రక్తం ధారగా వస్తుండటంతో వెంటనే ఆసుపత్రికి తరలించారు. ఆందోళన వద్దని కింగ్‌ఖాన్ స్వల్ప సర్జరీతో పూర్తిగా నయం అవుతుందని వైద్యులు షారూక్ టీమ్‌కు తెలిపారు. శస్త్ర చికిత్స తర్వాత ముక్కుకు బ్యాండేజితో షారూక్ కనిపించారు. ఈ ఏడాది షారూక్‌ఖాన్ పఠాన్‌తో భారీ హిట్‌కొట్టారు. వచ్చే చిత్రం అట్లీ దర్శకత్వంలో జవాన్ నయనతార, విజయ్‌సేతుపతి వంటి సీనియర్ నటులతో రూపొందుతోంది. రాజ్‌కుమార్ హిరానీ దుంకిచిత్రంలో తాప్సీ పన్నుతో నటిస్తున్నారు. ఈ చిత్రాలన్నీ ఈ ఏడాదే విడుదలకు సిద్ధం అవుతున్నాయి. నాలుగేళ్లుగా చిత్రాలకు బ్రేక్ ఇచ్చిన తర్వాత 2023లో మళ్లీ రంగంలోకి దిగారు. పఠాన్‌తో ఆయన సూపర్‌డూపర్ హిట్‌కొట్టారు. దీపికపదుకోణె, జాన్‌అబ్రహామ్ వంటి ఉద్దండ నటులు ఈ చిత్రంలో నటించారు. చిత్రనిర్మాతగా కూడా షారూక్ బిజీగా ఉన్నారు. కొన్ని చిత్రాల్లో గెస్ట్ అపియరెన్స్‌తో కూడా వస్తున్నారు. తాజాగా ఆయన డార్లింగ్స్ చిత్రాన్ని ఆలియాభట్‌తోకలిసి నిర్మించారు.

నటుడు నిర్మాతగా కూడా విజయవంతం అయిన షారూక్ కోల్‌కత్తా నైట్‌రైడర్స్ ఐపిఎల్ క్రికెట్‌టీమ్‌కు సహాయజమానిగా కూడా ఉన్నారు. అంతేకాకుండా తనకుమారుడు ఆర్యన్‌ఖాన్ లగ్జరీ దుస్తుల బ్రాండ్‌కు ప్రచారకర్తగా కూడా వ్యవహరించారు.

# మహిళల బ్యూటీ సెలూన్లపై నిషేధం
## కొత్త ఆంక్షలు విధించిన తాలిబన్లు

**కాబుల్, జులై 4:** అఫ్ఘనిస్థాన్‌లో మహిళలపై అణచివేతలు కొనసాగుతూనే ఉన్నాయి. తాజాగా మహిళల హక్కులను కాలరాస్తూ కొత్త నిబంధనలను తాలిబన్ ప్రభుత్వం ప్రవేశపెట్టింది. కాబుల్‌లోని మహిళల బ్యూటీ సెలూన్‌లపై నిషేధం విధించింది. ఇక నుంచి మహిళలు బ్యూటీ సెలూన్లు నడపకూడదని తాలిబన్ మంత్రి మహ్మద్ అకిఫ్ మహాజర్ ప్రకటించారు. ఈ మేరకు కాబుల్ మున్సిపాలిటీకి ఆదేశాలు జారీచేశారు. దీనిపై మేకప్ ఆర్టిస్టులు ఆందోళన చెందుతున్నారు.' దేశంలో చాలా వరకు మగవారికి ఉద్యోగాలు లేవు. కుటుంబ పోషణ భారంగా మారడంతో మహిళలు బయటకు రావాల్సి వస్తోంది. ఇప్పుడు సెలూన్లపై నిషేధం విధిస్తే మేం ఏమి చేయాలి'? అని మేకప్ ఆర్టిస్టు రైహాన్ ముబారిజ్ ప్రశ్నించారు.' ఇంట్లో ఉన్న మగవారు పనిచేయడానికి బయటకు వెళ్లడం లేదు. ఈ కొత్త ఆంక్షలను ప్రవేశపెట్టి మేమంతా చనిపోవాలని ప్రభుత్వం కోరుకుంటోంది' అని మరొక మహిళ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలు దేశాన్ని నాశనం చేసేవిధంగా ఉండకూడదని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేశారు.

# ఎలక్షన్ డ్యూటీ సిబ్బంది ఎన్నికల్లో పోటీ
## పశ్చిమ బెంగాల్‌లో విద్యా వలంటీర్ల ఎత్తుగడ

**కోల్‌కతా, జులై4:** ఓ వైపు కుటుంబ సభ్యుల పెళ్లి. అదే సమయంలో పంజాయతీ ఎన్నికలుజరగనుండడంతో విద్యా వాలంటీర్లు మాస్టర్ ప్లాన్ వేశారు. ఎన్నికల విధుల్లో పాల్గొనడం తప్పనిసరయ్యేలా ఉందని, దానిని తప్పించుకోవాలని కొత్త ఎత్తు వేశారు. ఎలక్షన్ డ్యూటీని తప్పించుకునేందుకు అదే ఎన్నికల్లో నిలబడ్డారు. దీంతో అధికారులు వారిని ఎన్నికల విధులకు దూరం పెట్టారు. తమకు కావాల్సింది కూడా అదే కావడంతో వారంతా హ్యాపీగా ఫీలయ్యారు. పశ్చిమబెంగాల్‌లో జరిందీ విచిత్రం. పశ్చిమబెంగాల్‌లో ఈ నెల 8న పంచాయతీ ఎన్నికలు జరగనున్నాయి. ఎన్నికల విధుల్లో వాలంటీర్లు పాల్గొనడం తప్పనిసరి. ఈ మేరకు అధికారులు డ్యూటీ చార్ట్ సిద్ధం చేస్తున్నారు. అయితే అలిపురద్వార్ జిల్లా జటేశ్వర్ గ్రామంలో ఎన్నికల రోజే పలువురి ఇళ్లల్లో వివాహాలు జరగనున్నాయి. గ్రామంలోని ఏడుగురు విద్యా వాలంటీర్లు తమ ఇంట్లో జరిగే పెళ్లి వేడుకల్లో పాల్గొనేందుకు ఎన్నికల డ్యూటీ తప్పించుకోవాలని ప్లానేశారు. ఏ కారణం చెప్పినా సెలవు ఇచ్చే పరిస్థితి ఉండదని భావించి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో నిలబడ్డారు. స్వతంత్ర్య అభ్యర్థులుగా రూ.500 డిపాజిట్ కట్టి నామినేషన్ వేశారు. ఎన్నికలబరిలో ఉండటం వల్ల అధికారులు వారిని ఎలక్షన్ విధులకు దూరంపెట్టారు.

# పంచాయతీ ఎన్నికలకు ముందే శాంతిభద్రతలు కట్టుదిట్టం
## బెంగాల్ డిజిపి మనోజ్ మాలవీయ

**కోల్‌కత్తా, జులై 4:** స్థానిక ఎన్నికలకు ముందుగానే బెంగాల్‌లో చెలరేగిన అల్లర్లలో ఇప్పటివకూ 14 మంది చనిపోయారు. ఈనెల 8వ తేదీ జరగనున్న పంచాయతీ ఎన్నికలకు సంబంధించి గ్రామాల్లో కక్షలు కార్పణ్యాలు చెలరేగుగుతున్నాయి. బెంగాల్ డిజిపి మనోజ్‌మాలవీయ మాత్రం ఇవన్నీ చెదురుమదురు సంఘటనలుగానే కొట్టిపారేసారు. బిజెపి కార్యకర్త బంకిమ్ హాన్‌దా పూరీలియా ప్రాంతంలోని రోడ్డుపక్క పడి ఉండగా రికవరీచేసారు. దీనితో ఇప్పటివరకూ 14 మంది చనిపోయినట్లు తేలింది. అక్కడక్కడా ఘర్షణలు జరిగాయని, వాటిని ఎప్పటికప్పుడు కట్టడిచేస్తున్నట్లు డిజిపి వెల్లడించారు. రెండుచోట్ల



హింసాత్మక సంఘటనలకు దిగారని, పోలీసులు రంగప్రవేశంతో మొత్తం సద్దుమణి గిందన్నారు. మార్గదర్శకాలప్రకారమే మేం పనిచేస్తున్నామని, బెంగాల్‌లో హింస ప్రస్తుతం కట్టడి అయిందని అన్నారు. అంతకుముందుజరిగిన ఎన్నికల్లో మరిన్ని హింసాత్మక సంఘ టనలు చోటుచేసుకున్నాయని, ఎన్నికలు పూర్తయిన తర్వాత మొత్తం గణాంకాలు అంది స్తానని డిజిపి వెల్లడించారు. డిజిపి వ్యాఖ్యలపై రాజకీయ దుమారం రేగింది. బిజెపి ప్రతినిధి సామిక్ భట్టాచార్య మాట్లాడుతూ ఇలాంటి వ్యాఖ్యలు ఆమోదయోగ్యం కాదని అన్నారు. ఎంతోమంది చనిపోయిన తర్వాత కూడా డిజిపి ఇలా మాట్లాడటం సరికాదన్నారు.

# జెనిన్ బ్రిగేడ్స్ లక్ష్యంగా ఇజ్రాయెల్ అతిపెద్ద సైనిక చర్య!



**జెరూసలెం, జులై4:** వెస్ట్‌బ్యాంక్‌లోని ఉగ్రవాద స్థావరాలపై ఇజ్రాయెల్ దళాలు గత 20 ఏళ్లలో ఎన్నడూ లేనంత తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డాయి. ముఖ్యంగా అతిపెద్ద శరణార్థుల శిబిరమైన జెనిన్‌లో తనిఖీలు చేపట్టాయి. దీంతో చాలా మంది శరణార్థులు భయాందోళనలకు గురై క్యాంపును వీడి వెళ్లిపోతున్నారు. దాదాపు 3,000 మంది ఇప్పటికే వెళ్లిపోయినట్లు ది పాలస్తీనియన్ రెడ్ క్రిసెంట్ ఎమర్జెన్సీ సర్వీస్ గ్రూప్ వెల్లడించింది. ఈ విషయాన్ని జెనిన్ డిప్యూటీ గవర్నర్ అబు అల రూబ్ కూడా ధృవీకరించారు. వీరందరిని నగరంలోని పాఠశాలలు, ఇతర షెల్టర్లలో తలదాచుకునేలా ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. ఈ శిబిరంలో మొత్తం 18,000 మంది పాలస్తీనా శరణార్థులు ఉండేవారు. ఇటీవలి కాలంలో ఈ ప్రదేశం నుంచి ఇజ్రాయెల్‌పై చాలా దాడులు జరిగినట్లు ఆరోపణలున్నాయి. దీంతో ఐడిఎఫ్ దళాలు భారీ ఆపరేషన్ చేపట్టాయి. ఈ ప్రదేశంపై క్షేత్రస్థాయిలో పాలస్తీనా అధికార యంత్రాంగానికి కూడా పట్టులేదని పరిశీలకులు వెల్లడిస్తున్నారు. గత 20 ఏళ్లలో ఎన్నడూ లేనట్లుగా దాదాపు 1,000 మంది ఐడిఎఫ్ బలగాలు సైనిక చర్యలో పాల్గొన్నాయి. డ్రోన్ల దాడులతో ఈ ఆపరేషన్ మొదలుపెట్టింది. ఇది రాత్రి కూడా కొనసాగింది. దాంతో 9 మంది మృతి చెందగా 20 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఐడిఎఫ్‌బలగాలు మిలిటెంట్ల ఆయుధాగారాలు, పేలుడు పదార్థాల ల్యాబ్‌లుగా అనుమానిస్తున్న ప్రదేశాల్లో తనిఖీలు చేశారు. వెస్ట్‌బ్యాంక్ కొత్త మిలిటెంట్ గ్రూప్‌లపై ఇజ్రాయెల్ దాడులనుతీవ్రం చేయడంతో దాదాపు ఏడాది నుంచి పాలస్తీనా మిలిటెంట్లకు జెనిన్ క్యాంప్ వేదికగా మారింది. ఈ మిలిటెంట్లు మొత్తం జెనిన్ బ్రిగేడ్స్ పేరిట గ్రూపులుగా ఏర్పడ్డారు. దీనిలో పిఐజె, ఫతా, హమాస్ గ్రూప్ సభ్యులు కూడా ఉన్నారు. స్థానిక యువకులను కూడా దీనిలోకి తీసుకున్నారు. పాలస్తీనా దాడులకు గాజాతో పాటు జెనిన్‌కూడా కేంద్రంగా మారింది. తాజాగా ఇజ్రాయెల్ దాడుల్లో ఓ ఆయుధాగారం, పేలుడు పదార్థాల గోదాం ధ్వంసనమైనట్లు ఐడిఎఫ్ పేర్కొంది. దీంతోపాటు ఓ రాకెట్ లాంఛర్‌ను కూడా ఆ దళాలు ఇక్కడ జీస్ చేశాయి. జెనిన్ ఇజ్రాయెల్ వాసులపై దాదాపు 50 సార్లు కాల్పులు జరిగాయని వెల్లడించారు. ఈ ఆపరేషన్‌కు ముందే జోర్డాన్, పాలస్తీనియన్ అథారిటీకి సమాచారం అందించామన్నారు. ఈ ఆపరేషన్‌లో ఓ ఇజ్రాయెల్ సైనికుడు గాయపడినట్లు తెలిపారు. మరోవైపు ఇజ్రాయెల్‌పై అందుబాటులో ఉన్న వనరులతో దాడులు చేయాలని మిలిటెంట్ సంస్థ హమాస్ పిలుపునిచ్చింది. మరోవైపు జెనిన్‌లో హింసను ఆపేందుకు తమ వంతు బాధ్యతలు నిర్వహిస్తామని పాలస్తీనియన్ ఇస్లామిక్ జిహాద్ సంస్థ పేర్కొంది. జెనిన్‌లో ఘటనలకు ప్రతీకారంగా టెల్‌అవీవ్‌లో ఓ పాలస్తీనా యువకుడు ఇజ్రాయెల్ వాసిని కత్తితో పొడిచాడు. ప్రతీకారం కోసమే ఈ దాడి చేసినట్లు అతడు చెప్పాడు.

# గాడి తప్పుతున్న పాలన
# జవాబుదారి లేని అధికారులు


శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తులు

## భక్తుల బాధలను పట్టించుకునే దిక్కులేదు

**శ్రీకాళహస్తి,జూలై 4 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అంచనాలకుమించి భక్తులు కదలి తరంగాల్లా కదలి వస్తున్నారు.అయితే ఇక్కడకు వచ్చిన భక్తులను పట్టించుకునే దిక్కులేకుండా తిప్పలు పడుతున్నారు. సాదారణంగా ముఖ్యమైన, సెలవు దినాల్లో భక్తులు సునామిలా వస్తున్నారు.కానీ జవాబుదారి తనం లేని అధికారులతో భక్తులు సతమతమౌతున్నారు.సోమవారం గురుపౌర్ణమి. సాధారణంగానే సోమవారం శివయ్యకు ప్రీతిపాత్రమైన రోజు కాబట్టి భక్తుల తాకిడి అధికంగా ఉంటుంది. అలాంటిది గురుపౌర్ణమి సందర్భంగా సునామిలా హాజరయ్యారు. అయితే ప్రభుత్వ ఆదేశాలంటూ ఇఓ, డెప్యూటీ ఇఓలు విజయవాడకు సారె తీసుకొని వెళ్ళారు. దాంతో శ్రీకాళహస్తీశ్వరాలయంలో పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది. ఓ భక్తురాలు సృహతప్పి క్యూలైన్లో పడింది. దాంతో వచ్చిన భక్తుల పరిస్థితి అస్తవ్యస్తంగా మారింది.ఇక్కడ ఒకే ఒక అధికారి ఇక్కడ పర్యవేక్షణకు ఉండగా ఆయన ప్రోటోకాల్‌తో సతమతమయ్యారు.ఇక దళారుల పరిస్థితి చోటు చేసుకుంది.ఎంత దారుణమంటే గేట్ తాళాలు లేక సుమారు 15 నిముషాలు' నైవేద్యం' తీసుకెళ్ళటం ఆలస్యం అయ్యిందంటే,గేటు బీగాలు ఎవరి వద్ద ఉన్నాయో దిక్కుతోచని స్థితి ఏర్పడింది.ఈ పరిస్థితి ఇక్కడ పరిపాలనా పరిస్థితిని అద్దం పడుతుంది.దాంతో సోమవారం ఆలయానికి వచ్చిన భక్తులు ఇంతటి దారుణమా? అని విస్తుపోయారు.ఒక్కడే ఉంటూ ఎవ్వరిని అంతరాలయ దర్శనాలకు కూడా అనుమతించకుండా పని చేస్తే మంగళవారం ఆ అధికారికి సంజాయిషి నోటీసులు జారి చేయటం గమనిస్తే అధికారులు తమ తప్పిదాలను మరొకరి మీద నెట్టడం అలవాటు అయ్యిందని చెప్పవచ్చు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో రోజు రోజుకు దళారుల రాజ్యం పెచ్చుపెరిగి పోతుంది.ఈ నేపధ్యంలో ఆలయంలో సెక్యూరిటిగా పని చేసి నిలిచిపోయిన ఓ సెక్యూరిటి ఓ పాతిక మందిని దొడ్డి దారిన తీసుకెళ్ళటానికి ప్రయత్నించి గేటు వద్ద ఉన్న హోంగార్డుతో గొడవ పడుతుండగా అక్కడే మఫ్టీలో ఉన్న అర్బన్ సిఐ అంజూ యాదవ్ శివాలెత్తారు. గొడవకు దిగిన మాజీ సెక్యూరిటిని మందలించారు.ఎడా పెడా వాయించారు.తాఖీదు ఇచ్చారు.ఇక్కడ దదళారుల ఇష్టా రాజ్యంగా మారింది.ఇక్కడ ఎవరు సెక్యూరిటో ఎవరు? దళారులో అంతుపట్టని పరిస్థితి చోటుచేసుకుంది. శ్రీకాళహస్తీశ్వరాలయంలో సోమవారం రద్దీ సాధారణంగానే ఎక్కువగా ఉంటుంది.అలాంటిది సోమవారం గురుపౌర్ణమి కాబట్టి ఇంకా ఎక్కువ రద్దీ ఉంటుందని తెలిసి కూడా ఇఓ, డెప్యూటీ ఇవోలు ప్రభుత్వ ఆదేశాలంటూ విజయవాడ కనకదుర్గమ్మ గుడికి సారె అందించేందుకు వెళ్ళారు. దాంతో శ్రీకాళహస్తీశ్వరాలయంలో దిక్కు దివాణం లేని సామ్రాజ్యంగా మారింది.ఒకవేళ అధికారులు తప్పని సరిగా వెళ్ళాల్సి వస్తే ఎవరికో ఒకరికి బాధ్యతలు అప్పగించి పోవాలి.కానీ ఎందుకో అలా జరగలేదు. కనీసం క్యూలైన్లను పర్యవేక్షించేందుకు చాలినంతమంది సిబ్బంది కూడా లేకపోవటంతో పరిస్థితి అగమ్యగోచరంగా మారింది.ఆలయంలో రాహుకేతుదోష నివారణ పూజల్లో ఆదాయాలు లెక్కపెట్టుకుంటారు తప్ప భక్తుల బాధలను గురించి పాలకులు కానీ అధికారులు కానీ పట్టించుకోవటం లేదంటే శ్రీకాళహస్తీశ్వరాలయం ఎంతగా వ్యాపార కేంద్రంగా మారిందో అర్థమౌతుంది. ఇప్పటికైనా అధికారుల తీరు మారాలి! పాలకులు భక్తులు ఎదుర్కొంటున్న బాధలను పరిగణలోకి తీసుకోవాలి. దళారులకు సిఫార్సులు చేసే విధానాలకు వారిని ఆదుకొనుటకు చేసే ప్రయత్నాలు పక్కన పెట్టకుంటే ప్రమాదం పొంచి ఉందనే వాస్తవాన్ని గ్రహించాలి.



# ఎసిబి వలలో విద్యుత్‌శాఖ సబ్‌ఇంజనీర్

## రైతు నుంచి రూ.60వేలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డ వైనం

**వినుకొండ (పల్నాడు జిల్లా), జులై4,ప్రభాతవార్త:** రైతు నుంచి రూ. 60వేలు లంచం తీసుకుంటున్న విద్యుత్ శాఖ సబ్ ఇంజనీర్ బాణావత్ రామాంజనేయులు నాయక్‌ను ఏసీబీ అధికారులు అరెస్ట్ చేశారు. ఏసీబీ అధికారులు తెలిపిన వివరాల మేరకు అందుగుల కొత్తపాలెం గ్రామానికి చెందిన రైతు ఏ. కోటేశ్వరరావు తన పొలానికి విద్యుత్ కనెక్షన్, ట్రాన్స్‌ఫార్మర్ కావాలని విద్యుత్ శాఖకు దరఖాస్తు చేసుకున్నారు. ఇందుకుగాను సబ్ ఇంజనీర్ బాణావత్ రామాంజనేయులునాయక్ రూ.80వేలు లంచంగా ఇవ్వాలని ముందుగా రూ. 60వేలు, కనెక్షన్ ఇచ్చిన అనంతరం రూ. 20వేలు ఇవ్వాలని రైతును డిమాండ్ చేశాడు. దీంతో రైతు ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. మంగళవారం ఉదయం చీకటీగలపాలెం విద్యుత్ సబ్‌స్టేషన్‌లో రైతు నుంచి లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. కార్యక్రమంలో ఏసీబీ అడిషనల్ ఎస్పీ మహేంద్ర ముత్తే, ఏసీబీ డిఎస్పీలు ప్రతాప్, సత్యానందం, ఇన్స్‌పెక్టర్స్ రవిబాబు, నాగరాజు, లక్ష్మారెడ్డి, మన్మధరావు, అంజిబాబు, సురేష్, సబ్ ఇన్స్‌పెక్టర్ మూర్తి పాల్గొన్నారు.

# సిఎం అమూల్ బేబీ అవతారం

## కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలు వద్దన్నా వైఎస్సార్సీ ప్రభుత్వానికి ముద్దు

### టిడిపి సీనియర్ నేత సంగం చైర్మన్ ధూళిపాళ్ల నరేంద్ర

**అమరావతి, జూలై 4, ప్రభాతవార్త ప్రతినిధి:** నాలుగేళ్ల నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరించిన సిఎం జగన్ ఎన్నికలు సమీపిస్తున్న వేళకొత్తనాటకానికి తెరతీశారని తెదేపా సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్ ఆరోపించారు.మంగళవారం నరేంద్ర మీడియాతో మాట్లాడారు. చిత్తూరు జిల్లాలో అమూల్ డెయిరీకి శంకుస్థాపన చేసిన సిఎం, చిత్తూరు డెయిరీని ఉద్ధరించినట్టు మాట్లాడటం ఆయనలోని పచ్చిమోసకారీ ఆలోచనలకు నిదర్శనమని అన్నారు. రాష్ట్రంలోని సహకార డెయిరీలు, పాడిరైతులను



నిలువునా ముంచేలా అమూల్ సంస్థకు మేలుచేసేలా సిఎం నిర్ణయాలు తీసుకుంటున్నారని అన్నారు.. చిత్తూరు డెయిరీ మూతపడటానికి కారణం ముమ్మాటికీ వైఎస్‌రాజశేఖరరెడ్డి, జగన్‌రెడ్డి కారణమన్నారు. 2004లో రాజశేఖరరెడ్డి సిఎం అయ్యాక చిత్తూరు డెయిరీని ఎందుకు తెరిపించలేదని అన్నారు.. కాంగ్రెస్ ప్రభుత్వం 2004 నుంచి 2014 వరకు అధికారంలో ఉండికూడా చిత్తూరు డెయిరీని ఎందుకు తెరిపించలేదని ప్రశ్నించారు..చిత్తూరు డెయిరీ తెరిస్తే తమకు, తమవాళ్లకు చెందిన పాలడెయిరీల మనుగడ దెబ్బతింటుందనే రాజశేఖరరెడ్డి, ఇతర కాంగ్రెస్ సిఎంలు ఆ పనిచేయలేదన్నారు. వారిబాటలోనే ఇపుడు జగన్‌రెడ్డి నడుస్తున్నారని ఆరోపించారు. అమూల్ డెయిరీ ఉత్తరాది రాష్ట్రాల్లో కొనసాగుతోంది తప్ప, దక్షిణాది రాష్ట్రాల్లో దాని కార్యకలాపాలు లేవని అన్నారు. గతంలో తమిళనాడులో ఒక డెయిరీని ప్రారంభించి కూడా మూసేశారని తెలిపారు అలాంటి డెయిరీని జగన్‌రెడ్డి రాష్ట్రంలో ప్రోత్సహించటానికి కారణం తనపై ఉన్న అవినీతి కేసులు , కమీషన్ల కోసమే స్వయానా కేంద్ర హోంమంత్రి అమిత్‌షా కర్ణాటకలని నందిని డెయిరీని అమూల్‌తో కలిసి పిచేయాలని పిలుపునిస్తే,, అ రాష్ట్ర ప్రజలు తీవ్రంగా ప్రతిఘటించారని అన్నారు. కర్ణాటక రాష్ట్రంఓలని నందిని బ్రాండ్ ఆ రాష్ట్ర వాసుల ఆత్మగౌరవానికి ప్రతీక అన్నారు. అలాగే తమిళనాడు సిఎం స్టాలిన్ కేంద్రహోం మంత్రి అమిత్‌షాకు లేఖ రాశారని, కురియన్ మహనీయుడు ఆశయాలు, ఆలోచనలకు భిన్నంగా అమూల్ సంస్థ కార్యకలాపాలు సాగస్తోందన్నారు.. కర్ణాటక, తమిళనాడు సిఎంలు అమూల్ సంస్థ మాకొద్దు అంటే ఎపి సిఎం జగన్‌రెడ్డి మాత్రం ఆ సంస్థ కోసం ప్రజల సొమ్ముని అప్పనంగా దోచిపెడుతున్నారని నరేంద్ర విమర్శించారు. ఆ సొమ్ముతో రాష్ట్రంలోని సహకార డెయిరీలను ఆదుకోవాలనే ఆలోచన ఎందుకు చేయరు? రాష్ట్రంలోని పాడిపరిశ్రమలను, పాడిరైతులను ముంచేసేలా వందలకోట్లు విలువైన ఆస్తులను అమూల్ సంస్థకు ధారాదత్తం చేస్తున్నారని, వేలకోట్ల ప్రజల సొమ్ముని అమూల్‌కు దోచిపెడుతున్నారని దుయ్యబట్టారు. రూ.1000 కోట్లు ఎన్‌సిడిసి నుంచి అప్పుతెచ్చి , ఎన్‌ఆర్‌ఈజీఎస్ కింద వందల కోట్లతో భవనాలు నిర్మించి, బల్క్ కూలర్ల కోసం కోట్లు ఖర్చుపెట్టి మరీ అమూల్ కోసం పాకులాడుతున్నారని అన్నారు. ఎక్కడ నుంచో వచ్చిన అమూల్ సంస్థకు దోచిపెట్టేబదులు ఆ సొమ్ముతో రాష్ట్రంలోని పాడిపరిశ్రమలను, పాడిరైతులను ఆదుకునేందుకు సిఎం ఎందకు పనిచేయటం లేదన్నారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా లక్షమంది మహిళాసభ్యులతో ఏర్పడిన శ్రీజ డెయిరీ తిరుపతిలో ఉందని, శ్రీజ డెయిరీ వెయ్యికోట్ల టర్నోవర్ సాధించిందని అన్నారు. చిత్తూరు డెయిరీ ఆస్తుల్ని అమూల్‌కు కట్టబెట్టిన జగన్‌రెడ్డికి శ్రీజ డెయిరీ నష్టాలు కన్పించలేదా? అని ప్రశ్నించారు..

అదే శ్రీజ డెయిరీకి చిత్తూరు డెయిరీ ఆస్తుల్ని ఇచ్చి, ప్రభుత్వ ప్రోత్సాహం అందించి ఉంటే, గొప్పపనితీరు సాధించేదని అన్నారు. హెరిటేజ్ పాడిరైతుల్ని దోచుకుంటోంది అని అబద్ధాలు చెబుతున్న జగన్‌రెడ్డికి శివశక్తి డెయిరీ దోపిడీ కన్పించటం లేదా అని అన్నారు. మంత్రి పెద్దిరెడ్డికి చెందిన శివశక్తి డెయిరీ కార్యకలాపాలు సాగించే ప్రాంతంలో జగన్‌రెడ్డి అమూల్‌కు ఎందుకు గేట్లు ఎత్తలేదని అన్నారు. నేషనల్ ప్రాజెక్ట ఫర్ డెయిరీ డెవలప్‌మెంట్ ప్రాజెక్టు కింద కేంద్ర ప్రభుత్వం ఇచ్చే సొమ్మును కూడ సిఎం అమూల్‌కు ధారాదత్తం చేయటంలోని ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు.



# స్వాతంత్ర్యోద్యమ చరిత్రలో అల్లూరి సీతారామరాజు అమరత్వం అజరామరం

**(విశాఖ క్రైమ్-ప్రభాతవార్త)** చరిత్రలో అల్లూరి సీతారామరాజు అమరత్వం అజరామరమని విశాఖ నగర పోలీసు కమిషనర్ డా.సియం త్రివిక్రమవర్మ అన్నారు. అల్లూరి సీతారామరాజు జయంతిని పురస్కరించుకుని మంగళవారం నగర పోలీస్ కమిషనర్ కార్యాలయం ఆవరణలో అల్లూరి చిత్రపటానికి ఆయన పుష్పమాల వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యంకోసం, స్వయం పాలనకోసం తన ప్రాణాలను పణంగా పెట్టి బ్రిటిష్‌పాలకులతో పోరాడిన అల్లూరి సీతారామరాజు త్యాగం గొప్పదని అన్నారు. భారతస్వాంతత్ర్య చరిత్రలో అల్లూరి సీతారామరాజు ఒక మహోజ్వలశక్తి అని కొనియాడారు. ప్రజల తరుపున పోరాడి వారిని చైతన్యపరిచి, స్వాతంత్ర్యపోరాటం వైపునడిపించి, భారతదేశం స్వాతంత్ర సిద్ధికి కృషిచేసిన వారిలో అల్లూరి ఒకరని ఉద్ఘాటించారు. అల్లూరి సీతారామరాజు ధైర్యసాహసాలు, ప్రాణత్యాగం ఎందరో భారతీయులను ఉత్తేజపరచి, వారిలో జాతీతాభావాన్ని, దేశభక్తిని పురిగొల్పాయన్నారు. ఈ కార్యక్రమంలో సిపితో పాటు నగర పోలీసు ఉన్నతాధికారులు, కమిషనరేట్ సిబ్బంది, అర్మ్‌డ్ రిజర్వు అధికారులు, సిబ్బంది పాల్గొని మన్యంవీరుడు, విప్లపోరాటయోధుడు అల్లూరి సీతారామరాజుకు ఘన నివాళులర్పించారు.

# అల్లూరిని ఆదర్శంగా తీసుకొని దేశభక్తి పెంచుకోవాలి : విజయబాబు

## వర్సిటీలో అల్లూరి విగ్రహం ఏర్పాటు : విసి


ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవిని సన్మానిస్తున్న విసి ప్రొఫెసర్ రాజశేఖర్

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, జూలై 4, ప్రభాతవార్త :** సా వ్తతంత్ర్య సంగ్రామంలో అలుపెరగని పోరాటం చేసిన మన్యం దొర అల్లూరి సీతారామరాజును ఆదర్శంగా తీసుకొని దేశభకి_ని పెంపొందించుకోవాలని రాష్ట్ర అధికార భాష సంఘం అధ్యక్షులు విజయబాబు అన్నారు.ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో జరిగిన అల్లూరి సీతారామరాజు 127వ జయంతి ఉత్సవాల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు.అలూ_రి సీతారామరాజు సేవలను కొనియాడారు.ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య డాక్టర పి.రాజశేఖర్ ఉపకులపతిగా బాధ్యతలు స్వీకరించిన నాటినుండి నిరంతరం విద్యా విషయక అభివృద్ధి కార్యక్రమాలను అద్భుతంగా నిర్వహిస్తున్నారని,ఇటువంటి దక్షులైన వారి పర్యవేక్షణలో విశ్వవిద్యాలయ మరింత అభివృద్ధి చెందుతుందని ప్రశ్నించారు.మరో విశిష్ట అతిథి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి మాటా_డుతూ దేశం కోసం ప్రాణాలర్పించిన వీర దేశభకు_డు అల్లూరి సీతారామరాజుని స్పూర్తిగా తీసుకొని విద్యార్థులు,నేటి యువత దేశభక్తితో,సామాజిక బాధ్యతతో మెలగాలని పిలుపునిచ్చారు.ముఖ్యఅతిధి ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య డాక్టర్ పి.రాజశేఖర్ మాట్లాడుతూ తన బాల్యం నుండి తాను అభిమానంచే పోరాట యోధుల్లో అల్లూరి సీతారామరాజు తనకెంతో ఇష్టడని,త్వరలో వారి విగ్రహాన్ని విశ్వవిద్యాలయ ప్రాంగణంలో ఏర్పాటుచేయనున్నట్లు ప్రకటించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎడిటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వివిఆర్ కృష్ణంరాజు,విశ్వవిద్యాలయ రెక్టార్, కార్యక్రమ సభాధ్యక్షులు ఆచార్య పి.వరప్రసాద్ మూర్తి,సమైక్య భారతి సమన్వయకర్త పి.కన్నయ్య,ఆంధ్ర విశ్వకళా పరిషత్ విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఎంతగానో అలరించాయి.

# పిల్లల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి

## - అంగన్‌వాడీ కేంద్రాలకు సరఫరా చేసే గుడ్లలో నాణ్యతలేదు
## - మెనూ సక్రమంగా అమలు అయ్యే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలి
### - రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ విజయప్రతాప్‌రెడ్డి


కస్తూర్బిపాఠశాలలో భోజనం తనిఖీ చేస్తున్న ప్రతాప్‌రెడ్డి

**య ర్రగొండపాలెం, జూలై 4, ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం పిల్లల భవిష్యత్తు, ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి అమలు చేస్తున్న మెనూ సక్రమంగా అమలు అయ్యే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు అందించే భోజనాల మెనూ పట్ల కక్కుర్తి పడకుండా చూడాల్సిన బాధ్యత తమ అందరిపై ఉందని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ విజయ ప్రతాప్‌రెడ్డి అన్నారు. య ర్రగొండపాలెం నియోజకవర్గంలో మంగళవారం ఆయన సుడిగాలి పర్యటన చేశారు. మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికారులు సంక్షేమ హాస్టళ్లు, పాఠశాలల్లో జరిగే మధ్యాహ్న భోజనాలను తనిఖీ చేయాలని, ఈ సందర్భంగా ఎవరూ ఎటువంటి విషయంలో రాజీపడకుండా పిల్లలకు తగు మెనూ అందేవిధంగా చూడాలన్నారు. అనంతరం జరిగిన మండల రేషన్ షాపుడీలర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కంది పప్పు, పంచదార, అధిక ధరలకు అమ్ముతున్నారని, దీనివలన తమతో పాటు ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందన్నారు. పేదలకు అందించే రేషన్ సక్రమంగా సరఫరాచేయాలని, లేకుంటే కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. సమావేశం అనంతరం పట్టణంలోని గూడెంను ఆయన పరిశీలించి డీలర్లకు సక్రమమైన తూకంతో రేషన్ సరఫరా చేయాలని సూచించారు. స్థానిక గిరిజన గురుకుల పాఠశాలను తనిఖీ చేసిన ఆయన విద్యార్థులు చేసిన ఫిర్యాదుపై వార్డెన్ లక్ష్మయ్యపై మండిపడ్డారు. విద్యార్థులకు సక్రమంగా మెనూ అమలు చేయడంలేదని తాను వస్తున్నానని తెలిసి రెండురోజుల నుంచి ప్రభుత్వం నిర్దేశించిన మెనూ అమలు చేయడంలేదని, ఏమిటని ఆయన వార్డెన్‌ను ప్రశ్నించారు. తరగతి గదులను విద్యార్థులతో శుభ్రం చేయించడం సరైన పద్ధతి కాదని దీనిపై చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ముందుగా కేజీబీవీ పాఠశాలను తనిఖీ చేసిన ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు.

# షణ్ముఖునికి షోడశాభిషేకాలు

**శ్రీకాళహస్తి,జూలై 4 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో అధ్యాత్మిక చింతన వెల్లి విరుస్తుంది. మంగళవారం శ్రీకాళహస్తీశ్వ రాలయంలోని చెంగల్వరాయస్వామి ఆలయం రంగుల గోపురం పక్కనే ఉన్న సుబ్రమణ్యం స్వామి ఆలయం,



పట్టణంలోని సుబ్రమణ్యం స్వామి ఆలయాలు భక్తులతో కిట కిట లాడుతున్నాయి.ఈ నేపధ్యంలో మంగళవారం శ్రీకాళహస్తి పట్టణంలోని తేరువీధిలో వెలసిన షణ్ముఖ స్వామి ఆలయం అలాగే శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న కుమారస్వామి కొండపై వెలసిన సుబ్రమణ్యం స్వామి ఆలయం,శ్రీకాళహస్తీశ్వరాలయంలో రంగుల గోపురం పక్కన వెలసిన స్వామి,ఆలయంలోని చెంగల్వరాయస్వామి ఆలయంలో విశేషాభిషేకాలు నిర్వహించారు. ముఖ్యంగా తేరువీధిలో వెలసిన 'షణ్ముఖ స్వామి' ఆలయంలో స్వామికి షోడషాభిషేకాలు నిర్వహించారు. వందలాది లీటర్ల పాలు, పెరుగు,తేనే,విభూది,గంధం, కుంకుమ, పసుపు,సకల సుగంధ ద్రవ్యాలతో పూజలు అభిషేకాలు నిర్వహించారు.చూపరులను ఇట్టు ఆకట్టుకునే రీతిలో అర్చకులు ప్రసాద్,మురళిలు తీర్చి దిద్దుతున్నారు. శ్రీకాళహస్తి పట్టణంలోనూ, ఆలయంలో పలు సుబ్రమణ్యం స్వామి ఆలయాలున్నాయి. అయితే తేరువీధిలో ఆలయప్రధానార్చకులు స్వర్గీయ బాబు గురుకుల్స్‌కు చెందిన ఆలయం షణ్ముఖ స్వామి ఆలయం. ఇక్కడ సుబ్రమణ్యం స్వామి ఆరుముఖాలతో వెలసి దర్శనమిస్తున్నారు.ఈ ఆలయం పట్టణ నడిబొడ్డులో ఉండటంతో ఇక్కడకు పట్టణ నలు మూలల నుంచి భక్తులు తండోపతండాలుగా కదలి వస్తున్నారు. భక్తులు ప్రతి ఒక్కరు పాలను, పెరుగును అందిస్తున్నారు. వాటితో అభిషేకాలు నిర్వహిస్తున్నారు.ఇక ఇక్కడ స్వాములు నిర్వహిస్తున్న అలంకారాలు ఇట్టే ఆకట్టుకుంటున్నాయి.ఇక భక్తులు వచ్చిన వారికి దాన ధర్మాలు చేస్తున్నారు. ఇక్కడ వెలసిన వినాయకుడు మహిమాన్వితుడని చెబుతారు. ఉదయం సూర్యోదయం నుంచి రాత్రి 9గంటల వరకు ఈ ఆలయంలో విశేష పూజలు, అలంకారాలు నిర్వహిస్తున్నారు.కాగా ఆలయంలోని రంగుల గోపురం పక్కనే వల్లిదేవసేన సమేత సుబ్రమణ్యం వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్నారు.

ముఖ్యంగా ఇక్కడి ఆలయాల్లో కణితలు వచ్చిన వారు స్వామికి బెల్లం ముద్దలను నైవేద్యంగా పెట్టి పట్టణ నడిబొడ్డులోని నారద పుష్కరణిలో వేస్తున్నారు. కొన్ని వారాలకు వారికి నయం అవుతుందనే నమ్మకం ఉంది.



# నగరి కోర్టుకు హాజరైన నటి జీవిత

**నగరి, జూలై 4 ప్రభాతవార్త:** ప్రముఖ నటి, దర్శకురాలు జీవిత రాజశేఖర్ మంగళవారం నగరి కోర్టుకు హాజరయ్యారు. గరుడవేగ చిత్ర నిర్మాణానికి గాను జరిగిన ఆర్థిక లావాదేవీల్లో నటి జీవిత అందించిన చెక్కులు బౌన్స్ అయిందంటూ నగరి నియోజకవర్గం విజయపురం మండలం, మహారాజపురంలోని సాయిశక్తి ఇంజనీరింగ్ కళాశాల యజమాని కోటీశ్వరరాజు భార్య హేమరాజు నగరి కోర్టులో కేసు వేసిన సంగతి విధితమే. ఈ కేసు 19 నెలలకుపైగా నగరి కోర్టులో నడుస్తోంది. ఇందులో భాగంగా కేసు మంగళవారం కోర్టులో హియరింగ్‌కు రాగా నటి జీవిత రాజశేఖర్ కోర్టుకు ప్రత్యక్షంగా హాజరయ్యారు. ఫైనాన్సియర్ హేమరాజు తరపున విచారించాల్సిన సాక్ష్యాలను విచారించారు. దీంతో ఆమె తరపు న్యాయవాదులు తమ తరపు వాదనను ముగించారు. తాను ఎలాంటి అప్పు తీసుకోలేదంటున్న నటి జీవిత రాజశేఖర్ తరపు సాక్ష్యాలను విచారించాల్సి ఉంది. కేసును జూనియర్ సివిల్ మెజిస్ట్రేట్ విష్ణువర్మ ఈ నెల 19వ తేదీకి వాయిదా వేశారు.

# తెలుగు రాష్ట్రాల్లోని మరో మూడు రైల్వే డివిజన్లలో ముమ్మరంగా కారిడార్ పనులు

**గుంతకల్లు రైల్వే, జులై 4 ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాలోని దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలోగల హైదరాబాద్, సికింద్రాబాద్, గుంతకల్లు డివిజన్‌లలో మౌలిక సదుపాయాలు నిర్వహణ కల్పన, రోలింగ్ కారిడార్ బ్లాక్ కార్యక్రమంలో భాగంగా రైల్వే శాఖ ఈ నెల 09 వరకు యుద్ధ ప్రాతిపదికన చేపట్టిన కారణంగా ఈ డివిజన్ల మీదుగా వివిధ ప్రాంతాల మధ్య రాకపోకలు సాగించే అనేక రైళ్లను రద్దు చేయడంతోపాటు మరికొన్ని రైళ్లను పాక్షికంగా రద్దు చేసింది. వీటితోపాటు ఉభయ తెలుగు రాష్ట్రాలలోని వివిధ ప్రాంతాల నుంచి జంటనగరాలకు విచ్చేసే ప్రజలకు జంటనగరాల్లో ఎంతో ఉపయోగకరంగా ఉండే ఎంఎంటిఎస్ రైలు సర్వీసులను కూడా రద్దు చేశారు. ఖాజీపేట-డోర్నకల్-ఖాజీపేటల మధ్య తిరిగే నెంబర్ 07753/54 ప్రత్యేక పాసింజర్ రైలు సర్వీసుతోపాటు డోర్నకల్-విజయవాడ-డోర్నకల్‌ల మధ్య తిరిగే నెంబర్ 07755/56 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైళ్లను, భద్రాచలం-విజయవాడ-భద్రాచలంల మధ్య తిరిగే నెంబర్ 07278/07979 ప్రత్యేక పాసింజర్ రైళ్లను, సికింద్రాబాద్-వికారాబాద్-కాచిగూడల మధ్య తిరిగే నెంబర్ 07591/92 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైళ్లను, సికింద్రాబాద్-వరంగల్లు-హైదరాబాద్‌ల మధ్య తిరిగే నెంబర్ 07462/63 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌లను, సిర్పూర్ టౌన్-కరీంనగర్‌ల మధ్య తిరిగే నెంబర్ 07766 ప్రత్యేక ఎక్ స్ప్రెస్‌ను ఈ నెల 09 వరకు అలాగే కరీంనగర్-సిర్పూర్ టౌన్‌ల మధ్య తిరిగే నెంబర్ 07765 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 04 నుంచి 10 వరకు, కరీంనగర్ నుంచి నిజామాబాద్ వెళ్లే నెంబర్ 07894 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను, నిజామాబాద్ నుంచి కరీం నగర్ వెళ్లే నెంబర్ 07893 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 04 నుంచి 10 వరకు, ఖాజీపేట-సిర్పూరు టౌన్‌ల మధ్య తిరిగే నెంబర్ 17003 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను, బల్హార్షా-ఖాజీపేటల మధ్య తిరిగే నెంబర్ 17004 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను, భద్రాచలం-బల్హార్షాల మధ్య తిరిగే నెంబర్ 17033, సిర్పూర్ టౌన్-భద్రాచలంల మధ్య తిరిగే నెంబర్ 17034, ఖాజీపేట-బల్హార్షాల మధ్య తిరిగే నెంబర్ 17035 ప్రత్యేక రైలు సర్వీసులను ఈ నెల 09 వరకు, బల్హార్షా-ఖాజీపేటల మధ్య జరిగే నెంబర్ 17036 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 04 నుంచి 10 వరకు రద్దు చేశారు. కాచిగూడ-నిజామాబాద్‌ల మధ్య తిరిగే నెంబర్ 07596, నిజామాబాద్- కాచిగూడల మధ్య తిరిగే నెంబర్ 07593, నిజామాబాద్-నాందేడ్‌ల మధ్య తిరిగే నెంబర్ 07853 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఈ నెల 09 వరకు, నాందేడ్-నిజామాబాద్‌ల మ ధ్య తిరిగే నెంబర్07854 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 08 వరకు రద్దు చేశారు. లింగంపల్లి-హైదరాబాద్‌ల మధ్య తిరిగే నెంబర్ 47129, 47132, 47133, 47135, 47136, ఎంఎంటిఎస్ సర్వీసులను ఈ నెల 09 వరకు రద్దు చేశారు. వీటితోపాటు, హైదరాబాద్-లింగంపల్లిల మధ్య తిరిగే నెంబర్ 47105, 4708, 47109, 47110, 47112 ఎంఎంటిఎస్ సర్వీసులను ఈ నెల 09 వరకు రద్దు చేశారు. ఉందానగర్-లింగంపల్లిల మధ్య తిరిగే నెంబర్ 47165, 47211, 47214, 47517 ఎంఎంటిఎస్ సర్వీసులను రద్దు చేశారు. లింగంపల్లి-ఉందానగర్‌ల మధ్య తిరిగే నెంబర్ 47178, 47212, 47181 ఎంఎంటిఎస్ సర్వీసులను, లింగంపల్లి-ఫలక్‌నుమాల మధ్య తిరిగే నెంబర్ 47189, 47179, రామచంద్రాపురం-ఫలక్‌నుమాల మధ్య తిరిగే నెంబర్ 47177, అలాగే ఫలక్ నుమా-లింగంపల్లిల మధ్య తిరిగే నెంబర్ 47158, 47156 ఎంఎంటిఎస్ సర్వీసులను ఈ నెల 09 వరకు రద్దు చేశారు. నంద్యాల-కర్నూలు-గుంతకల్లులో మధ్య తిరిగే నెంబర్ 07498/92 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైళ్లను డోన్-కర్నూలు-డోన్‌ల మధ్య ఈ నెల 06వరకు పాక్షికంగా రద్దు చేశారు. కాచిగూడ-మహబూబ్‌నగర్-కాచిగూడల మధ్య తిరిగే నెంబర్ 07583/84 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఈ నెల 09 వరకు ఉందానగర్-మహబూబ్‌నగర్-ఉందానగర్‌లో మధ్య పాక్షికంగా రద్దు చేయగా, డోన్డ్ నుంచి నిజామాబాద్ వెళ్లే నెంబర్ 11409 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 08 వరకు ముద్ఖేడ్-నిజామాబాద్‌ల మధ్య పాక్షికంగా, నిజామాబాద్ నుంచి పండార్ పూర్ వెళ్లే నెంబర్ 01413 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 09 వరకు నిజామాబాద్-ముద్ఖేడ్‌ల మధ్య పాక్షికంగా రద్దు చేశారు. గుంతకల్లు నుంచి బోధన్ వెళ్లే నెంబర్ 07671 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలును ఈ నెల 05, 06, 09 తేదీల్లో బయల్దేరే నిర్ణీత సమయం కంటే రెండు గంటల ఆలస్యంగా బయల్దేరుతుంది. గుంతకల్లు డివిజన్ పరిధిలో.. తిరుపతి-కాట్పాడి- తిరుపతిల మధ్య తిరిగే నెంబర్ 07581/077660 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఈ నెల 09 వరకు రద్దు చేశారు.

విల్లుపురం-తిరుపతి- విల్లుపురంల మధ్య తిరిగే నెంబర్ 16854/53 ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఈ నెల 09 వరకు కాట్పాడి-తిరుపతి-కాట్పాడిల మధ్య, చెన్నై నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 06727 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 06, 07 తేదీల్లోను, తిరుపతి నుంచి ఆర్కోణం వెళ్లే నెంబర్ 06754 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను రేణిగుంట-తిరుపతి-రేణిగుంటల మధ్య పాక్షికంగా రద్దు చేసినట్లు తెలిపారు.

# సీనియర్ ప్యాకేజి స్టార్ హరిరామ జోగయ్య

## పెన్ను కూడా పట్టుకోలేని అతనికి లేఖాస్త్రాలు ఎందుకు?

### తీవ్రంగా స్పందించిన మంత్రి అమర్నాథ్



**విశాఖపట్నం, జూలై 4, ప్రభాతవార్త** పెన్ను పట్టుకునే శక్తి లేదు.. సరిగా మాట్లాడలేడు.. కానీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మీద లేఖాస్త్రాలు సంధించడానికి సిద్ధమవుతుంటాడు.. అతడే సీనియర్ ప్యాకేజి స్టార్ హరిరామ జోగయ్య అని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని విమర్శిస్తూ హరిరామ జోగయ్యకు వయసు మళ్ళింది. నలుగురికి చెప్పాల్సిన వయసులో జగన్మోహన్ రెడ్డిని విమర్శిస్తూ చిల్లర భాషతో ఆయన రాసిన లేఖ తీవ్ర అభ్యంతరకరంగా ఉందని అన్నారు. ఎవరో రాసిన స్క్రిప్ట్ మీద డబ్బులు తీసుకుని జోగయ్య సంతకం పెట్టినట్టుగా భావిస్తున్నామని ఆయన అన్నారు. ఎల్లో మీడియా, చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌ను మెప్పించడానికి రాసినట్టు ఉందని ఆయన విమర్శించారు. హరిరామ జోగయ్య పబ్లిసిటీ కోసమే అశ్లీల భాషలో లేఖ రాశారని, దీనికి పవన్ కళ్యాణ్‌ను మెప్పించడానికి రాసినట్టు ఉందని ఆయన విమర్శించారు. హరిరామ జోగయ్య పబ్లిసిటీ కోసమే అశ్లీల భాషలో లేఖ రాశారని, దీనికి పవన్ కళ్యాణ్ సమాధానం చెప్పాలని అమర్నాథ్ డిమాండ్ చేశారు. ప్రజారాజ్యం పార్టీలో చేరి ఆ పార్టీని ముంచేసి బయటకు వచ్చిన తర్వాత చిరంజీవి మీద తప్పుడు విమర్శలు చేసిన జోగయ్య నమ్మకద్రోహి అని ఇలాంటి వ్యక్తి భూమికి భారమని అమర్నాథ్ అన్నారు.

# స్వాతంత్ర్య సంగ్రామంలో ప్రత్యేక అధ్యాయం అల్లూరి

## మాజీ మంత్రి ముత్తంశెట్టి



**విశాఖపట్నం, జూలై 4, ప్రభాతవార్త:** అచంచలమైన ఆత్మవిశ్వాసం, గుండెల నిండా దేశభక్తి, స్వాతంత్ర్య పోరాటంలో ధైర్యసాహసాలు, నేటి యువతకు స్ఫూర్తిదాయకమైన మార్గదర్శి అల్లూరి సీతారామరాజు అంటూ ఆయనపై ఉన్న భక్తిని కొనియాడిన అవంతి: అల్లూరి సీతారామరాజు 125వ జయంతి సందర్భంగా విశాఖ జిల్లా కలెక్టర్ మల్లిఖార్జునరావు ముఖ్యఅతిధిగా ఆయన స్వగ్రామం అయిన పద్మనాభం మండలం పాండ్రంగి గ్రామంలో మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా అవంతి జ్యోతి ప్రజ్వలన చేసి అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేసి సుమాంజలి ఘటించి విప్లవ వీరుడు అల్లూరిజోహార్ అంటు నినాదాలతో హోరెత్తించారు. అనంతరం అవంతి శ్రీనివాసరావు, కలెక్టర్ మల్లిఖార్జునరావు కేక్ కటింగ్‌చేసి ఆ మహనీయుని అభిమానులకు జయంతి శుభాకాంక్షలు తెలిపారు. జయంతి వేడుకలను ఉద్దేశించి ఎమ్మెల్యే అవంతి మాట్లాడుతూ సమరానికిరూపం ఇస్తే, విప్లవానికి ఆయేవు పోస్తే, మూర్తీభవించిన త్యాగానికి మూర్తిమత్వం వస్తే ఆయనే మన్యం ప్రజల ఆరాధ్యదైవం అల్లూరి సీతారామరాజు అని, దోపిడీలను అన్యాయాలను అరికట్టాలంటే తిరగబడటమే శరణ్యమని స్ఫూర్తిని రగిలించినవిప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు, దేశచరిత్రలో లిఃతంగా లిఃంచబడిన అంతటి పోరాట యోధుడు మన ప్రాంతంలో జన్మించడం ఇది మనందరి అదృష్టం. అల్లూరి అంటే భారత స్వాతంత్ర్య చరిత్రలో ఒక మహోజ్వల శక్తి,ఆయన జరిపిన సాయుధ పోరాటంస్వాతంత్ర్య ఉద్యమలో ఒక ప్రతే ్యక అధ్యాయం సాయుధ పోరాటం ద్వారానే స్వతంత్ర్య వస్తుందని నమ్మి,దాని కోసం తన ప్రాణాలను అర్పించిన యోధుడు అల్లూరి సీతారామరాజు. సీతారామరాజు మొదట్లో సైమ్యుడుగా ఉంటు నైతికస్థాయి, ఆధ్యాతి ్మకత శక్తులను పొందేందుకు వివిధ ఆధ్యాత్మిక విభాగాలు అభ్యసించి బ్రిటీస్ మన్యం ప్రజల స్వేఛ్చను హరింపచేసి ఎనో ్న చిత్రహింసలకు గురిచేస్తుంటే తాళలేక బ్రిటీస్ పాలనపై అసంతృప్తి పెరిగి ఆదివాసుల, ఇతర సమ్మేళన దళిలను సమీకరించి వారిలో విప్లవ జ్వాలను రగిలించి గొరిల్లా పోరాటాలు చేసేవారు అతని వీరోచిత సాహసకృత్యాలను స్థానిక ప్రజలు అతికి మన్యం వీరుడు అనే బిరుదును ఇవ్వడం జరిగిందని, అన్ని కలిగియున్నా సాధారణ అటవీ జీవితం గడిపిన గొప్ప నాయుడు అల్లూరి అని, అంతటివీరుడు మన తెలుగు వాడు కావడం అందులో పుట్టిన నియోజకవర్గంకే శాసనసభ్యుడిగా పాలన అందించడం నాకుచాలా గర్వకారణంగా ఉందని, నాడు ఆయన అందించిన స్ఫూర్తి నేటి తరం వరకు ఎంతోమందికి స్ఫూర్తిదాయకంగా నిలిచిందని, భారతీయులలో స్వాతంత్ర్య కాంక్షకు స్ఫూర్తి నిచ్చిన దేశభక్తుడి దేశానికి అందించిన సేవలను, వీర పోరాటాలను స్మరించుకుని ఈరోజు ఆయనను స్మరించుకోవడం నాకెంతో ఆనందంగా ఉందన్నారు. ఎందుకంటే ఆయన దేశానికి భక్తుడైతే నేను ఆయనకు భక్తుడను అని మాట్లాడారు. నియోజకవర్గంలో ఉన్న పలు సమస్యలతో పాటు బర్లపేట రైతుల సమస్యలు కూడా కలెక్టర్ దృష్టిలో అవంతి శ్రీనివాసరావు పెట్టడం జరిగింది. కలెక్టర్ మల్లిఖార్జునరావు మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు దేశానికి ఎనలేని సేవలు అందించారని, మనమంతా ఆయన గ్రామాన్ని అభివృద్ధి చేసి డ్రైనేజి, సిసిరోడ్డు వ్యవస్థ నిర్మాణాలు చేపట్టడంతో పాటు నెలరోజుల్లో పాండ్రంగి ప్రజలు చాలాకా వాంఛ అయిన నగకదారి బ్రిడ్జిని కూడా అవంతి శ్రీనివాసరావు చొరవతో త్వరలో పనులు ప్రారంభించి అది పూర్తిచేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార ్యక్రమంలో విశాఖ జిల్లాకలెక్టర్ మల్లికార్జునరావు ప్రభుత్వ అధికారులు భీమిలి నియోజకవర్గంలో వైసిపి శ్రేణులు అల్లూరి సీతారామరాజు అభిమానులు ప్రజలు పాల్గొన్నారు.

# పోలంపల్లి మైనర్ బాలిక మరణంపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

## - ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణమాదిగ డిమాండ్

**జగ్గయ్యపేట, జూలై 4, ప్రభాతవార్త :** షెడ్యూల్డ్ కులానికి చెందిన ఒక మైనర్ బాలికను పాశవికంగా హత్యచేసి ప్రమాదవశాత్తు బావిలోపడి మృతి చెందినట్లు కట్టుకథలు అల్లారని, బాలిక మృత దేహానికి రీపోస్టుమార్టమ్ నిర్వహించి సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించకుంటే తీవ్రపరిణామాలను ఎదుర్కోన వలసి వస్తుందని ఎంఆర్‌పిఎస్, మహాజన సోషలిస్ట్ పార్టీ వ్యవస్థాపకులు మంద కృష్ణమాదిగ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో మంగళవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత మే 7వ తేదీన వత్సవాయి మండలం పోలంపల్లి గ్రామంలో ఒక మైనర్ బాలిక మృతదేహం బావిలో తేలిందన్నారు. గత నెల 16వ తేదీన గ్రామ ప్రజలతో, బాధిత బాలిక కుటుంబ సభ్యులతో చర్చించి బాలిక మరణం అసహజంగా జరిగిందని గుర్తించి కేసును తదనుగుణంగా దర్యాప్తు చెయ్యాలని పోలీసులను కోరినట్లు చెప్పారు. ఇరవై రోజులవుతున్నా కేసు పురోగతి లేకపోవటం వలన తాను ఈరోజు వచ్చినట్లు తెలిపారు. బాలిక మరణ కారకులను పోలీసులు కాపాడే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. రీపోస్టుమార్టమ్ జరిపించి, సిట్టింగ్ జడ్జితో విచారణ చేయిస్తే వాస్తవాలు వెలుగులోకి వస్తాయని, బాధిత బాలిక కుటుంబానికి న్యాయం జరుగుతుందని అన్నారు. ఈవిధంగా అధికారులు స్పందించని పక్షంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఈనెల 16వ తేదీన జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు, వత్సవాయి పోలీస్‌స్టేషన్ ముట్టడి కార్యక్రమాలను చేపడతామని పోలీసుశాఖను హెచ్చరించారు. కాగా కార్యక్రమంలో ఎన్‌టిఆర్ జిల్లా ఎంఎల్‌సీ కన్వీనర్ కోట డానియేల్‌మాదిగ, జిల్లా ఎంఆర్‌పిఎస్ కన్వీనర్ యంగ్రాతి కోటేశ్వరరావుమాదిగ, జిల్లా కో-కన్వీనర్‌మంద పిచ్చయ్యమాదిగ, జగ్గయ్యపేట నియోజకవర్గ ఎంఎస్‌పి కన్వీనర్ మాతంగి దావీదు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు అన్నెపాక కాంతారావు, మాదిగ టిఎన్‌టియుసి రాష్ట్ర కార్యదర్శి ఎం సురేష్, జగ్గయ్యపేట నియోజకవర్గ కో-కన్వీనర్ జిల్లేపల్లి రమాకాంత్ మాదిగ, తాళ్ళ రవిమాదిగ, శ్రీనివాసరావుమాదిగ, ఎంగ్రాతి రోశయ్య మాదిగ, పోలంపల్లి గ్రామవాసులు పాల్గొన్నారు.



# నోట్ల మార్పిడితో ఘరానా మోసం!

## ఛేదించిన పోలీస్ యంత్రాంగం

**సీతానగరం, జూలై 4, (ప్రభాతవార్త) :** రాజానగరం నియోజకవర్గ పరిధిలో కొంతమూరు కేంద్రంగా ఘరానా మోసం వెలుగు చూసింది. పోలీస్ శాఖ అప్రమత్తతతో నిందితులను చాకచక్యంగా పటు ్టకోగలిగారు. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించాలనే అత్యాశ అసలుకే ఎసరు పెట్టి ్టంది. దీనికి సంబంధించిన వివరాల ప్రకారం.. 2వేల రూపాయల నోట్ల రద్దు అవకాశంగా తీసుకున్న నిందితులు రూ.50 లక్షల రూపాయలు, రూ.500 రూపాయల నోట్లు ఇస్తే రూ.60 లక్షల రూపాయలు, రూ.2వేల రూపాయలు నోట్లు ఇస్తామని నమ్మ బలికారు. దీంతో అత్యాశకు పోయి కోనసీమ జిల్లాకు చెందిన మాజేటి లక్ష్మీ నారాయణ వీరి ఉచ్చులో చిక్కుకుని రూ.50లక్షల రూపాయలను తీసుకుని కొంతమూరు సమీపంలో మార్పిడి వ్యవహారానికి తెర లేపారు. అప్పటికే పక్కా ప్రణాళికతో ఉన్న నిందితులు డబ్బులు మార్చే క్రమంలో నకిలీ పోలీసు వాహనంలో హల్చల్ సృష్టి ్టంచి నిందితులు బాధితుడు వద ్దనుంచి రూ.50లక్షలు తీసుకుని అక్కడి నుంచి పరారయ్యారు. బాధితుడు పోలీసులను ఆశ్రయించగా డీఎస్పీ కె.వెంకటేశ్వరరావు ఆధ్వ ర్యంలో చాకచక్యంగా వ్యవహరించి విశాఖపట్నం శ్రీకాకుళం జిల్లాలకు చెందిన విజయ్, పోతుల శంకర్రావు ఇద ్దరు నిందితులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.42లక్షల రూపాయలు నకిలీ పోలీస్ స్టి ్టక్కరు ్ల ఉన్న వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. సిఐ కాశీ విశ్వనాథం, ఎస్సై సుధాకర్ తదితరులు విలేఖరుల సమావేశంలో పాల్గొన్నారు.

# వ్యవస్థలను నిర్వీర్యం చేసిన ప్రభుత్వం: చంద్రబాబు

## అద్దంకి, పెనుగొండ ఘటనలపై బాబు ట్వీట్

**అమరావతి, జూలై 4, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం వ్యవస్థలను నిర్వీర్యం చేస్తోందని తెదేపా అధ్యక్షుడు చంద్రబాబునాయుడు విమర్శించారు. ఈ మేరకు మంగళవారం రాత్రి ఆయన ట్వీట్ చేశారు.. అద్దంకిలో వైకాపా నేతల వేధింపులపై ఫిర్యాదు చేసినా చర్యలు లేవని పోలీసు స్టేషన్ ఎదుటే వెంకాయమ్మ అనే మహిళ ఆత్మహత్యాయత్నంకు పాల్పడిందని అన్నారు. అదేవిధంగా 20 రోజులుగా కుమార్తె ఆచూకీ లభించకపోవటంతో పోలీసుల నిర్లక్ష్య వైఖరిపై ఆవేదనతో పెనుగొండలో హుస్సేన్ అనే వ్యక్తి రోడ్డెక్కాడని పేర్కొన్నారు. ఈ రెండు ఘటనలు రాష్ట్రంలో సర్వనాశనం అయిన వ్యవస్థలకు కళ్లముందు కన్పిస్తున్న ఉదాహరణలుగా బాబు పేర్కొన్నారు. బాధల్లో ఉన్న బడుగుల సమస్యలపై స్పందించని ఈ వ్యవస్థ ఎందుకు? అంటూ..వీటిని ఇలా నిర్వీర్యం చేసిన ప్రభుత్వం ఎందుకని ఆయన ప్రశ్నించారు.



# మాదక ద్రవ్యాలకు అడ్డాగా రాష్ట్రం

## దొంగ కేసులు పెట్టిన అధికారులను జైలుకు పంపుతా

## కార్యకర్తలను గుండెల్లో పెట్టుకుని కాపాడుతా - బహిరంగసభలో లోకేష్

**నెల్లూరు జూలై 4, ప్రభాతవార్త-వైద్యం:** మాదక ద్రవ్యాలకు అడ్డాగా ఏపీ మారిపోయిందని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ధ్వజమెత్తారు. యువగళం పాదయాత్రలో భాగంగా మంగళవారం నారా లోకేష్ శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా కేంద్రంలో వీఆర్‌సీ సెంటర్‌లో బహిరంగసభ నిర్వహించారు. బహిరంగసభలో ఆయన మాట్లాడుతూ ఎత్తిన జెండా దించకుండా జనం జనం ప్రభంజనంలా నెల్లూరు నగరం అదిరిపోయిందని నారా లోకేష్ అన్నారు. రంగనాయకులు ఆలయం, బారాషాహిద్ దర్గా ఉన్న పుణ్యభూమి నెల్లూరని కొనియాడారు. యువగళం మనగళం ప్రజాబలమన్నారు. జనవరి 27న మీ లోకేష్ పాదయాత్ర ప్రారంభించానని నెల్లూరు నుండే మార్పు మొదలు అవుతుందని యాత్ర ప్రారంభించన నాడే చెప్పానన్నారు. 2024లో వైసీపీ జెండా పీకి పక్కన పడేసే పరిస్థితి ఈ రాష్ట్రంలో రాబోతోందని ఆయన జోస్యం చెప్పారు. యువగళం జగన్‌కి భయాన్ని పరిచయం చేసిందన్నారు. చంద్రబాబు హయాంలో ఆంధ్రప్రదేశ్ ఉద్యోగాలకు అడ్డాగా ఉండేదన్నారు. సైకో జగన్ సీఎం అవడంతోనే బడి, గుడిలో గంజాయి రాష్ట్ర క్యాపిటల్‌గా చేశాడని లోకేష్ మండిపడ్డారు. అందుకే జగన్‌కు మరో ముద్దు పేరు గంజాయి బ్రోగా నామకరణం చేశామన్నారు. వివేకాని చంపిందెవరని సభకి వచ్చిన జనాలను లోకేష్ ప్రశ్నించడంతో ఒక్కసారిగా ఆవేశంతో జగన్ అని సభాప్రాంగణం అంతా దద్దరిల్లింది. బాబాయిని చంపింది అబ్బాయి, పిన్ని తాళిబొట్టును తెంపింది అవినాష్‌రెడ్డన్నారు. ఎన్నికలకు ముందు వివేకా హత్య జరిగితే అది నారాసుర రక్తచరిత్ర అన్నారని, అది ఇప్పుడు జగనాసుర రక్తచరిత్రగా నిజాలు వెలికిలోకి వచ్చాయన్నారు. హత్యపై చార్జిషీటు సీబిఐ వేసిందని, ఆ చార్జిషీటులో నిందితుడు 8 అవినాష్‌రెడ్డన్నారు. హత్య చేయడంలో కీలకపాత్ర పోషించింది అవినాష్‌రెడ్డి అని సీబిఐ విచారణలో తేలిందని ఆయన పేర్కొన్నారు. రేపోమాపో సీబిఐ ఏ9ని పెడుతున్నారని ఆయన పేరే సైకో జగనన్నారు. సీబిఐ వేసిన చార్జిషీటులో సైకో జగన్ హస్తం ఉందని, ఆ దిశగా విచారణ చేయాలన్నారు. వెయ్యి రూపాయలు విలువైన వాటర్‌బాటిల్ నీరు తాగుతాడని జగన్‌కు డబ్బు అంటేనే ప్రేమని, బెంగుళూరు, హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నంలో కూడా ప్యాలెస్‌లు నిర్మించుకున్నాడని వెల్లడించారు. జగన్ నాలుగేళ్ళుగా రాష్ట్రంలో రాజారెడ్డి రాజ్యాంగాన్ని తీసుకొచ్చి ప్రజలను ఇబ్బంది పెడుతున్నాడని మండిపడ్డాడు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అంటే ఏమిటో చూపించాలన్నారు. జగన్‌ది పోలీసు బలం అయితే తనది ప్రజాబలమని అన్నారు. కరెంటు చార్జీలు 7సార్లు, ఆర్టీసీ చార్జీలు మూరుసార్లు పెంచి సామాన్యులను అధికభారాన్ని మోపుతున్నాడని లోకేష్ ఆవేదన వ్యక్తంచేశాడు. నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెంచేశాడని, రేపో ఎల్లుండో వాలంటీరు గొట్టాలు పట్టుకని ఇంటికి వచ్చి ఊదమంటాడని, పీల్చే గాలిపైన కూడా పన్ను వేస్తాడన్నారు. దేశచరిత్రలో 100 సంక్షేమ పథకాలను కట్ చేసిన ఘనుడు జగనేనన్నారు. జగన్ ఎన్నికల ముందు సంపూర్ణ మద్యపాన నిషేధిస్తానని, 45 ఏళ్ళు నిండిన మహిళలకు పించను ఇస్తానని మాట తప్పాడన్నారు. అమ్మఒడిని రద్దు చేశాడన్నారు. మహిళల కష్టాలను తీర్చేందుకు మహాశక్తి ప్రకటించామని, అందులో ఆడబిడ్డ నిధి 18 ఏళ్ళ నుండి 59 ఏళ్ళ వారి కోసం ప్రతినెల రూ.1500లు టీడీపీ అధికారంలోకి వస్తానే అమలు చేస్తామని ఇలాంటి అనేక సంక్షేమ పథకాలను అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ తరహాలో బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టాన్ని తీసుకొస్తానన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తానే తిరిగి 27 సంక్షేమ పథకాలను పునరుద్ధరిస్తామన్నారు. అనిల్ నగరానికి చేసింది ఏమిటి, ఆయన పీకింది ఏమిటని తెలపాలని లోకేష్ సవాల్ చేశాడు. వీఆర్సీ సెంటర్‌కి నగరాభివృద్ధిపై చర్చకు సిద్ధమాని సిల్లీ బచ్చా రారా అంటూ పదేపదే సవాల్ చేశాడు. ఈ సిల్లీ అనిల్ సబ్జెక్టులో ఆఫ్‌నాలెడ్జని, అవినీతిలో ఫుల్ నాలెడ్జితో సుమారు వెయ్యి కోట్లు దోచుకున్నాడని ఆయన ఆరోపించారు. దొంతాలి, నాయుడుపేట, ఇనమడుగు, ఇస్కాన్‌సిటీ, అల్లీపురం, సదరుపాలెం, బృందావనం, దామర్లమడుగు, గూడూరు చెన్నూరులలో భూములను సైతం దోచుకోవడమే కాకుండా కరోనా సమయంలో కూడా ఆసుపత్రిని లీజుకి తీసుకుని దోచుకునింది నువ్వు కాదా నిల్ అనిల్ అని లోకేష్ ప్రశ్నించాడు. రూరల్ నియోజకవర్గంలో ప్రజలకు అన్యాయం జగరడం వల్లే టీడీపీలోకి శ్రీధర్‌రెడ్డి వచ్చాడన్నారు. పెండింగ్‌లో ఉన్న షాదీ మంజిల్‌ని పూర్తి చేస్తా, ఎన్టీఆర్ నెక్లెస్, గణేష్ ఘాట్, హరనాథపురం మినిబైపాస్ కలుపుతూ సర్వేపల్లి కాలువపై బ్రిడ్జి నిర్మించే బాధ్యతను టీడీపీ తీసుకుంటుదన్నారు. జిల్లాలో ఉన్న ఎంతోమంది ఎమ్మెల్యేలను జగన్ అవమానించాడన్నారు. జిల్లాలో 10కి సీట్లను గెలిపించండి అభివృద్ధి అంటే ఏమిటో మేము నిరూపిస్తామని ఆయన హామీ ఇచ్చారు. జిల్లాలో టీడీపీ కష్టకాలంలో ఉన్నప్పుడు పార్టీకి అండగా ఉన్న అబ్దుల్‌అజీజ్, కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి కార్యకర్తలకు అండగా ఉన్నారని, పార్టీ కోసం అనేక సేవలందించారని, మీ భవిష్యత్తు నా బాధ్యతని లోకేష్ వారికి హామీ ఇచ్చాడు.



నగరంలో పాదయాత్ర నిర్వహిస్తున్న లోకేష్

# అప్పా రేడియల్ రోడ్డుపై కారు బీభత్సం

## అదుపుతప్పి పాదచారులను ఢీకొట్టగా

## అక్కడికక్కడే తల్లీకూతురు దుర్మరణం

## మరొకరికి తీవ్రగాయాలు

**హైదరాబాద్ (నార్సింగి), జులై 4, ప్రభాతవార్త:** అప్పా రేడియల్ రోడ్డుపై మంగళ వారం ఉదయం ఓ కారు బీభత్సం సృష్టించింది. వేగం అదుపు తప్పి పాదచారులను బలంగా ఢీకొట్టడంతో ఇద్దరు మహిళలు సంఘటనా స్థలంలోనే దుర్మరణం చెందారు. మరొక మహిళ తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందు తున్నది. హృదయ విదారకరమైన ఈ దుర్ఘటన నార్సింగి పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్.ఐ సతీష్ తెలిపిన వివరాల ప్రకారం... రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం హైదర్షాకోట్ గ్రామం లక్ష్మీనగర్ ప్రాంతానికి చెందిన శ్రీనివాస్ భార్య అనురాధ(40), కూతురు మమత(22)లతో పాటు వీరి పక్కింట్లో ఉంటున్న కవిత ముగ్గురూ కలిసి మంగళవారం ఉదయం రేడియల్ రోడ్డుపై వాకింగ్ చేస్తున్నారు. హైదర్షాకోట్‌లోని రఘురాంనగర్ ప్రాంతం వద్ద రేడియల్ రోడ్డుకు ఎడమ వైపున వాకింగ్ చేసుకుంటూ వెళ్తుండగా వెనుక నుంచి వేగంగా దూసుకు వచ్చిన కారు(ఏపి09 బిజె 2588) ముగ్గురిని ఢీకొంటూ 50.మీటర్ల దూరం వరకు లాక్కెళ్లింది. ఫుట్‌పాత్‌పైన తల్లి, విద్యుత్ స్థంభం పక్కన కూతురు దుర్మరణం చెందారు. మరో మహిళ కవిత తీవ్ర గాయాలతో ఉండగా ఇతర వాహనదారులు 100.కు ఫోన్‌చేసి సమాచారం అందించడంతో 108.వాహనం వచ్చి అత్యవసర చికిత్స అందిస్తూ ఆసుపత్రికి తరలించడం జరిగిందని ఎస్.ఐ తెలిపారు. కారు డ్రైవర్ పరారీలో ఉన్నారని, కారులో ఎంత మంది ఉన్నారో? డ్రైవర్ మద్యం మత్తులో ఉన్నాడా? నిద్రలేమితో కారు వేగంపై నియంత్రణ కోల్పోయాడా? అన్న వివరాలను అతడిని విచారించిన తరువాత వివరిస్తామని తెలిపారు. కారులో ఎలాంటి మద్యం బాటిళ్లు, కత్తి ఏవీ లభించలేదని తెలిపారు. ఇద్దరి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించామని, ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్.ఐ సతీష్ వివరించారు. నార్సింగి పోలీసు స్టేషన్ పరిధిలో అతివేగంగా కారు నడిపి ఇద్దరు పాదచారుల దుర్మరణానికి కారణమైన డ్రైవర్ మహ్మద్ బద్రుద్దీన్ ఖాద్రి, కారు మొదటి ఓనర్ రెహ్మాన్‌ను పోలీసులు అరెస్టు చేశారు.



ప్రమాదానికి కారణమైన కారు ఇదే

# కొనసాగుతున్న కామన్ పిజి ఎంట్రన్స్ పరీక్షలు

**హైదరాబాద్, జులై 4, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని సాంప్రదాయక డిగ్రీ, పీజీ కోర్సులను అందిస్తున్న 7 యూనివర్సిటీల్లో వివిధ పీజీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే కామన్ పీజీఎంట్రన్స్ టెస్ట్-2023 పరీక్షలు కొనసాగుతున్నాయి. మంగళవారం జరిగిన పరీక్షకు 5160 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 4428 మంది హాజరైనట్టు సీపీజీఈటీ-2023 కన్వీనర్ ప్రొఫెసర్ ఐ పాండురంగారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం జరిగిన పరీక్షలకు 85.81 శాతం మంది అభ్యర్థులు హాజరైనట్టు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 7 యూనివర్సిటీల్లో 45 సబ్జెక్టుల్లోని పీజీ కోర్సుల్లో ప్రవేశాలకు సీపీజీఈటీ-2023ని నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఎంట్రన్స్ పరీక్షలు జూన్ 30 నుంచి ప్రారంభం కాగా.. ఈనెల 10 వరకు కొనసాగనున్నాయి. ఎంట్రన్స్ పరీక్షను ఉస్మానియా యూనివర్సిటీ నిర్వహి స్తుంది. ఉస్మానియా, కాకతీయ, మహాత్మాగాంధీ, తెలంగాణ, పాలమూరు, శాతవాహన, తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయంలోని పీజీలోని 45 సబ్జెక్టులకు ప్రవేశ పరీక్షను నిర్వహిస్తున్నారు.

# వీరుల చరిత్ర ఇంటింటికి తెలియచేయాలి

## హార్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ

**హైదరాబాద్ (ధర్నాచౌక్), జులై 4, ప్రభాతవార్త:** మన స్వాతంత్ర్యోద్యమంలో దేశం కోసం పోరాడిన వీరుల చరిత్రను ఇంటింటికి తెలియచేయాల్సి న అవసరం ఉందని హార్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. మంగళవారం మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 125వ జయంతి సందర్భంగా ట్యాంక్‌బండ్‌పై ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం దత్తాత్రేయ మాట్లాడుతూ ప్రధాని మోదీ వీరులందరినీ గౌరవించాలని, భారత అధ్యాయంగా నూతన అధ్యాయానికి నాందిపలుకటం ఎంతో సంతోషమని అన్నారు. అందులో భాగంగానే ఆజాద్‌కా అమృత్ మహోత్సవం ద్వారా దేశ ప్రజలందరిలో జాతీయ భావాన్ని, దేశభక్తి భావాన్ని పెంపొందించేందుకు అనేక కార్యక్రమాలు చేపడు తున్నారని గుర్తు చేశారు.

# ఉద్యోగులకు మరో డిఎ కోసం సిఎంతో ప్రస్తావించా

## రూ.37కోట్లతో నిర్మల్, రూ.80కోట్లతో వరంగల్ బస్‌స్టేషన్‌లను ఆధునీకరణ

## ఆర్టీసి సంస్థ ఛైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జులై 4 ప్రభాతవార్త:** ఆర్టీసి ఉద్యోగులకు మరో డీఏ ఇచ్చే విషయాన్ని సిఎం కెసిఆర్ దృష్టికి తీసుకెళ్తే, సానుకూలంగా స్పందిచారని ఆ సంస్థ ఛైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ పేర్కొ న్నారు. మంగళవారం బాగ్‌లింగం పల్లి ఆర్టీసి కళాభవన్‌లో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆధ్వర్యంలో ఉత్తమ ఉద్యో గులకు పురస్కారాల ప్రదానోత్స వ కార్య క్రమం జరిగింది. ఈ సందర్భంగా పురస్కారాలను ఆర్టీసి ఎండి వీసీ.సజ్జనా ర్‌తో కలిసి అందించిన అనంతరం బాజి రెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ ప్రయా ణికులకు మెరుగైన సదుపాయాలను కల్పి స్తూనే సిబ్బంది సంక్షేమానికి కృషి చేస్తున్నామన్నారు. రూ.37కోట్లతో నిర్మల్, రూ.80కోట్లతో వరంగల్ బస్‌స్టేషన్‌లను ఆధునీకరించ బోతున్నా మని అన్నారు. ప్రతి రోజు 45లక్షల మంది ప్రయాణీకులను గమ్యస్థానాలకు చేరవేస్తున్న అతిపెద్ద రవాణా సంస్థగా టిఎస్‌ఆర్‌టిసి దేశంలోనే గుర్తింపు పొందిందన్నారు. క్రమక్రమంగా నష్టాలను తగ్గించుకుంటూ లాభాల బాటలో పయనించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఆర్టీసి ఎండి విసి. సజ్జనార్ మాట్లాడుతూ సమిష్టి కృషి ద్వారానే సంస్థకుమంచి పేరు లభిస్తోందన్నారు. గడ్డుపరిస్థితులను అధిగ మించి ఉన్నతస్థాయికి ఎదగడం సంస్థలో ప్రతి ఒక్కరి కృషి ఉందన్నారు. ఈ కార్యక్ర మంలో ఆర్టీసి చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డాక్టర్ రవీందర్, జాయింట్ డైరెక్టర్(వి అండ్ ఎస్) సంగ్రామ్‌సింగ్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌లు మునిశేఖర్, కృష్ణకాంత్ పురుషోత్తమ్, వెంకటేశ్వర్లు, వినోద్ తదితర ఉన్నతాధికారులు పాల్గొ న్నారు. ఈ సందర్భంగా డ్రైవర్లు, కండక్ట ర్‌లు, మెకానిక్‌లు, హెల్పర్‌లు, శ్రామిక్ లతో పాటు సూపర్‌వైజర్లు, డిపో మేనేజర్‌లు, డిప్యూటీ రీజనల్ మేనేజం లతోపాటు అన్ని విభాగాలకు చెందిన వారికి పురస్కారాలను, ఉత్తమ పనితీరును కనబర్చిన ఉద్యోగులు, అధికారులకు 'రోల్ ఆఫ్ హానర్' కింద సత్కరించి అభినందించారు.

# గజ్వేల్‌లో తీవ్ర ఉద్రిక్తత


## శివాజీ విగ్రహం వద్ద ఓ వ్యక్తి మూత్రవిసర్జన

## దాంతో ఇరువర్గాల మధ్య మొదలైన గొడవ

## ర్యాలీలు, ధర్నాలు, రాస్తారోకోలతో ట్రాఫిక్‌జామ్

## భారీగా మోహరించిన పోలీసు బలగాలు

**గజ్వేల్, జులై 4, ప్రభాతవార్త:** గజ్వేల్ పట్టణంలో గతంలో ఎన్నడూ లేనివిధంగా హిందువులు, ముస్లింల మధ్య తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. సోమవారం గజ్వేల్‌లోని పిడిచెడ్ రోడ్డులో శివాజీ విగ్రహం వద్ద ఓ ముస్లిం మూత్రవిసర్జన చేయడంతో ఒక్కసారిగా ఉద్రిక్తత చెలరేగింది. మూత్ర విసర్జన చేసిన విషయాన్ని గమనించిన హిందువులు ఆర్‌ఎస్‌ఎస్, శివాజీ విగ్రహ కమిటీ, భగత్ యూత్ ఆధ్వర్యంలో సదరు వ్యక్తిని పట్టుకొని గజ్వేల్ పోలీస్‌స్టేషన్‌లో అప్పగించారు. అనంతరం గజ్వేల్ సిఐ వీరప్రసాద్‌కు ఫిర్యాదుచేసి కేసు నమోదు చేయాలని వారు కోరారు. అనంతరం పోలీస్‌స్టేషన్ నుండి శివాజీ విగ్రహం వరకు ర్యాలీ నిర్వ హించారు. ఈ క్రమంలో సంగాపూర్‌కు చెందిన ఇద్దరు ముస్లింలు సందీప్ అనే యువకునిపై దాడి చేయగా తలకు గాయమైంది. దాంతో ఒక్కసారిగా హిందువు లంతా కలిసి అంబేద్కర్ చౌరస్తా చేరుకొని రాత్రి 1 గంటవరకు రోడ్డుపై రాస్తారోకో నిర్వహించారు. శివాజీ విగ్రహం వద్ద మూత్రవిసర్జన చేసిన వ్యక్తితో పాటు సందీప్‌పై దాడిచేసిన వారిపై కేసు నమోదు చేయాలని ధర్నాకు దిగారు. విషయం తెలుసుకున్న గజ్వేల్ ఎసిపి మడత రమేష్ ఘటనా స్థలానికి చేరుకొని ఆందోళనకారులకు ఎంత నచ్చజెప్పినా వినకపోవడంతో సిద్దిపేట సిపి శ్వేత వచ్చి వారితో మాట్లాడారు. శివాజీ విగ్రహం వద్ద మూత్ర విసర్జన చేసిన వ్యక్తిపై, సందీప్‌పై దాడిచేసిన వారిని 24 గంటల్లో అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేస్తామని హామీ ఇవ్వడంతో వారు శాంతించారు. మంగళవారం హిందువులు గజ్వేల్ బంద్‌కు పిలుపునిచ్చారు. మంగళవారం వారు పెద్దసంఖ్యలో ర్యాలీగా వస్తుండగా తంజుముల్ మజీద్ వద్ద ముస్లింలు జెండా పట్టుకొని హిందువులకు వ్యతిరేకంగా నినాదాలు చేయడంతో మసీదు ముట్టడికి వెళ్లారు. దీంతో మళ్లీ ఉద్రిక్తత చోటుచేసుకుంది. పోలీసులు పెద్దఎత్తున మోహరించి ర్యాలీని శాంతియు తంగా అంబేద్కర్ చౌరస్తా వద్దకు తీసుకువచ్చారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తా వద్ద హైందవ సోదరులు ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. శివాజీ విగ్రహం ఎదుట మూత్ర విసర్జన చేసిన వ్యక్తితోపాటు మరో ఇద్దరిపై కేసు నమోదు చేశామని, ధర్నా, రాస్తారోకో విరమించాలని నచ్చజెప్పారు.



మంగళవారం ధర్నా చేస్తున్న ఆందోళనకారులతో మాట్లాడుతున్న సిపి శ్వేత

### గజ్వేల్‌లో బంద్ విజయవంతం

హైందవ సోదరులు, శివాజీ విగ్రహ కమిటీ సభ్యులు, భగత్ యూత్ సభ్యులు మంగళవారం బంద్‌కు పిలుపునివ్వడంతో వ్యాపారస్తులు, అన్ని దుకాణ సముదాయాలు స్వచ్ఛందంగా బంద్ పాటించారు. సోమవారం రాత్రి నుండి మంగళవారం సాయంత్రం వరకు గజ్వేల్ పట్టణం పోలీసుల పహారాలో ఉన్నది. శాంతి భద్రతలకు భంగం కలుగకుండా పోలీసులు గొడవలు సద్దుమణిగేలా చేశారు.



# క్లైమాక్స్ కోసం భారీసెట్

ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్, క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్ కలయికలో అత్యంత ప్రతిష్టాత్మకంగా వచ్చిన పుష్ప-ది రైజ్ సూపర్‌హిట్ అయిన సంగతి విదితమే.. ప్రస్తుతం పుష్ప-2 కోసం అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్నారు.. ఇప్పటికే పుష్ప2కు సంబంధించిన కీలక ఎపిసోడ్స్ పూర్తయ్యాయని తెలిసింది. ఒక్క క్లైమాక్స్ సీక్వెన్స్ మాత్రమే మిగిలి ఉందని ఈ క్లైమాక్స్ కోసం ప్రస్తుతం భారీసెట్ వేస్తున్నారని తెలిసింది.. ఈ సీక్వెన్స్‌లోనే రష్మిక పాత్రకు సంబంధించిన డెత్‌మిస్టరీ కూడ రివీల్ కానుందని తెలుస్తోంది. ఈ సీక్వెల్‌లో కొన్ని కీలక పాత్రలతోపాటు పలు కొత్త పాత్రలు కూడ ఈ పుష్ప2లో పరిచయం కానున్నాయి.. అందుకే పుష్ప2 కోసం అభిమానులు రెట్టిం పు ఆసక్తితో ఎదురుచూస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ ఈచిత్రాన్ని భారీ ఎత్తున నిర్మిస్తోంది.. దేవిశ్రీప్రసాద్ సంగీతం అందిస్తున్నారు.



# 'రుద్రంగి' సెన్సార్ కంప్లీట్

ప్రముఖ నటుడు జగపతిబాబు ప్రధాన పాత్రలో, అజయ్ సామ్రాట్ రచన, దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం రుద్రంగి. ఈచిత్రం జూలై 7న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా రిలీజ్ చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.. ఇప్పటికే ఈచిత్రం నుంచి విడుదలైన ప్రచార చిత్రాలకు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వచ్చింది. తాజాగా ఈచిత్రం సెన్సార్ కార్యక్రమాలను పూర్తిచేసుకుంది. ఈచిత్రానికి సెన్సార్ బోర్డు యుబైఎ సర్టిఫికెట్ అందించారు. ఈచిత్రం సెన్సార్ కట్స్ తర్వాత 142 నిముషాల నిడివి కలిగి ఉంది.. సెన్సార్ బోర్డు 8 కట్స్‌ను చేయటం జరిగింది.. రసమయి ఫిల్మ్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్న ఈచిత్రంలో మమతా మోహన్‌దాస్, విమలారామన్, ఆశిష్ గాంధీ,గనవి లక్ష్మణ్, కాలకేయ ప్రభాకర్, దివి వదత్య కీలకపాత్రల్లో నటించారు.

## కొత్త కామెడీ టైమింగ్‌ను చూస్తారు..

శ్రీ సింహా కోడూరి హీరోగా నటిస్తున్న చిత్రం 'భాగ్ సాలే'.. నేహాసోలంకి నాయికగా నటిస్తోంది. ప్రణీత్ బ్రాహ్మండపల్లి దర్శకత్వం వహిస్తున్నారు. క్రైమ్‌కామెడీగా ఈసినిమా తెరకెక్కింది. వేదాన్ష్ క్రియేటివ్ వర్క్స్ నిర్మాతగా, బిగ్‌బెన్ , సినీ వ్యాలీ మూవీస్ అసోసియేషన్‌తో అర్జున్ దాస్యన్, యష్.రంగినేని , కల్యాణ్ సింగనమల నిర్మించారు. ఈచిత్రం ఈనెల 7న విడుదల కానుంది.. ఈసందర్భంగా ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ప్రముఖ దర్శకులు హారీష్‌శంకర్, వశిష్ట తదితరులు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. హారీష్ శంకర్ మాట్లాడుతూ, మత్తువదలరా




సినిమాచూశాక సింహాకు ఫ్యాన్ అయ్యానని అన్నారు. కలర్‌ఫొటో చూసి కాలభైరవకు ఫ్యాన్ అయ్యానని అన్నారు. ఈ ఇద్దరూ ఎంతో ఒదిగి ఎంతోసింపుల్‌గా ఉంటారని, ప్రణీత్ చేసిన సూర్యకాంతం నాకు చాలా నచ్చిందన్నారు. భాగ్ సాలే కథ చెప్పాడని, బాగా నచ్చిందన్నారు. ఈసినిమా అంతా సరదాగా సాగుతూ ఉంటుందన్నారు. ఈచిత్రంలో కొత్త కామెడీ టైమింగ్‌ను చూస్తారన్నారు. ఈచిత్రం మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నట్టు తెలిపార. శ్రీ సింహా మాట్లాడుతూ, ముందుగా ఈసినిమా గురించి వీడియో బైట్ ఇచ్చిన మెగాస్టార్ చిరంజీవి గారికి థాంక్స్ అని అన్నారు. రాజీవ్ మామ, జాన్ వంటి సీనియర్లలో నటించటం ఆనందంగా ఉందన్నారు. ఈసినిమాకు ఇంతగా సపోర్ట్‌చేసిన నిర్మాతలు అర్జున్, యష్‌గారికి థాంక్స్ అన్నారు. ఈచిత్రంలో అందరినీ కచ్చితంగా నవ్విస్తామని అన్నారు. కార్యక్రమంలో ప్రణీత్ బ్రాహ్మండపల్లి, దశరథ్, వశిష్ట, యష్ రంగినేని, విష్ణు ఇందూరి, కాలభైరవ, కెమెరామెన్ రమేష్ మాట్లాడారు.

## 'హాత్య' మూవీ నుంచి 'ఎవరు నువ్వు' పాట



బిచ్చగాడు-2 మూవీతో రీసెంట్ హిట్ అందుకున్న తమిళ హీరో విజయ్ అంటోనీ, మరో సినిమాతో అలరించేందుకు రెడీ అవుతున్నారు. సరికొత్త లైన్‌తో క్రైమ్ థ్రిల్లర్ బ్యాక్‌డ్రాప్‌లో హత్య మూవీతో ఆడియెన్స్ ముందుకు రాబోతున్నారు. ఇన్వెస్టిగేషన్ థ్రిల్లర్ నేపథ్యంలో సాగే ఈసినిమాలో విజయ్ దేవరకొండ డిటెక్టివ్ పాత్రలో కన్పించనున్నారు. హీరోయిన్‌గా రితికా సింగ్ నటిస్తోంది.. ఇటీవల రిలీజ్ చేసిన ట్రైలర్‌కు మంచి స్పందన వచ్చింది.. తాజాగా ఈమూవీ నుంచి ఎవరునువ్వు? అనే లిరికల్ సాంగ్‌ను మేకర్స్ విడుదల చేశారు.. ప్రేక్షకులను సరికొత్త ట్రాన్స్‌లకి తీసుకెళ్లేలా ఉంది.. ఈ పాటను ఎంఎస్ కృష్ణ, అంజనా రాజగోపాలన్ ఆలపించగా, భవ్యశ్రీ సాహిత్యం అందించారు. గిరీష్ గోపాలకృష్ణన్ అందించిన సంగీతం విన సొంపుగా ఉంది.. ఈపాటతో సినిమాపై మరింత అంచనాలను పెంచేశారు. బాలాజీ కుమార్ దర్శకత్వంలో తెరకెక్కుతోంది.. ఈచిత్రం జూలై 21న థియేటర్లలోకి రాబోతోంది..విజయ్ అంటోనీ కంప్లీట్ మేకోవర్‌తో సరికొత్త లుక్‌లోకన్పిస్తున్నారు. లోటస్‌పిక్చర్స్‌తో కలిసి ఇన్ఫినిటీ ఫిల్మ్ వెంచర్స్ ఈ మూవీని నిర్మిస్తున్నాయి..

## వైభవంగా 'ఇద్దరు' ప్రీరిలీజ్ ఈవెంట్

అర్జున్ సర్జా, రాధిక కుమారస్వామి, జెడి చక్రవర్తి, కీలకపాత్రధారులుగా రూపొందుతున్న చిత్రం ఇద్దరు. ఎస్‌ఎస్ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై డిఎన్‌రెడ్డి సమర్పణలో ఫర్హాన్‌ఫాతిమా నిర్మిస్తున్నారు. సమీర్ దర్శకుడు.. ఈనెల 7న విడుదల కానున్న ఈచిత్రం ప్రీరిలీజ్ ఈవెంట్‌ను తాజాగా



హైదరాబాద్‌లో నిర్వహించారు. ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈచిత్రం సక్సెస్‌కావాలని కోరుకుంటున్నానని అన్నారు. కార్యక్రమంలో ప్రసన్నకుమార్, తీన్మార్ మల్లన్న,దర్శకుడు సమీర్, నటుడు సమీర్ మాట్లాడారు కరాటే లక్ష్మి, అశోక్‌కుమార్ పాల్గొన్నారు.

## ఉత్కంఠభరితంగా 'మంగళవారం' టీజర్



'ఆర్‌ఎక్స్100' మూవీ డైరెక్టర్ అజయ్ భూపతి, హీరోయిన్ పాయల్‌రాజ్‌పుత్‌తో కలిసి చేసిన సినిమా 'మంగళవారం'.. టైటిల్ పోస్టర్‌తోనే ఈసినిమాపై ఆసక్తి నెలకొంది.. ఇప్పటికే ఈసినిమా నుంచి విడుదలైన ఫస్ట్‌లుక్, పోస్టర్‌లోబోల్డ్ లుక్‌లో పాయల్‌రాజ్‌పుత్ ఆకట్టుకుంది.. తాజాగా ఫియర్ ఇన్ ఐస్ కళ్లలో భయం అనే పేరుతో టీజర్‌ను విడుదల చేశారు.. టీజర్ ఆద్యంతం ఆసక్తిగా ఉత్కంఠభరితంగా సాగింది.. ఈచిత్రంచూస్తుంటే సినిమా క్రైమ్‌థ్రిల్లర్ కాన్సెప్ట్‌తో తెరకెక్కినట్టు తెలుస్తోంది. పొలాల మధ్య సీతాకోకచిలుకలు గుండ్రంగా ఎగరటంతో ప్రారంభమైన టీజర్‌లో మొదట ఓ అమ్మవారి ఆలయాన్ని చూపించారు. ఆ తర్వాత అందరూ ఏం జరుగబోతోందో? అన్న భయంతో పైకే చూస్తున్నట్టుగా కన్పించారు. టీజర్ చివరల్లో ఎవరో ఓ వ్యక్తి ముఖానికి అమ్మవారి మాస్క్ వేసుకోవటం ఇంట్రెస్టింగ్‌గా అన్పించింది.. ఆ తర్వాత అమ్మవారి విగ్రహాన్ని మాస్కుని మరోసారి చూపించి ముగించారు. ఆ వ్యక్తి ఎవరనేది రివీల్ చేయలేదు.. బి.అజనీశ్ లోక్‌నాథ్ అందించిన బ్యాగ్రౌండ్ మ్యూజిక్ హైలెట్‌గా నిలిచింది.. విలేజ్ బ్యాగ్రౌండ్‌లో సాగే ఓ స్పెల్ బిండింగ్ యాక్షన్ థ్రిల్లర్ అని తెలుస్తోంది..




## చీరకట్టులో సోయగం!

చీరకట్టు అందంలో ఎలాంటి మజా ఉంటుందో మౌనిరాయ్ మరోసారి రుజువుచేస్తూ తాజాగా ఫొటోషూట్‌లో రివీల్ చేసింది. కేజీఎఫ్ చిత్రంలో ఐటమ్ నంబర్‌తో అదరగొట్టిన ఈ బ్యూటీని సౌత్ అభిమానులు సులువురుగా గుర్తుపట్టగలరు. ముఖ్యంగా ఇన్‌స్టాగ్రామ్ ఫాలోవర్స్ ఈ బ్యూటీ ఇచ్చే ట్రీట్‌కు ఫిదా అయిపోతుంటారు. తన ఫొటోలను అభిమానులను మరోసారి ఉర్రూతలూగిం చిందీ బ్యూటీ.. తాజాగా చిలకాకుపచ్చ మిరమిట్ల చీరలో అందాలను ఆరబోస్తున్న తీరు కుర్రహృదయాలను కొల్లగొట్టింది.. శిల్పి ఉలి వేసి చెక్కిన అందమైన విగ్రహకన్యలా కన్పించిందంటూ అభిమానులు కామెంట్లు పెడుతున్నారు. ఇటీవల ఈ భామ దిశా పటానీతో కలిసి 'పింక్ లుక్'లో నటించి ఆశ్చర్యపరిచింది.. ఈ ఫొటోలు సోషల్‌మీడియాలో చర్చనీయాంశంగా మారాయి.. కెరీర్ పరంగా చూస్తే, ఏక్తాకపూర్ 'క్యుంకీ సాస్ భీ కభీ భహు థీ'తో టివి రంగంలోకి అడుగుపెట్టిన మౌని,, నాగిన్‌లో నటించి పాపులర్ అయ్యింది.. 2018లో అక్షయ్‌కుమార్ 'గోల్డ్' చిత్రంతో బాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది.. గత ఏడాది అయాన్ ముఖర్జీ 'బ్రహ్మాస్త్ర'లో నటించింది. ప్రస్తుతం సైన్స్‌ఫిక్షన్ హారర్ కామెడీ చిత్రం ' ది వర్జిన్ ట్రీ'లో సంజయ్‌దత్, పాలక్ తివారి, సన్నీ సింగ్‌లతో కలిసి స్క్రీన్ షేర్ చేసుకుంటోంది..

## 'భాగ్ సాలే' ఆద్యంతం నవ్విస్తుంది: నిర్మాత అర్జున్ దాస్యన్



ప్రణీత్ బ్రాహ్మండపల్లి దర్శకత్వంలో నటుడు శ్రీసింహా, నేమా సోలంకి హీరోహీరోయిన్లుగా నటిస్తున్న చిత్రం భాగ్‌సాలే.. క్రైమ్ కామెడీగా రూపొందింది.. వేదాన్ష్ క్రియేషన్స్ వర్క్స్ నిర్మా తగా, బిగ్‌బెన్, సినీ వ్యాలీ మూవీస్ అసోసియేషన్‌తోఅర్జున్ దాస్యన్, యష్ రంగినేని, కల్యాణ్ సింగనమల నిర్మించారు. ఈనెల 7న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈసందర్భంగా నిర్మాత అర్జున్ దాస్యన్ మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే..భాగ్‌సాలే చిత్రాన్ని సురేష్ డిస్ట్రిబ్యూషన్ విడుదల చేస్తోంది. ప్రేక్షకులకు కచ్చితం గా నచ్చుతుందనే నమ్మకం ఉంది.. నేను చిన్ననాటి నుంచి సినిమాలు చూస్తున్నా.. క్రైమ్‌కామెడీ చాలా తక్కువగా టచ్ చేసినట్టు అన్పిం చింది.. ఈ జోనర్‌లో సినిమాలు వచ్చినా.. ఎక్కువ హిట్ వచ్చాయి.. అలాంటి మూవీ ఎందుకు తీయకూడదని అన్పించింది. అందుకే చిత్రాన్ని తీశాం.. ప్రణీత్ కథ చెప్పినపుడు చాలా బాగా నచ్చింది.. కానీ భయం కూడవేసింది.. ఆయన చెప్పింది తీయగలడా లేదా? అని భయమేసింది. మొదటి కాపీ చూసిన తర్వాత నేను అనుకున్న దానికంటే పదిరెట్లు ఎక్కువగా తీశాడు.. హీరో శ్రీసింహాకు ఈ జోనర్ బాగా సెట్ అయ్యింది.. సంగీత దర్శకుడిగా కాలభైరవ ఉండాలని ముందే అనుకున్నాం.. సినిమాలో హీరో పేరు అర్జున్.. సులభంగా ఎదగాలని అనుకునేవాడు..ఈ క్రమంలో మోసాలు చేయటం, ఎదురయ్యే సమస్యలప హీరో పాత్ర ఉంటుంది. ఓ రింగ్ ఈసినిమాకి కీరోల్ ప్లేచేస్తుంది.. ఓ కథలా చెప్పాం. మొత్తంసినిమా ఈ రింగ్ చుట్టూ తిరుగుతుంది. ఈసినిమా కల్పితమే ..

## న్యూయార్క్ టైమ్స్‌స్క్వేర్‌పై యాడ్‌లో సితార



టాలీవుడ్ సూపర్‌స్టార్ మహేష్‌బాబు, నమ్రతా శిరోద్కర్ దంపతుల పిల్లలు అందరికీ పరిచయమే.. కుమార్తె సితార ఘట్టమనేని గురించి చెప్పాల్సి పనిలేదు.. తండ్రికి తగ్గ కూతురుగా తన నిర్ణయాలు చాలా



ఉన్నతంగా అన్పిస్తాయనే సంగతి తెలిసిందే. తాజాగా సితార ఘట్టమనేని తొలి కమర్షి యల్ యాడ్ అందులోనూ మన దేశంపు ట్రెడిషనల్ లుక్స్‌లో చేసి ఓ జ్యూవెలరీయాడ్ న్యూయార్క్ సిటీలో ఫేమ్ టైమ్ స్క్వేర్‌పై మెరిసింది.. తన మొదటి యాడ్‌తో ఈ రేంజ్‌లో లాంచ్ అవ్వటం అనేది ప్రత్యేకంగా చెప్పుకోవాల్సిందే.. దీంతో టైం స్క్వేర్‌పై మెరిసిపోతున్న సితార మొదటి యాడ్ ఫొటోలు వైరల్ అవుతున్నాయి.

## 'బ్రో'ని యుఎస్‌ఎలో రిలీజ్ చేయనున్న పీపుల్ సినిమాస్

పవన్ కల్యాణ్, సాయిధరమ్‌తేజ్ కాంబినేషన్‌లో పి.సముద్రఖని దర్శకత్వంలో చేస్తున్న సినిమా 'బ్రో'.. ఈ సినిమాను పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై నిర్మాత టీజీ విశ్వప్రసాద్ , సహ నిర్మాత వివేక్ కూచిభొట్ల నిర్మిస్తున్నారు. తమిళ్‌లో సూపర్‌హిట్ అయిన ఈసినిమాకు తెలుగులో మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ స్క్రీన్‌ప్లే, డైలాగులు అందిస్తున్నారు. ఇప్పటికే విడు



దలైన ఫస్ట్‌లుక్‌కు అదిరిపోయే స్పందన వచ్చింది.. ప్రస్తుతం ఈచిత్రానికి సంబంధించిన టీజర్ యూట్యూబ్‌లో మిలియన్ వ్యూస్‌తో దూసుకెళ్తోంది..బ్రో సినిమా జూలై 28న ప్రేక్షకుల ముందుకు రానుందని మేకర్స్ ప్రకటించిన సంగతి తెలిసిందే.. ఎన్నో అంచాలను క్రియేట్ చేస్తున్న ఈచిత్రాన్ని యుఎస్‌ఎలో పీపుల్ సినిమాస్ రిలీజ్ చేయబోతోంది.

## 'ఖుషి'లో స్పెషల్ సాంగ్!



సెన్సేషనల్ హీరో విజయ్ దేవరకొండ, సమంత కలయికలో శివ నిర్వాణ దర్శకత్వంలో ఖుషి సినిమా రాబోతున్న సంగతి విదితమే.. తాజాగా ఈచిత్రానికి సంబంధించిన ఓ క్రేజీ రూమర్ విన్పిస్తోంది. ఈసినిమాలో ఓ స్పెషల్ సాంగ్ ఉందని, ఇపుడు ఈసాంగ్ కోసం ఓ స్టార్ హీరో యిన్‌ను ఒప్పించాలని ప్లాన్ చేస్తున్నారనే టాక్ విన్పిస్తోంది. అయితే దర్శకుడు ఈసాంగ్ కోసం ఏ హీరోయిన్‌ను ఎంపిక చేస్తారనే ఆసక్తి నెలకొంది.. ఇప్పటికే ఖుషి సినిమా ఓటిటి డీల్ పూర్తయిందని తెలిసింది. ఈసినిమా రైట్స్‌ను అమెజాన్ ప్రైమ్ వీడియో భారీ ధరకు దక్కించుకుందని, అన్ని భాషలకు అమోజన్ ప్రైమ్ వీడియోతో భారీ డీల్ కుదిరిందనే టాక్ విన్పిస్తోంది. కథ విషయాకొస్తే ఒక మెచ్యూర్డ్ లవ్‌స్టోరీ అని తెలుస్తోంది. శివ నిర్వాణ సినిమా అంటేనే హుందాగా ఉండే ప్రేమకథలకు కేరాఫ్ అడ్రస్‌అనే విషయం తెలిసిందే..ఆయన గత చిత్రాల మాదిరిగానే విజయ్ దేవరకొండ చిత్రం కోసం కూడ మంచి కథను రాసుకున్నారని తెలిసింది.

## 'నిజమే నే చెబుతున్నా' పాటకు 3 కోట్ల వ్యూస్

బ్యాక్ టు బ్యాక్ చార్ట్ బస్టర్స్ హిట్ సాంగ్స్ డెలివరీ చేస్తూ టాలీవుడన సంగీత దర్శకుడిగా మంచి పేరుతెచ్చుకున్నారు శేఖర్‌చంద్ర.. తాజాగా సందీప్ కిషన్ నటిస్తున్న 'ఊరు పేరు భైరవకోన' సినిమా కోసం శేఖర్‌చంద్ర కంపోజ్ చేసిన 'నిజమే నే చెబుతున్నా' లవ్‌సాంగ్ యూట్యూబ్‌లో 30 మిలియన్ వ్యూస్ క్రాస్ చేసి బిగ్గెస్ట్ బ్లాక్‌బస్టర్ హిట్ అన్పించుకుంది.. ఇన్‌స్టాలో రీల్స్‌తో ట్రెండింగ్‌లో ఉంది.. శేఖర్ చంద్ర స్వరపరిచిన ఈపాటకు శ్రీమణి సంగీతం అందించగా, సిద్ శ్రీరామ్ ఆలపించారు. శేఖర్ చంద్ర మాట్లాడుతూ,నిజమే నే చెబుతున్నా.. సాంగ్ ఇంత సక్సెస్



అవ్వటం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ సాంగ్‌ని ఓన్ చేసుకుంటూ రీల్స్ చేస్తున్న అందరికీ థాంక్స్ అన్నారు. రిలీజ్ అయ్యాక చాలా మెసేజ్‌లు వచ్చాయన్నారు. దర్శకుడు విఐ ఆనంద్‌గారికి థాంక్స్ అన్నారు. ఆయనతోనాకు ఇది రెండో సినిమా అన్నారు. మా కాంబినేషన్‌లో ఇంకా మంచి పాటలు వస్తాయన్నారు.అలాగే హీరో సందీప్‌కి, నిర్మాతలకు థాంక్స్ అన్నారు.

## కాన్సెప్ట్, కమర్షియల్ ఎలిమెంట్స్



'సర్కిల్' దర్శకుడు నీలకంఠ

నేషనల్ అవార్డు విన్నింగ్ డైరెక్టర్ నీలకంఠ రూపొందించిన కొత్త సినిమా సర్కిల్.. సాయి రోనక్, బాబా భాస్కర్, అర్షిణ్ మెహతా, రిచా పనై,నైనా కీలకపాత్రల్లో నటించారు. ఆరా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై ఎంవి శరత్‌చంద్ర , టి.సుమలత అన్నిత్‌రెడ్డి, వేణుబాబు అడ్డగడ నిర్మిం చారు.. సరికొత్త థ్రిల్లర్‌గా తెరకెక్కిన ఈచిత్రం ఈనెల7న విడుదల కానుం ది.. తాజాగా దర్శకుడు నీలకంఠ మీడియాతో మాట్లాడారు. మాయ సినిమా తర్వాత తొమ్మిదేళ్ల గ్యాప్‌తర్వాత తెలుగులో సినిమా తీస్తున్నా... తెలుగులో మళ్లీ సినిమా తీయటం చాలా సంతోషంగా ఉంది. సరికొత్త కాన్సెప్ట్‌తో తెరకెక్కించాం.. ఫేట్ (విధి) అనే కాన్సెప్ట్ ఓ వందమందిని ఓ సర్కిల్‌లోకి తీసుకొచ్చి ..ఎట్లా వారి జీవితాలను అల్లకల్లోలం చేసిందని మెయిన్ థీమ్‌గా తీసుకున్నాం.. ఇది రొమాంటిక్ క్రైమ్ థ్రిల్లర్‌కాదు. ఇన్వెస్టిగేషన్ టైప్‌లో కాకుండా ఎమోషనల్ థ్రిల్లర్‌గా రన్ చేశాం.. సాయిరోనక్ ఫొటోగ్రాఫర్‌గా కన్పిస్తాడు.. అన్‌హ్యూమన్ సర్కిల్‌లోకి అతన్నిఎలా లాగబడ్డాడు? అక్కడ నుంచి కథ మొదలవుతుంది.. రొమాంటిక్ యాంగిల్ కూడ జత చేశాం.. ముగ్గురు హీరోయిన్లు ఇంపార్టెంట్ రోల్స్ ప్లే చేశారు. నా గత సినిమాల్లో మాదిరే హీరోయిన్స్‌కు ఈ మూవీలో కూడ ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చాను. ముగ్గురు హీరోయిన్లు మూడు డిఫరెంట్ రోల్స్ ప్లే చేశారు.. సినిమాలో వాళ్ల లైఫ్‌ను వాళ్లే డిసైడ్ చేసుకుని ముందుకు సాగుతారు.బాబా భాస్కర్ గారి క్యారెక్టర్ ఎవరూ ఊహించని విధంగా ఉంటుంది. నేను స్టార్ హీరోలతో చేయాలని కదు.. కాన్సెప్ట్ మీదే ఎక్కువ వర్క్ చేశా.. త్వరలో కుదిరితే స్టార్ హీరోలతో కూడ సినిమాలు చేస్తా.. నామైండ్‌లో వచ్చిన ఆలోచనల ఆధారంగానే కథలను రూపొందిస్తా..ఒరిజినల్‌గా చేయటమే నాకిష్టం.. సర్కిల్ సినిమా రియల్ లైఫ్‌కు సంబంధించిన కథ కాదు.. ఊహించి రాసిన కథే ఇది. ఫీల్ ఎలా గేమ్ ఆడిందని ఓ ఇంట్రెస్టింగ్‌గా తెరకెక్కించాం..

# రాష్ట్రపతి వేదికపై ప్రసాదరాజుకు అరుదైన సత్కారం




ప్రభాతవార్త నర్సాపురం : నరసాపురం ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ





చీఫ్ విప్ ముదునూరి ప్రసాద్ రాజుకు అరుదైన అవకాశం లభించింది రాష్ట్రపతి ముర్ము తెలంగాణ ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు పాల్గొన్న వేదికపై అల్లూరి సీతారామరాజు 125 జయంతి ముగింపు సభల సందర్భంగా భారీ కార్యక్రమాన్ని హైదరాబాదులో నిర్వహించారు. జిఎంసి బాలయోగి ఇండోర్ స్టేడియంలో ఈ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. కేంద్రమంత్రి జీ కిషన్ రెడ్డి క్షత్రియ సేవాసమితి తెలంగాణ విభాగం ఆంధ్రప్రదేశ్ విభాగం సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త అల్లూరి సీతారామరాజు ను గవర్నర్ సౌందర్య రాజన్ క్షత్రియ సేవా సమితి నిర్వాహకులు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు .ప్రసాద్ రాజు ను సత్కరించి జ్ఞాపిక నిచ్చారు.






## పశ్చిమగోదావరి,ఏలూరు వార్త



# విద్యారంగంలో విప్లవాత్మకమైన మార్పులు వచ్చాయి - మంత్రి కారుమూరి



తణుకు, అత్తిలి ప్రభాత వార్త: విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చిన ఘనత రాష్ట్ర ముఖ్య మంత్రి వై యస్ జగన్ మోహన్ రెడ్డి కే సాధ్యం అని రాష్ట్ర పౌరసరఫరాల, వినియోగ దారుల శాఖ మంత్రి డా.కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. తణుకు పురపాలక సంఘం పరిధిలో ప్రభుత్వ బాలుర హైస్కూల్ లు నందు విద్యార్థినీ, విద్యార్థుల తల్లుల ఖాతాల్లో "జగనన్న అమ్మఒడి" పథకం ద్వారా నగదు పంపిణీ చేయు కార్యక్రమంలో సుమారు 1000 మంది విద్యార్థులు వారి తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు, జిల్లా కలెక్టరు శ్రీమతి పి.ప్రశాంతి కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగామంత్రి మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా మన రాష్ట్రంలో అమ్మఒడి కార్య క్రమం ప్రతి సంవత్సరం జరుపు కుంటున్నామని ఇది నాల్గవ విడత అన్నారు. ప్రభుత్వ , ఎయిడెడ్, ప్రవేటు పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థికి రూ 15 వేలు ఇవ్వడం సామాన్యమైన విషయం కాదని ఆయన అన్నారు. గత నాలుగు సంవత్సరాలలో విద్యా రంగానికి రాష్ట్ర ప్రభుత్వం రూ 67 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసిందని మంత్రి గుర్తు చేశారు. గత ప్రభుత్వాలలో విద్యావిధానంలో 15 వ స్థానంలో ఉంటే మన ముఖ్య మంత్రి మూడవ స్థానంలోకి తీసుకువచ్చారని, వచ్చే ఏడాదికి మొదటి స్థానం ఉండేలా కృషి చేస్తామన్నారు. తల్లితండ్రుల ఆశయాలు, ఆలోచనలకు అనుగుణంగా ఒక మేనమామగా భాధ్యత తీసుకుని రాష్ట్రంలో మన బడి నాడు -నేడు పనులు, అమ్మఒడి, గోరుముద్ద, వసతి దీవెన, విద్యా దీవెన, విదేశీ విద్య వంటి ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతోందన్నారు. ప్రభుత్వం అందచేస్తున్న ఈ పథకాలు విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి కోరారు. ప్రతి ఒక్కరూ తప్పనసరిగా విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని మంత్రి పిలుపు నిచ్చారు. అమ్మఒడి కింద అందచేస్తున్న రూ 15 వేలు లో రెండు వేల రూపా యలు స్కూల్ లో నిర్వహణ చేపట్టడం కోసం తల్లితండ్రులను భాగస్వామ్యం చేయడం ఇందులో ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. విమర్శించే వారికి విద్యా విధానంలో గతంలోను, ఇప్పుడు ఉన్న తేడా ఏ విధంగా ఉందనేది ప్రతి పక్షాలకు అర్థం కాకపోయినా చిన్న పిల్లలకు సైతం బాగా అర్థమైందని మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. జిల్లా కలెక్టరు శ్రీమతి పి.ప్రశాంతి మాట్లాడుతూ మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం చెప్పినట్లు పెద్ద కలలు కనండి వాటిని సాకారం చేసుకునేందుకు కృషి చెయ్యండి అని పిలుపు నిచ్చారు. కృషి, పట్టుదలతో అడుగులు వేసి చరిత్ర పుటల్లో ఒక పేజీ మనది ఉండేలా పోటీపడాలన్నారు. అమ్మఒడి మంచి కార్యక్రమం అని రాష్ట్ర ప్రభుత్వం చదువుకు ఇన్ని ఉచిత సదుపాయాలు కల్పించినా అమ్మఒడి పథకం ద్వారా 15 వేలు రూపాయలు ఎందుకు ఇస్తున్నారు అంటే చిన్న చిన్న ఖర్చులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తినా చదువుకు ఆటంకం కలగకూడదనే ఉద్దేశం అని ఆమె అన్నారు. పిల్లలకు మనం ఇచ్చే విలువైన సంపద చదువు అని, తల్లిదండ్రులు తమ పిల్లలను క్రమం తప్పకుండా బడికి పంపి చది వించడం ద్వారా బంగారు భవితకు బాటలు వెయ్యాలని ఆమె కోరారు. ఉపాధ్యాయులు చెప్పిన మాటలు వింటే 15 సంవత్సరాలలో ఒక మంచి స్థాయికి చేరి ఇదే స్టేజి మీద మాట్లాడే అవకాశం మీకు కూడా లభిస్తుందని జిల్లా కలెక్టరు శ్రీమతి పి. ప్రశాంతి హితవు పలికారు. నాల్గవ విడత అమ్మఒడి తణుకు పురపాలక సంఘం పరిధి, తణుకు మండలం వివిధ పాఠశాలల 10,906 మంది తల్లులకు 14,17,78,000 రూపాయల నమూనా చెక్కును మంత్రి వర్యులు, జిల్లా కలెక్టరు చేతులు మీదుగా అందించారు. జిల్లా లో యస్ యస్ సి మొదటి ర్యాంకు వచ్చిన సభీహా కు, ప్రభుత్వ ఇచ్చిన ఆణిముత్యాలు ప్రోత్సాహం, కారుమూరి ట్రస్టు రూ. 35 వేలు కలిపి ఒక లక్ష రూపాయలు ఫిక్సెడ్ డిపాజిట్ పత్రాలను మంత్రి వర్యులు, జిల్లా కలెక్టరు కుటుంబ సభ్యుల సమక్షంలో ఆ పాపకు అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ గుబ్బల తమ్మయ్య, ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ చీర్ల పద్మ శ్రీ, జిల్లా విద్యాశాఖ అధికారి ఆర్ వెంకట రమణ, పురపాలక సంఘం కమిషనరు కె టి సుధాకర్, జెడ్పీటీసీ సభ్యురాలు అన్న పూర్ణా దేవి, పెన్మె త్స సుబ్బరాజు, చిట్టూరి సుబ్బారావు, ప్రగతి రాజా, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యా యులు,విద్యార్థిని, విద్యార్థులు వారి తల్లి తండ్రులు, తదితరులు పాల్గొన్నారు.




# అల్లూరికి వాడవాడలా ఘన నివాళి



















**విప్లవ జ్యోతి స్వాతంత్ర సమరయోధుడు రవి అస్తమించని బ్రిటీష్ సామ్రాజ్యాన్ని కూకటి వేళ్ళతో ప్రకలించేందుకు తన చిన్న వయసులోనే నిండు జీవితాన్ని త్యాగం చేసిన వీరుడు ధీరుడు అల్లూరి సీతారామరాజు. ఆ విప్లవ సింగం 125వ జయంతి వేడుకలు వాడవాడలా జరుపుకున్నారు . ఈ కార్యక్రమాల్లో మంత్రులు కలెక్టర్లు ఎమ్మెల్యేలు స్వచ్ఛంద సేవ నిర్వాహకులు పాల్గొన్నారు. విప్లవ జ్యోతి అల్లూరికి ఘన నివాళులర్పించారు. అందుకో మా పూజలు అందుకోవయ్యా అంటూ పూల వర్షం కురిపించారు. ఆ స్వేచ్ఛ సమరయోధునికి జోహార్లు అర్పించారు. ప్రభాతవార్త బృందం.**

## జగనన్న ఆణిముత్యాల అవార్డులు కోసం విద్యార్థులు పోటీపడాలి : జడ్పీ చైర్మన్ పద్మశ్రీ వెల్లడి

ప్రభాతవార్త-ఏలూరు : జగనన్న ఆణిముత్యాలు అవార్డు సాధించడం కోసం ప్రతీ విద్యార్థీ పోటీ పడాలని జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ అన్నారు. పెదపాడు మండలం సత్యవోలు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మంగళవారం సందర్శించి అక్కడి విద్యార్థినులతో వారి విద్యా ప్రగతిని గురించి పద్మశ్రీ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఘంటా పద్మశ్రీ మాట్లాడుతూ పేదరికాన్ని పారద్రోలేది విద్య మాత్రమేనని, అందుకే రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి వేలాది కోట్ల రూపాయలు విద్యాభివృద్ధి ఖర్చు చేస్తున్నారన్నారు. అమ్మఒడి, జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన జగనన్న విద్యా కానుక, విదేశీ విద్యా దీవెన వంటి ఎన్నో పథకాలను అమలు చేస్తున్నారని, అంతేకాక నాడు-నేడు కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా రూపు దిద్దుతున్నారన్నారు. ప్రభుత్వం చేపట్టిన ఎటువంటి కార్యక్రమాల ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్రోల్మెంట్ పెరిగిందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో కూడా విద్యా ప్రమాణాల స్థాయి పెరిగిందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అత్యంత ప్రతిభ కనపరచిన విద్యార్థినీ విద్యార్థులను గుర్తించి 'జగనన్న ఆణిముత్యాలు' కార్యక్రమం ద్వారా నగదు బహుమతిని అందించి, సత్కరిస్తున్నామన్నారు. ఈ అవార్డు సాధించేందుకు ప్రతీ విద్యార్థిని,



విద్యార్థులు పోటీ పడాలన్నారు. అనంతరం పాఠశాలలో జరుగుతున్న నాడు-నేడు పనులను పరిశీలించారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలను నాటారు. కార్యక్రమంలో వై ఎస్ఆర్సిపి బిసి సెల్ జిల్లా అధ్యక్షులు ఘంటా ప్రసాదరావు, తహసీల్దార్ విజయకుమార్ రాజు, ఎంపిడిఓ ఎస్. నిర్మల జ్యోతి, సొసైటీ అధ్యక్షులు అక్కినేని రాజశేఖర్, మండలాధ్యక్షురాలు బత్తుల రత్నకుమారి, సర్పంచ్ రంభ ఉమామహేశ్వరి, జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఆళ్ళ సతీష్ చౌదరి, వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు అప్పన్న ప్రసాద్, మండల సచివాలయాల కన్వీనర్ గోపి, ప్రభృతులు పాల్గొన్నారు.

# నల్లి క్రీక్ తవ్వకపోవడం దారుణం



నరసాపురం రూరల్ ప్రభాతవార్త : మండలంలోని కోస్తా ప్రాంతంలో అతి ముఖ్యమైన నల్లి క్రీక్ ను తవ్వకపోవడం వల్ల ఈ ప్రాంతం మత్స్యకారులు తీవ్ర రంగా నష్టపోతున్నారని తెలుగుదేశం పార్టీ నాయకులు ఇంచార్జ్ పొత్తూరు రామరాజు అన్నారు .మంగళవారం పెదమైన వా ని లంక గ్రామంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన జరిపారు .వెంటనే తవ్వాలని వంతెన నిర్మించాలని కోరారు. తెలుగుదేశం ప్రభుత్వం ఇందుకు 18 కోట్లు మంజూరు చేయగా రెండు కోట్లతో మట్టి పనులు చేశారని ఆ తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం పూర్తిగా ఈ పనులను మూలన పడేసింది అన్నారు. దీనివల్ల మత్స్యకారులు ఉప్పు రైతులు ఎంతో నష్టపోతున్నారని అన్నారు .కొ ప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్ నాగరాజు ఉమామహేశ్వరరావు పెద్దిరాజు అందే రామకృష్ణ తదితరులు స్థానిక మత్స్యకారులు ఈ ఆందోళనలో పాల్గొన్నారు.



# ఆక్యుపంచెర్ వైద్యంలో శ్రీధర్ సేవలు ఆదర్శం

## - ది కేర్ ట్రస్ట్ చైర్మన్ జ్ఞాన ప్రకాష్



నరసాపురం ప్రభాతవార్త : సమాజానికి చేస్తున్న కొండా శ్రీధర్ సేవలు అందరికి ఆదర్శనీయమని నరసాపురం పట్టణానికి చెందిన ది కేర్ చారిటబుల్ ట్రస్ట్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు, న్యాయవాది చదలవాడ జ్ఞాన ప్రకాష్ అన్నారు. గురు పౌర్ణమి సందర్భంగా నరసాపురం 7 వార్డులో స్వగృహంలో కొండా శ్రీధర్ కి శాలువా కప్పి పూల గుచ్ఛం, గులాబీ దండతో జ్ఞాన ప్రకాష్ సత్కరించారు. నరసాపురం పరిసర ప్రాంతాల్లో రోగాలు బారిన పడిన ప్రజలకు ఆక్యుపంక్చర్ ( సూది వైద్య) వైద్య సేవలను ఉచితంగా అందిస్తూ మంచి ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దడం గొప్ప విషయమన్నారు. కొవ్వలి రామ్మోహన్ నాయుడు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొవ్వలి ఫౌండేషన్ అనతికాలంలోనే మంచి ఆదరణ పొందిందని అన్నారు. ఆపదలో ఉన్నవారిని ఆర్థికంగా ఆదుకోవడంలో, ఆధ్యాత్మిక, సామాజిక, వైద్య సేవలు అందించడంలో మంచి పేరు సాధించిందని, కొవ్వలి ఫౌండేషన్ కార్యదర్శిగా శ్రీధర్ కూడా మంచి సేవలు అందిస్తున్నారని అన్నారు. ఇటువంటి నిస్వార్థ సేవలు చేసిన వారిని అభినందించడం తమకు ఎంతో ఆనందం ఉందని జ్ఞాన ప్రకాష్ అన్నారు. కొవ్వలి అయ్యన్న నాయుడు తో ఉన్న స్నేహ బంధాన్ని గుర్తు చేశారు. కార్యక్రమంలో సంధ్యా బాబు, ఆరేటి వాసు గోపాల్, సంకు భాస్కర నాయుడు, గంటా ఆనంద రాజు, బొద్దు కృష్ణ భగవాన్ తదితరులు ఉన్నారు.

## అల్లూరి సీతారామరాజుకు ఘన నివాళులర్పించిన ధర్మరాజు

నిడమర్రు ప్రభాతవార్త :మండలం( ఉంగుటూరు)స్వాతంత్ర సమరయోధుడు, విప్లవవీరుడు అల్లూరి సీతారామరాజు నేటి యువతకి స్ఫూర్తిగా నిలిచిన ఉంగుటూరు నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ పత్సమట్ల ధర్మరాజు పేర్కొన్నారు. మంగళవారం బొమ్మిడి గ్రామం లో అల్లూరి సీతారామరాజు విగ్రహ ఆవిష్కరణ లో పాల్గొని పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ధర్మ రాజు మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు మన్యం వీరుల్లో స్వాతంత్ర కాంక్ష రగిల్చిన యోధుడు అని తెలిపారు. బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన పోరాటయోధుడు అని అన్నారు. ఆంధ్ర ఒడిశా రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాల్లో ఉన్నా గిరిజనులకు గెరిల్లాపోరాటానికి శిక్షణనిచ్చి వారికి స్వాతంత్ర పోరాటం గురించి వివరించారు. ఈ కార్యక్రమం లో జనసేన నాయకులు మద్దాల ఉమ, యతం పండు, పల్లి కాంతయ్య, మద్దాల రవి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## చింతంపల్లి గ్రామంలో జగనన్న సురక్ష....



.లింగపాలెం ప్రభాకర్ జులై 4....లపూడి మండలం చింతంపల్లి గ్రామంలో మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొన్న ఏయంసి చైర్మన్ జగ్గవరపు జానకిరెడ్డి ఈ సందర్భంగా జానకి రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు వాలంటీర్ల ద్వారా తీసుకునే సత్కర్యం కల్పించినందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి మనమందరం కృతజ్ఞతలు తెలపాలి ప్రతి గ్రామంలో లబ్ధిదారులు ఈ సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో పోతునూరు సొసైటీ చైర్పర్సన్ తల్లా బత్తుల శ్రీనివాసరావు రామకృష్ణ,తహశిల్ధార్ కృష్ణజ్యోతి ఎంపిడివో మురళికృష్ణ,మండల అధికారులు నాయకులు కార్యకర్తలు తథితరులు పాల్గొన్నారు.

## ఒక మహోజ్వల శక్తి అల్లూరి సీతారామరాజు

పెనుమంట్ర, జులై-04, ప్రభాతవార్త: భారత స్వాతంత్ర్య చరిత్రలో ఒక మహోజ్వల శక్తి అల్లూరి సీతారామరాజు అని కౌలు రైతుల సంఘం జిల్లా అధ్యక్షుడు కూసంపూడి సుబ్బరాజు కొనియాడారు. అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా మంగళవారం పెనుమంట్ర పంచాయతీ ఉన్న సీతారామరాజు విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు .ఈ సందర్భంగా సుబ్బరాజు మాట్లాడుతూ సాయుధ పోరాటం స్వాతంత్ర్య ఉద్యమంలో ఒక ప్రత్యేక అధ్యాయం అల్లూరి అన్నారు. సాయుధ పోరాటం ద్వారానే స్వతంత్రం వస్తుందని నమ్మి, దాని కొరకే తన ప్రాణాలర్పించిన యోధుడు అల్లూరి అన్నారు. కేవలం 27 ఏళ్ళ వయసులోనే నిరక్షరాస్యులు, నిరుపేదలు, అమాయకులు అయిన అనుచరులతో, చాలా పరిమిత వనరులతో బ్రిటీషు సామ్రాజ్యమనే మహా శక్తిని ఢీకొన్నాడని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ భూపతిరాజు వెంకట శ్రీనివాసరాజు, గాది రాజు వెంకట సాయి రామ రాజు, కే సుబ్బరాజు, జి రవివర్మ, జి భరత్, ఎన్ కృష్ణంరాజు, ఎం సతీష్, ఎం రాము, టీఎస్ ఎన్ రాజు, ఐ పల్లంరాజు, రాంభద్రుడు ,పి కనకారావు రెవెన్యూ రాజు తదితరులు పాల్గొన్నారు.

# పేరుపాలెం సౌత్ లో జగనన్న సురక్ష

మొగల్తూరు జూలై 4 ప్రభాతవార్త : జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండలం ప్రత్యేక అధికారి విజయలక్ష్మీ అన్నారు మండలంలోని పేరుపాలెం సౌత్ గ్రామం సచివాలయం లో ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని కి ఆమె ముఖ్య అతిథి పాల్గొని మాట్లాడారు అర్హత కలిగిన సంక్షేమ పథకాలు పొందినవారికి వాలంట్రీల ద్వారా గుర్తించి సంక్షేమ సర్టిఫికెట్ ప్రజలకు అందించారు జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని పేద ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ జి అనిత కుమారి, జెడ్పీ టీ సి తిరుమాని బాపూజీ, గ్రామ సర్పంచ్ తిరుమాని విజయలక్ష్మి నరసింహమూర్తి, మండల పార్టీ అధ్యక్షుడు కర్రీ ఏసుబాబు తదితరులు పాల్గొన్నారు

## శ్రీ స్వర్గీయ వంగవీటి మోహన రంగా జన్మదిన వేడుకలు



లింగపాలెం (చింతలపూడి) ప్రభాతవార్త జూలై 4...చింతలపూడి పట్టణంలో స్థానిక మహాత్మా గాంధీ రైతు బజార్ వద్ద ఉన్న వంగవీటి మోహనరంగా విగ్రహం వద్ద వంగవీటి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు కేకులు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో శ్రీ స్వర్గీయ వంగవీటి మోహన్రంగా నిర్మాణమరియు అభివృద్ధి కమిటీ అధ్యక్షులు తోట శివ నాగరాజు (నాని) సెక్రెటరీ ముత్యాల శ్రీనివాస్ (చిన్ని ) అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## మన్యశ్రీ అల్లూరి సీతారామరాజు 126వ జయంతి వేడుకలు.



లింగపాలెం (చింతలపూడి) )ప్రభాతవార్త 4... అల్లూరి సీతారామరాజు 126వ జయంతి సందర్భంగా అఖిలభారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వాసుపత్రి వద్ద ఉన్న అల్లూరి విగ్రహానికి పూలమాలతో నివాళులర్పించారు ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా కోకన్వీనర్ తో ర్లపాటి రాజు మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు మన్యంలో ఉన్న గిరిజనుల కు చదువు నేర్పి ఆలోచన స్ఫూర్తిని పోరాట పటిమను నింపి స్వతంత్ర పోరాటంలో బ్రిటిష్ వారిని గడగడలాడించిన చరిత్ర అల్లూరిది ఉన్నారు అల్లూరి పోరాట స్ఫూర్తితో ఈ రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగ ఉపాధ్యాయ పోస్టుల భర్తీ కోసం సచివాలయాల్లో ఉన్న ఖాళీల భర్తీ కోసం యువత ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు నివాళులర్పించిన వారిలో ఏఐవైఎఫ్ మాజీ నాయకులు మానవతా అధ్యక్షులు పుల్లూరి సోమశేఖర్ ఏఐటియుసి ఏరియా అధ్యక్షులు తొర్లపా టి బాబు సిఐటియు మండల అధ్యక్షులు నత్త వెంకటేశ్వరరావు మానవతా సభ్యులు అప్పారావు ఏఐవైఎఫ్ నాయకులు వడ్డే రామారావు బొల్లవరపు విజయ శేఖర్ నక్క వంశీ తదితరులు పాల్గొన్నారు

## కుక్కలు దాడులో చిన్నారులకు గాయాలు



మొగల్తూరు జూలై 4 ప్రభాతవార్త : మండలం లోని స్థానిక మొగల్తూరు సత్రపాలెం గ్రామంలో సోమవారం జరిగిన కుక్కలు దాడిలో పలువురు చిన్నారులతో సహా ఒక పెద్దాయన కూడా గాయాలయ్యాయి సత్రపాలెం ఇంటి వద్ద ఆటలు ఆడుకుంటున్న పంపిన విధులను బుజం పై గాయపర్స గా ,శీలం శెట్టి లాష్య ప్రియను కాలు పిక్కలు పైన నరసింహస్వామి పొట్టపైన గాయపర్చియి వీరిని హాస్పిటల్ కి తరలించి రెబిస్ ఇంజెక్షన్లు చేయించారు ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామంలో కుక్కలు బాగుండేది చాలా ఎక్కువ గా వుందని పంచాయతీ వారు స్థానిక ఎమ్మెల్యే కలుగజేసుకుని కుక్కలను అరికట్టాలని గ్రామప్రజలు కోరుతున్నారు

## బైక్ ను ఢీకొన్న లారీ - వ్యక్తి దుర్మరణం



పెనుమంట్ర, జూలై-04, ప్రభాతవార్త: బైక్ ను లారీ ఢీకొన్నన సంఘటనలో వ్యక్తి దుర్మరణం పాలైన సంఘటన మండలంలోని కోమటి చెరువు పుంత వంతెన వద్ద మంగళవారం చోటుచేసుకుంది. వివరాలు ప్రకారం ఆలమూరు నుండి వస్తున్న లారీ పసలపూడి నుండి భీమవరం వైపు బైక్ పై వెళుతున్న పోతంశెట్టి బసివి రెడ్డిని ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. దీంతో ప్రమాదం జరిగిన వెంటనే లారీ డ్రైవర్ పరారయ్యాడు. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు పెనుమంట్ర ఎస్సై సురేంద్ర కుమార్ కు సమాచారం అందించగా సంఘటన స్థలానికి చేరుకుని మృతుడు వివరాలు సేకరించి, పసలపూడి గ్రామానికి చెందిన పోత%శీ%శెట్టి బసివి రెడ్డిగా గుర్తించారు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అల్లూరి కి సుమాంజలి వివేకానందుని నివాళులు.



ఆగిరిపల్లి జూలై 4ప్రభాత వార్త.: మన్యంలో స్వతంత్రాగ్ని నిరగిలించిన యోధుడు తెల్లవారి తుపాకీ గుండు కు ఎదుటి నిలిచిన ధీరుడు స్వాతంత్ర సమరవీరుడు భరతమాత ముద్దుబిడ్డ అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా మంగళవారం స్థానిక బిజెపి కార్యాలయం లో చిత్రపటానికి పూలదండ వేసి నివాళులర్పించారు. భారతీయ సనాతన ధర్మ ఔ న్యత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పి సందేశాల ద్వారా భారీ జాతి జాగృతి చేసి అణువులు దేశభక్తిని ధార్మిక శక్తిని చాటిన దేవర్ష స్వామి వివేకానంద వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి అధ్యక్షులు కె. బాబురావు నాయకులు రామారావు వెంగల్ రావు తిరుమల రావు, సలీమ్ భాష తది తరులు పాల్గొన్నారు.

## రాష్ట్రాభివృద్ధి కోసమే విద్యకోసం అధిక నిధులు మంత్రి : కారుమూరి





అత్తిలి – ప్రభాత వార్త :రాష్ట్రం భవిష్యత్తులో ధనిక రాష్ట్రం కావాలనే ధ్యేయంతోనే విద్యకోసం ప్రభుత్వం 67 వేల కోట్లు ఖర్చుచేస్తోందని రాష్ట్ర పౌర సరఫరాల శాఖామంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు .అత్తిలి 1 వ సచివాలయం వద్ద జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమం లో మంత్రి నాగేశ్వరరావు పాల్గొన్నారు .ప్రతి పక్షనేత చంద్రబాబు రాష్ట్ర నిధులను పప్పు బెల్లాలుల ఖర్చుచేస్తున్నారని విమర్శించటంలో ఆర్థంలేదన్నారు .వారి హయాంలో రాష్ట్ర సొమ్మును దోచుకున్నారని విమర్శించారు .దొంగ ఎవరో దొర ఎవరో ప్రజలు తెలుసుకోవాలన్నారు .ఎన్నికలు దగ్గరకు వస్తున్న తరుణంలో ప్రతిపక్షాలు కుట్ర రాజకీయాలకు తెరలేపుతున్నరని కారుమూరి విమర్శించారు .ఈ సందర్భంగా లబ్ది దారులకు పత్రాలు అందచేశారు .ఏఎంసీ చైర్మన్ భరణిప్రసాద్ , ఎంపిపి మక్కా సూర్యారావు , మండల వైసీపీ అధ్యక్షుడు పైబోయిన సత్యనారాయణ, జెడ్పిటిసి అడ్డాల జానకి , జెడ్పి కోఆప్టెడ్ సభ్యుడు హబిబుద్దీన్ , సర్పంచ్ గంటా విజేత నాగరాజు , రంభ సూరిబాబు , మద్దాల శ్రీనివాస్ ,కోరుకొల్లు వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు .



పాలకొల్లులో వంగవీటి మోహనరంగా విగ్రహాన్ని ఆవిష్కరించి ఘన నివాళులు అర్పించిన ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు .పాలకొల్లు ప్రభాతవార్త.

## డెంగ్యూ వ్యాధి పై అవగాహన అవసరం

చాట్రాయి, జులై 4, ప్రభాతవార్త : డెంగ్యూ వ్యాధి పై ప్రజలకు అవగాహన అవసరం అని మండల వైద్యాధికారిణి విజయలక్ష్మి చెప్పారు. డెంగ్యూ మాసోత్సవం సందర్భంగా మండల కేంద్రమైన చాట్రాయిలో మంగళవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. జ్వరం వచ్చిన మూడు రోజులకి తగ్గకుంటే రక్తపరీక్ష చేయించుకోవాలని ఆమె తెలియజేశారు. వ్యాధి లక్షణాలు గురించి కూడా తెలియచెప్పారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, నర్సులు, ఆశా వర్కర్లు ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తారక సత్య టిడిపి సభ్యత్వం రద్దు

భీమవరం జులై 4 ప్రభాతవార్త :రాష్ట్ర పార్టీ అదేశాలనుసారం నర్సాపురం పార్లమెంట్ పాలకొల్లు నియోజకవర్గం టిడిపికి చెందిన యాండ్ర తారక నాగ సత్యనారాయణ ( తారక సత్య ) పార్టీ నియమ నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తిస్తునందున్న పార్టీ సభ్యత్వం నుండి రద్దు చేయడమైనదని పశ్చిమగోదావరి జిల్లా టిడిపి అధ్యక్షురాలు తోట సీతారామలక్ష్మి ప్రకటనలో తెలియజేశారు. పార్టీ నియమ నిబంధనలకు విరుద్ధంగా కార్యకలాపాలు ఎవరు చేసిన వారిపై పార్టీ కఠిన క్రమశిక్షణ చర్యలు తీసుకొనబడునని తెలియజేశారు.

## అందరివాడు వంగవీటి రంగ :మంత్రి కారుమూరి



తణుకు, అత్తిలి– ప్రభాత వార్త: అందరివాడు వంగవీటి మోహనరంగా అని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరావు అన్నారు. వంగవీటి మోహన్ రంగ జయంతి సందర్భంగా వెంకటేశ్వర థియేటర్ ఎదురు రోడ్డులో గల వంగవీటి మోహన్ రంగ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల, పేదలకు నిరంతరం అండగా ఉంటూ వచ్చిన గొప్ప వ్యక్తి వంగవీటి రంగా అని కొనియాడారు. అన్ని వర్గాల ప్రజలు ఆయన చిరస్మరణీయుని గా గుర్తుండిపోయారన్నారు. కొన్ని దుష్టశక్తులు ఆయన్ను కిరాతకంగా దుర్మార్గంగా చంపి వేయటం బాధాకరమన్నారు. వంగవీటి ఆశయాల సాధన కొరకు ప్రతి ఒక్కరు పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా వంగవీటి రంగ అమర్ రహే అంటూ పలువురు నేతలు నినాదాలు చేశారు. రంగ జయంతిని పురస్కరించుకుని స్వీట్లు పంపిణీ చేశారు. పలువురు కాపు సంఘ నాయకులు మాట్లాడుతూ వెంకటేశ్వర థియేటర్ ఎదురుగా ఉన్న సొసైటీ రోడ్డును స్వర్గీయ వంగవీటి మోహన్ రంగ రోడ్డుగా నామకరణం చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరావు చొరవ తీసుకుని వంగా విగ్రహాన్ని ఏర్పాటు చేయడమే కాకుండా రోడ్డుకు కూడా ఆయన పేరు పెట్టడం పట్ల కాపు సంఘం తరపున ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ పట్టణ అధ్యక్షుడు మంగెన సూర్య ,అడ్డాల అనంత బాబు పలువురు కాపు సంఘ నాయకులు పాల్గొన్నారు.

# వైసీపీ ఆధ్వర్యంలో రంగా జయంతి



.అత్తిలి – ప్రభాత వార్త :వంగవీటి మోహనరంగా జయంతి సందర్భంగా మార్కెట్లో గల రంగా విగ్రహానికి వైసీపీ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు .ఏఎంసీ చైర్మన్ భరణి ప్రసాద్ ఎంపిపి మక్కా సూర్యారావు , వైసీపీ మండల అధ్యక్షుడు పైబోయిన సత్యనారాయణ సర్పంచ్ గంటా విజేత నాగరాజ్ , మండల కాపు సంఘ అధ్యక్షుడు కందుల సత్యనారాయణ పట్టణ అధ్యక్షుడు యడ్లపల్లి మణికుమార్ , మద్దాల శ్రీనివాస్ కంకటాల సతీష్ తదితరులు పాల్గొన్నారు .

# గుంటూరు ఎక్స్ప్రెస్ ఆపేయడం ఘోరం



నరసాపురం ప్రభాత వార్త : ప్రభాతవార్త నర్సాపూర్ నుండి గుంటూరు వెళ్ళే ఎక్స్ప్రెస్ రైలును పునరుద్దించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక నరసాపురం రైల్వే స్టేషన్ వద్ద ధర్నా నిర్వహించి టేషన్ డిప్యూటీ సూపరెంట్ రమేష్ బాబు కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కౌరు పెద్దిరాజు మాట్లాడుతూ నరసాపురం నుండి గుంటూరు వెళ్లే ఎక్స్ప్రెస్ ట్రైన్ రోజు ఆరు గంటలకి బయలుదేరి మరలా తిరిగి రాత్రి పది గంటలకి నరసాపురం చేరుకునేది అన్నారు. ఈ ట్రైన్ ని గత నెల 13వ తారీకు నుండి ట్రాక్ రిపేర్ చేస్తున్నాం అని చెప్పి రద్దు చేయడం జరిగిందన్నారు .సుమారు నెలరోజులు కావస్తున్న ఇంతవరకు ట్రాక్ ని రిపేర్ చేసి రైలును పునరుద్ధరించడంలో రైల్వే అధికారులు అలసత్వం తగదన్నారు. పశ్చిమగోదావరి జిల్లా కి ఈ రైలు చాలా ప్రాముఖ్యత కూడుకున్నది . కోనసీమ నుండి నరసాపురం పాలకొల్లు భీమవరం నుండి ఆకివీడు మీదుగా రోజు వేలాదిమంది ప్రయాణం చేసే నరసాపురం గుంటూరు ఎక్స్ప్రెస్ రద్దు చేయడం వల్ల ప్రజానీకం అనేకి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు .ప్రతిరోజు ఆయా ప్రాంతాల నుండి విద్యార్థులు ఉద్యోగులు వ్యాపారస్తులు ఆసుపత్రికి వెళ్లే పేషెంట్లు ఈ ట్రైన్ పైనే ఆధారపడి సులభతరంగా ప్రయాణాలు చేసేవారన్నారు. సుమారు నెల రోజుల నుండి ఈ ట్రైన్ తిరగ పోవడం వల్ల అధిక డబ్బులు పెట్టుకుని బస్సులకి ప్రయాణాలు చేస్తూ అనేక ఆర్థిక ఇబ్బందులను ప్రజానికం ఎదుర్కొంటున్నారన్నారు. తక్షణం నరసాపురం గుంటూరు ఎక్స్ప్రెస్ ట్రైన్ ను పునరుద్దించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి ముచ్చర్ల త్రిమూర్తులు పట్టణ కమిటీ సభ్యులు పొన్నాడ రాము పొగాకు నారాయణరావు నోముల కొండ జలి రామ్మోహన్రావు గుబ్బల చిన్ని కవురు నరసింహస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రంగా , అల్లూరి జయంతి



అత్తిలి – ప్రభాత వార్త :పేద,బడుగు,బలహీనవర్గాల కోసం,కార్మికుల హక్కులకోసం తుదిశ్వాస వరకు పోరాడిన మహోన్నత వ్యక్తి స్వర్గీయ వంగవీటి మోహనరంగా అని మండల తెలుగు దేశం నాయకులు అన్నారు .మోహనరంగా 76 వ జయంతి సందర్భంగా అత్తిలి సంత మార్కెట్ వద్ద గల రంగా విగ్రహానికి తెలుగుదేశం ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అత్తిలి మండల టిడిపి అధ్యక్షుడు ఆనాల ఆధినారాయణరావు, మాజీ ఎఎంసి చైర్మన్ దాసం బాబ్జి,టిడిపి నాయకులు ఆల్తి సత్యనారాయణ, బోడపాటి సూర్యచంద్రరావు, పోలిశెట్టి చందు,కలిగితి దాయనందమూర్తి,బడేటి సత్రామూర్తి పాల్గొన్నారు. అల్లూరి జయంతి అల్లూరి సీతారామరాజు 126 వ జయంతి సందర్భంగా టిడిపి నాయకులు అత్తిలి కెనాల్ రోడ్ లోగల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అత్తిలి మండల టిడిపి అధ్యక్షుడు ఆనాల ఆధినారాయణరావు, మాజీ ఎఎంసి చైర్మన్ దాసం బాబ్జి,టిడిపి నాయకులు ఆల్తి సత్యనారాయణ, బొబ్బిలి మోహన్,మంగిన గణేష్,బోడపాటి సూర్యచంద్రరావు, పోలిశెట్టి చందు,అల్లూరి ధనరాజు,కొండే శ్రీను,ముదునూరి బాలకృష్ణరాజు,కూసంపూడి శ్రీనివాసు,బొర్రా నాగరాజు,గొనగాల సూర్యారాజు,దాసరి నాగరాజు,కలిగితి దాయనందమూర్తి,బడేటి సత్రామూర్తి తదితరులు పాల్గొన్నారు.

## వేల్పూరు , ముద్దాపురం లలో జగనన్న సురక్ష సభలు



తణుకు , అత్తిలి – ప్రభాత వార్త :తణుకు మండలం వేల్పూరు..1 సచివాలయం లో జగనన్న సురక్ష గ్రామసభ సచివాలయం ప్రాంగణం లోజరిగినది. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాలు, వినియోగదారుల శాఖ మంత్రి కారుమురి వెంకట నాగేశ్వర్ రావు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. సచివాలయం లో వాలంటీర్లు 1862 హౌస్ హెూల్డ్స్ గాను 1663 ఇంటింటా తిరిగి సర్వే చేసారు. వివిధ సర్టిఫికేట్ లు కావాలని 1479 అర్జీలు వచ్చాయి. కారుమూరి మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమం ప్రారంభిస్తూ జగనన్న ప్రభుత్వం సుమారు 80 కోట్లు రూపాయల మేర వివిధ సంక్షేమ,అభివృద్ధి పథకాలు పూర్తి చేయటం జరిగినదని వేల్పూరు గ్రామములో నవరత్నాలు పేదలందరికీ ఇల్లు పథకం లో భాగంగా 21.5 కోట్లతో 34.5 ఎకరాలు భూమి సేకరించి 1300 మందికి ఇళ్ళ పట్టాలు పంపిణీ చేయడం జరిగినదని అన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో వారం రోజుల పాటు ప్రతి ఇల్లు జల్లెడ పట్టి వచ్చే మాసాలలో సంక్షేమ పథకాలకు కావలసిన ధృవీకరణ పత్రాలు, 10 రకాముల సర్టిఫికేట్లు ఉచితముగా అందజేయడం గొప్ప పరిణామం అని పేర్కొన్నారు. గ్రామ సభలో మండల ప్రత్యేక అధికారి,ఇంఛార్జి ఎంపిడిఓ పి. శ్రీనివాస్, తహశీల్దార్ పి.యన్.డి. ప్రసాద్,గ్రామ నాయకులు నున్న దుర్గ ప్రసాద్,రెడ్డి సత్యనారాయణ , సొసైటీ పెనుమర్తి వెంకట రమణ, యం.పి.టి.సిలు, మండల కన్వీనర్ రాజేష్ తదితరులు పాల్గన్నారు. ముద్దాపురం సచివాలయం: జగనన్న సురక్ష గ్రామసభ సచివాలయం ప్రాంగణం లోజరిగినది.సచివాలయంలో వాలంటీర్లు 1014 హౌస్ హెూల్డ్స్ గాను 826 ఇంటింటా తిరిగి సర్వే చేసారు. .వివిధ సర్టిఫికేట్లు కావాలని 556 అర్జీలు వచ్చాయి. జెడ్. పి. టి.సి. సభ్యులు .ముల్లముడి ముళ్లపూడి అన్నపూర్ణ దేవి , మండల కన్వీనర్ రాజేష్ , సర్పంచ్ మజ్జి పద్మ, తహశీల్దార్ పి.యన్.డి.ప్రసాద్, ఈ.ఓ.పి.ఆర్.డి.పి.వి.వి.యస్.రాంప్రసాద్,అర్.ఐ భవాని. పాల్గొన్నారు.

# జగనన్న సురక్ష ద్వారా ప్రజలకు మరింత మేలు



చాట్రాయి, జులై 4, ప్రభాత వార్త: జగనన్న సురక్ష పథకం ద్వారా ప్రజలకు మరింత మేలు జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార యూనియన్ చైర్మన్ దేశి రెడ్డి రాఘవ రెడ్డి అన్నారు. చాట్రాయి మండలం చనుబండ గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సేవలు ప్రజలకు మరింత చెరువ కావాలనే ఉద్దేశంతో ఈ పథకానికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రూపకల్పన చేశారని చెప్పారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందకుంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. కుల ఆదాయ ధ్రువ పత్రాలు ఉచితంగా అందజేస్తున్నారని కావలసినవారు తీసుకోవచ్చు అని చెప్పారు. అర్హత ఉండి ఏ పథకం రాకపోయినా ఈ కార్యక్రమంలో తెలియజేస్తే వెంటనే పరిష్కరిస్తామనిచెప్పారు. పార్టీలకు అతీతంగా పాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ప్రజలు అండగా నిలవాలని ఆయన కోరారు. అర్హత ఉన్న ప్రతి వారికి స్వయంగా వాలంటరీ ఇంటికి వెళ్లి పెన్షన్ రాస్తున్నారని, ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలం, ఇళ్లను కూడా జరుగుతున్నాయని చెప్పారు. లక్షలాది రూపాయలు ఖర్చుపెట్టి భూములు కొనుగోలు చేసి ఇళ్ల స్థలాలు పట్టాలు ఇచ్చామని వారందరికీ ఇల్లు మంజూరయ్యాయని అందరూ నిర్మించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ విశ్వనాథరావు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న పథకాల అమలులో ఎటువంటి ఇబ్బందులు వచ్చినా తమ దృష్టికి తీసుకురావాలని తెలియచెప్పారు. రెవెన్యూ పరంగా సమస్యలు పరిష్కారం చేస్తున్నామని ఇంకేమైనా మిగిలి ఉంటే చెప్పాలని కోరారు. ఈ సందర్భంగావైద్యాధికారిణి డాక్టర్ విజయలక్ష్మి హెల్త్ క్యాంపు నిర్వహించగా సచివాలయ ఉద్యోగులుధ్రువపత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎండిఓ దుర్గాప్రసాద్, ఈవోఆర్డి నాగరాజు, పోలవరం సహకార సంఘం అధ్యక్షులు చెలికానిబాబ్జి, సర్పంచ్విస్సంపల్లి జ్యోతి, ఎంపీటీసీ సోనియాబిందు, జల్లేపల్లి పరమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

పెనుమంట్ర, జులై-04, ప్రభాతవార్త: మండలంలో ఓడూరు, నెలమూరు, గ్రామాలలో జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆచంట నియోజకవర్గం పరిశీలకురాలు మేడపాటి షర్మిల రెడ్డి తో కలిసి మాజీ మంత్రివర్యులు, జిల్లా పార్టీ అధ్యక్షులు ఆచంట నియోజకవర్గ శాసనసభ్యులు చెరుకువాడ శ్రీ రంగనాథరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు రేషన్ కార్డు, కుల ఆదాయ ధ్రువీకరణ పత్రాలు లను అందజేసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అనంతరం విప్లవ జ్యోతి అల్లూరి సీతారామరాజు 126వ జయంతి" ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమంలో మొదట అల్లూరి సీతారామరాజు చిత్ర పటానికి పూలమాల వేసి, ఆయనను స్మరించుకోవటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కర్రీ వాసిరెడ్డి (వాసు) సర్పంచ్ బుర్ర రవికుమార్, నెలమూరు సర్పంచ్ కుచ్చర్లపాటి మంగతాయరు,సెకటరీ కావడి సత్యనారాయణ పాల్గొన్నారు.

# ఆసుపత్రి భవనానికి టెండర్ పిలిచినా ముందుకు రాని వైనం



చాట్రాయి, జూలై4, ప్రభాతవార్త : చాట్రాయి మండలం చనుబండ గ్రామంలో నూతనంగా ఆసుపత్రి మంజూరైనప్పటికీ టెండర్ పిలిచినా కాంట్రాక్టర్లు ఎవరు ముందుకు రాని వైనమిది. దాతలు స్థలం ఇస్తే ఆసుపత్రి మంజూరు చేస్తామని ప్రకటించడంతో చనుబండ గ్రామానికి చెందిన ఎన్నారై మల్లె శ్రీనివాస్ 25 లక్షలు వ్యయంతో భూమిని కొనుగోలు చేసి ప్రభుత్వానికి రిజిస్టర్ చేశారు. అయితే భవన నిర్మాణానికి 50 లక్షలు ప్రభుత్వం నిధులు కేటాయించి టెండర్ పిలిచినప్పటికీ నిర్మాణానికి ఎవరు ముందుకు రావడం లేదు. ఇప్పటికే మూడుసార్లు టెండర్ ఇచ్చినప్పటికీ కాంట్రాక్టర్లు ముందుకు రాకపోవడం భవన నిర్మాణం పనులు జరగటం లేదు. జగన్ ప్రభుత్వంలో కాంట్రాక్టులకు డబ్బులు వస్తాయా అనే అనుమానం ఎక్కువ ఉండటంతో ఎవరు ముందుకు రావడం లేదని పలువురు తెలియజేస్తున్నారు. గతంలో టెండర్ పిలిస్తే కాంట్రాక్టర్లు ఎగబడిముందుకు వచ్చి టెండర్ వేసే వారిని ఇప్పుడు ఎవరు కూడా ముందుకు రావటం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికే చాట్రాయి మండలంలో చాలా గ్రామాలలో సచివాలయ భవనాలు మొండి గోడలతో దర్శనమిస్తున్నాయని దీనికి బిల్లులు రాకపోవడమే కారణం అందువల్ల కాంట్రాక్టర్లు వెనుకంజ వేస్తున్నారని పలువురు అంటున్నారు. చనుబండలో ఆసుపత్రి నిర్మాణం అవసరమని ఇది ఎన్నో ఏళ్లుగా ప్రజలు ఎదురుచూస్తున్నారని స్థలం దాత ఇచ్చినప్పటికీ భవన నిర్మాణం చేయకపోవడం వల్ల ఆసుపత్రి మంజూరు ఆగిపోయిందని దీనివల్ల ప్రజలకు ఇబ్బందులు జరుగుతున్నాయని పలువురు ఆవేదన చేస్తున్నారు. భవన నిర్మాణం పూర్తి అయ్యేవరకు అద్దె భవనంలో ఆసుపత్రి కొనసాగించాలని గ్రామస్తులు కోరుతున్నారు. మండలంలో అత్యధిక జనాభా ఉన్న చనుబండ గ్రామంలో ఆసుపత్రి అవసరం ఎంతైనా ఉందని చుట్టుపక్కల గ్రామస్తులు కూడా ఆసుపత్రికి వచ్చే అవకాశాలు ఉన్నాయని ఉన్నతాధికారులు పరిశీలించి ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.

# అల్లూరి స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలి

- డిసిసిబి చైర్మన్ పివిఎల్ నరసింహారాజు
- సీతారామరాజు పురిటిగడ్డలో ఘనంగా అల్లూరి జయంతి వేడుకలు

పాలకోడేరు: ప్రభాత వార్త :( జూలై 4 ): అల్లూరి సీతారామరాజును ఆదర్శంగా తీసుకుని యువత ముందుకు సాగాలని డిసిసిబి చైర్మన్ ఉండి నియోజకవర్గ వైసిపి ఇన్చార్జి పీవిఎల్ నరసింహారాజు పిలుపునిచ్చారు. అల్లూరి పురిటి గడ్డన మోగోల్లులో వైసిపి యువజన విభాగం మండల అధ్యక్షులు పెనుమత్స వెంకటరాజు (బాబు) ఆధ్వర్యంలో అల్లూరి జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక అమ్మవారి ఆలయం నుంచి అల్లూరి విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అల్లూరి విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించి పి విఎల్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల రాధాకృష్ణ,పాల వెంకట స్వామి, గండి శ్రీను, హనుమంతరావు , జాలే సునీత, గౌతమ్ రాజు, బాపిరాజు, నాగారం, హరి ప్రసాద్ , సూర్యనారాయణ, రవికుమార్ రాజు, కనకరాజు, బ్యాంకు బుజ్జి, గోపాల్ కృష్ణంరాజు, చంద్రమౌళి పాల్గొన్నారు.

## అల్లూరి అడుగుజాడల్లో నడవాలి: ఉండి ఎమ్మెల్యే మంతెన రామరాజు


పాలకుడేరు :ప్రభాతవార్త :( జూలై 4 ) : విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని ఉండి ఎమ్మెల్యే మంతెన రామరాజు, మాజీ ఎమ్మెల్యే వేటుకూరి వెంకట శివరామరాజు (కలవపూడి శివ) అన్నారు. టిడిపి ఆధ్వర్యంలో మొగోలులో నిర్వహించిన అల్లూరి సీతారామరాజు వర్ధంతి వేడుకల్లో వారు పాల్గొని అల్లూరి విగ్రహాలకు పూలమాలసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పెనుమత్స శివరామరాజు, టిడిపి మండల అధ్యక్షులు దెండుకూరు ఠాగూర్ కోటేశ్వరరావు, నాయకులు సాంబ్రాణి సంక్రుడు, గాదరాజు శ్రీనివాసరాజు గ్రామస్తులు పాల్గొన్నారు

## జూలై 10 నుండి 20 వరకు జరిగే ఎస్. ఎఫ్. ఐ సైకిల్ యాత్ర



నర్సాపురం ప్రభాతవార్త : జూలై 4 న స్థానిక యు. టి. ఎఫ్ ఆఫీసు నందు భారత విద్యార్థి ఫెడరేషన్ ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ మేరకు జిల్లా కార్యదర్శి పెద్దిరాజు మాట్లాడుతూ అధ్యయనం-పోరాటం అనే నినాదంతో 1970 కేరళ రాష్ట్రంలోని త్రివేంద్రం ప్రాంతంలో ఏర్పడిన ఎస్ఎఫ్ఐ విద్యార్థుల సమస్యలపై అలుపెరగని పోరాటం చేస్తుందని అన్నారు. మా దేహం ముక్కలైనా ఈ దేశాన్ని ముక్కలు కానివ్వమంటూ విద్యార్థుల్లో దేశభక్తిని సామాజిక చైతన్యాన్ని శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడానికి భారత విద్యార్థి ఫెడరేషన్ నిరంతరం కృషి చేస్తుందన్నారు. కానీ ప్రస్తుతం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్య ప్రైవేటీకరణకుముగ్గు చూపుతున్నాయని కేంద్ర ప్రభుత్వం తీసుకొని వచ్చిన ఎన్.ఇ.పీ 2020 దేశంలో ఎక్కడా అమలు చేయకపోయినా ఆంధ్రలో అమలు చేస్తున్నారాన్నరు. దీనిని ఆసరాగా చేసుకుని రాష్ట్రం లో విద్యను ప్రైవేటీకరణ చేయడానికి ప్రభుత్వం అడుగులు వెస్తుందన్నరు. దీని ద్వారా టీచర్ పోస్టులు భర్తీ చేయకపోవడం హాస్టలకు సొంత భవనాలు లేకపోవడం నిధులు కేటాయించకపోవడం వలన విద్యార్థులు నష్టపోతున్నారని అన్నారు. ఈ నష్టాలను విద్యార్థులకు తెలియజేసి చైతన్యపరిచేందుకు భారతదేశ ఫెడరేషన్ పశ్చిమగోదావరి జిల్లా కమిటీ జూలై 10 నుండి 20 తేది వరకు జిల్లా వ్యాప్తంగా సైకిల్ యాత్ర నిర్వహిస్తుందని కావున జిల్లాలో ఉన్న విద్యార్థులు, విద్యావంతులు, పెద్దలు అందరూ కూడా ఈ సైకిల్ యాత్ర జయప్రదం చేయాలని కోరారు. ఎస్.ఎఫ్. ఐ నర్సాపురం పట్టణ కమిటీ అధ్యక్షుడు ఎం.డి జాన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నెంబర్ 77 వలన పేద విద్యార్థులు పీజీ విద్యకు దూరమయ్యేలా చేసిందని అన్నారు అలాగే ఎయిడెడ్ కాలేజీల్లో ప్రైవేటీకరణ ద్వారా జిల్లాలో పేద మధ్యతరగతి విద్యార్థులకు అన్యాయం చేస్తున్నారని అన్నారు. అలాగే సంక్షేమ హాస్టల్ కి మెసేజ్ చేయలేదు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పెంచలేదని ప్రభుత్వం ఇస్తున్న రేట్లకి మార్కెట్లో ఉన్న రేట్లకి చాలా వ్యత్యాసం ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎఫ్. ఐ నాయకులు సాయికృష్ణ , జి.నాని , డి. అనిల్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అల్లూరి జయంతి



పెనుమంట్ర, జులై-04, ప్రభాతవార్త: మండలంలోని మార్టేరు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానంలో విప్లవ జ్యోతి "శ్రీ అల్లూరి సీతారామరాజు 126 వ జయంతి" ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మొదట అల్లూరి సీతారామరాజు చిత్ర పటానికి పూలమాల వేసి, ఆయనను స్మరించుకోవటం జరిగింది. ఈ సందర్భంగా సభకు అధ్యక్షత వహించిన మారుటేరు వ్యవసాయ పరిశోధనా స్థానం ఎ. డి. ఆర్. డాక్టర్ ఎం. భరతలక్ష్మి మాట్లాడుతూ దేన్నినైనా సాధించాలి అనే తపన ఉన్నపుడు ఎంత కష్టమైనా సాధించే వరకూ విడిచిపెట్టకూడదు అని మన్యం వీరుడి జీవిత చరిత్ర ద్వారా గ్రహించాలని విధ్యార్థులకు తెలిపారు. తెలుగు జాతి తెగువకు నిలువెత్తు నిదర్శనం అయిన మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జీవితం తరతరాలకు స్ఫూర్తిదాయకం అని కొనియాడారు. అనంతరం వ్యవసాయ పాలిటెక్నిక్ వైస్ ప్రిన్సిపాల్ డా. యం. రామభద్రరాజు మట్లాడుతూ మహనీయుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు జీవితంలో ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులు, ఇతర శాస్త్ర వేత్తలు అల్లూరి సీతారామరాజు జీవిత విశేషాలను స్మరించుకోవటం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ పాలిటెక్నిక్ బోధనా బోధనేతర సిబ్బంది, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం శాస్త్రవేత్తలు మరియు ఇతర సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## అదృశ్యమైన బాలుని ఆచూకి త్వరలోనే కనుక్కొంటాం...!

### - జిల్లా ఎస్పీ మేరీ ప్రశాంతి




**బుట్టాయగూడెం, జులై 4, ప్రభాతవార్త :** అదృశ్యమైన 11 నెలల గిరిజన బాలుడు కొవ్వాసు సూర్యతేజ ఆచూకీ కనుగొనడానికి సోమవారం నుండే ప్రత్యేక టీమ్‌లు ఎనిమిదింటిని ఏర్పాటు చేశామని ఏలూరు జిల్లా ఎస్పీ మేరీ ప్రశాంతి తెలిపారు. బుట్టాయగూడెం మండలం దొరమామిడి శివారు కొత్త సరుగుడు పునరావాస కాలనీని మంగళవారం ఎస్పీ ప్రశాంతి సందర్శించారు. ఆ బాలుని తల్లిదండ్రులైన వెంకటేశ్వరరావు, రామలక్ష్మీలతో ఈ బాలుడు ఏ విధంగా, ఏ సమయంలో అదృశ్యమయ్యాడు విచారించారు. అనంతరం ఆమె విలేఖరులతో మాట్లాడుతూ జిల్లాలోనే కాకుండా పరిసర జిల్లాల్లోని ముఖ్యమైన ప్రాంతాల్లో కూడా పోలీసులు ప్రత్యేక టీమ్‌లు దర్యాప్తు వేగవంతంగా చేస్తున్నారని తెలిపారు. పోలవరం, జంగారెడ్డిగూడెం డీఎస్పీలు కూడా దర్యాప్తు చేస్తున్నారని తెలిపారు. అతి త్వరలోనే అదృశ్యమైన బాలుడి ఆచూకి కనుగొని తల్లిదండ్రులకు అప్పగిస్తామని ఎస్పీ ప్రశాంతి తెలిపారు. కిడ్నాప్ కేసుగానే నమోదు చేశామన్నారు.

# 6న ప్రపంచ సంక్రమిత వ్యాధుల దినోత్సవం

**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త :** ప్రపంచ పశు సంక్రమిత వ్యాధుల దినోత్సవం ఈ నెల 6వ తేదిన నిర్వహించనున్నట్లు వెటర్నరీ ఏడీ డాక్టర్ పిఎన్‌వీ.శేజీఖనెర్ దొర మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జంగారెడ్డిగూడెం ప్రాంతీయ పశువైద్యశాలలో రాబిస్ వ్యాధి టీకాలు వేయడమే కాకుండా అవగాహన సదస్సు నిర్వహిస్తున్నామన్నారు. జంగారెడ్డిగూడెం పరిసర గ్రామల ప్రజలు, కుక్కల యజమానులు కుక్కలకు రాబిస్ వ్యాధి నిరోధక టీకాలు ఉచితంగా వేస్తామని, ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు.

# పంచాయతీ కార్మికులపై వేధింపులు, ఆపాలి కలెక్టరేట్ వద్ద నిరసన

భీమవరం జూలై 4 ప్రభాతవార్త : పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, వారిపై వేధింపులు తొలగింపులు ఆపాలని ఆంధ్రప్రదేశ్ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్( సిఐటీయు అనుబంధం ) ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఇంటి వెంకటేశ్వరరావు, జిల్లా గౌరవ అధ్యక్షులు ఎమ్. ఆంజనేయులు మాట్లాడుతూ పెనుగొండ మండలం మొలపర్రు, పాలకోడేరు మండలం మోగోలు గ్రామాలలో గత 15 ఏళ్లుగా పనిచేస్తున్న ట్యాంక్ వాచర్లు, ఎలక్ట్రిషన్ లను పనిలోకి రావద్దంటూ, కొత్త వాళ్లను పెట్టుకుంటామంటూ వేధింపులకు గురి చేస్తున్నారని అన్నారు. గత 15 ఏళ్ల నుంచి పని చేస్తున్న వారిని పనిలోంచి తీసివేస్తే వారి కుటుంబాలు ఎలా బ్రతకాలని వారు ప్రశ్నించారు. హైకోర్టు ఉత్తర్వులు ప్రకారం గతం నుంచి ఎవరైతే పని చేస్తున్నారో టెండర్ తో నిమిత్తం లేకుండా వారినే కొనసాగించాలని ఉన్నప్పటికీ కార్మికులపై ఇలా వేధింపులకు దిగటం సరికాదని అన్నారు. జిల్లా అధికారులు స్పందించి సమస్యను పరిష్కారం చేయాలని కోరారు. జిల్లాలో కొన్ని పంచాయితీలలో వేతన బకాయిలు ఉన్నాయని, యూనిఫామ్ లు, చెప్పులు, ఆయిల్, సబ్బులు, గుర్తింపు కార్డులు ఇవ్వాల్సి ఉన్నప్పటికీ అమలు జరగటం లేదని అన్నారు. పంచాయతీ కార్మికులు గా కొంతకాలం పని చేయించుకుని తరువాత మాన్పించేసేటువంటి పరిస్థితి ఉన్నదని దీనివల్ల ఆయా కుటుంబాలు ఇబ్బందులు పడతాయని అన్నారు. పంచాయతీలలో వివిధ రకాల సేవలను ప్రజలకు అందిస్తున్న కార్మికులపై బెదిరింపులు తొలగింపులు లేకుండా చర్యలు తీసుకోవాలని, కనీస వేతనాలు అమలు చేయాలని వారు కోరారు. అనంతరం జిల్లా అధికారికి వినపత్రం అందజేశారు.



ఈ కార్యక్రమంలో పాలకోడేరు మండలం నాయకులు కృష్ణంరాజు, అత్తిలి మండల నాయకులు గిరి, పెనుగొండ మండల నాయకులు నాగార్జున, బాబు తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా జగనన్న సురక్ష శిబిరాలు - పరిష్కారమవుతున్న ప్రజా సమస్యలు



తాడేపల్లిగూడెం,జూలై04,ప్రభాతవార్త : రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, దేవదాయ,ధర్మాదాయ శాఖా మంత్రి కొట్టు సత్యనారాయణ ప్రాతినిథ్యం వహిస్తున్న తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో జగనన్న సురక్ష శిబిరాలు ముమ్మరంగా జరుగుతున్నాయి. వందలు, వేల సంఖ్యలో ప్రజా సమస్యలకు పరిష్కారం లభిస్తుంది. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించేందుకు, అవసరమైన ధృవపత్రాలు ఉచితంగా అందజేసేందుకు ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమాన్ని రూపొందించారు. ఇందులో భాగంగా ప్రతీ ఇంటికి వెళ్లి కుటుంబాల వారీగా అందుతున్న సంక్షేమ పథకాలు, ఇంకా అర్హత కలిగి ఎవరికైనా అందట్లేదా..అలాగే ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయా అని సర్వే నిర్వహిస్తున్నారు. దీనికి ముందు ప్రతీ సచివాలయం పరిధిలోను వాలంటీర్లు, సచివాలయం ఉద్యోగులు, కన్వీనర్లు, గృహ సారధులకు సమావేశం నిర్వహించి జగనన్న సురక్ష పై అవగాహన కల్పిస్తున్నారు. అనంతరం వీరు బృందాలుగా ఏర్పడి గృహ సందర్శన చేసి అవసరమైన వారికి టోకెన్లు జారీ చేస్తున్నారు. సరిగ్గా ఇంటిని సందర్శించిన ఏడు రోజుల అనంతరం సంబంధిత సచివాలయంలో ఒక రోజు పాటు జగనన్న సురక్ష శిబిరాన్ని నిర్వహిస్తున్నారు. అందులో సమస్యలు పరిష్కరించి అవసరమైన ధృవపత్రాలను అందజేస్తున్నారు. ఈ విధంగా మంగళవారం తాడేపల్లిగూడెం పట్టణంలోని 4,5,6 వార్డులకు సంబంధించి జగనన్న సురక్ష శిబిరాలు జరిగాయి. 4వ వార్డు సచివాలయంలోను, 5,6 వార్డులకు సంబంధించి శ్రీ బలుసులమ్మ అమ్మ వారి కళ్యాణ మండపం లోను శిబిరాలు నిర్వహించారు. మునిసిపల్ కమిషనర్ డాక్టర్ అనపర్తి శామ్యూల్ ఆధ్వర్యంలో ఈ శిబిరాలు జరిగాయి. మునిసిపల్ మాజీ వైస్ చైర్మన్, టు టౌన్ కన్వీనర్ కర్రి భాస్కరరావు, వన్ టౌన్ కన్వీనర్ కొలుకులూరి ధర్మరాజు, టిఎల్ఎఫ్ ప్రెసిడెంట్ బోళం రామలక్ష్మి, వార్డు ఇన్‌ఛార్జులు బోళం రమణ, శానం రామకృష్ణ, పైబోయిన వైదేహి, మద్దుల ప్రసాద్, వాలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు, కన్వీనర్లు, గృహ సారధులు తదితరులు పాల్గన్నారు.

# జంగారెడ్డిగూడెం మున్సిపాల్టీలో జగనన్న సురక్ష క్యాంపులు

**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త :** ప్రజల వద్దకే సీఎం జగన్మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు అందిస్తున్నారని చింతలపూడి ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా అన్నారు. జంగారెడ్డిగూడెం పురపాలక సంఘ పరిధిలోని ఒకటవ సచివాలయం వారికి మంగళవారం జగనన్న సురక్ష క్యాంపు జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభకు చైర్‌పర్సన్ బత్తిన నాగలక్ష్మి అధ్యక్షత వహించగా, కమిషనర్ భవానీప్రసాద్ సభను నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే ఎలీజా మాట్లాడుతూ సచివాలయ వ్యవస్థ ద్వారా వలంటీర్ల ద్వారా సింగిల్ విండో ద్వారా అన్ని సంక్షేమ కార్యక్రమాలు, పథకాలు ప్రజలకు అందుతున్నాయన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి, 2014 నుంచి 2019 వరకు రాష్ట్రాన్ని పాలించిన చంద్రబాబు ఈ పథకాలు ఎందుకు ప్రవేశపెట్టలేకపోయారని ప్రశ్నించారు. సీఎం జగన్ వలంటీర్ల ద్వారా ముందుగా ఇంటింటికి సర్వే చేయించి సేవలందిస్తున్నారన్నారు. ఈ విధంగా దేశంలోనే కాదు... ప్రపంచంలో ఎక్కడా సీఎం జగన్ లాగా సంక్షేమ పథకాలు అందజేయడం లేదన్నారు. చంద్రబాబు, లోకేష్, పవన్‌లు మేం



ఈ విధంగా చేస్తామని ప్రజలకు చెప్పడం లేదని ఎద్దేవా చేశారు. సీఎం జగన్ నీకు మేలు జరిగిందంటే నాకు ఓటు వేయమని అడుగుతున్నారన్నారు. నాకు ఓటు వేయమని ఏ నాయకుడైనా అడుగుతున్నారా ? అని ప్రశ్నించారు. ఈ జగనన్న సురక్ష ఆరంభం కాదు. ఈ సేవలు కొనసాగుతాయని ఎమ్మెల్యే ఎలీజా తెలిపారు. మున్సిపల్ చైర్‌పర్సన్ నాగలక్ష్మి మాట్లాడుతూ జగనన్ననే తిరిగి సీఎం చేసుకోవాలన్నారు. కమిషనర్ భవానీప్రసాద్ మాట్లాడుతూ ఒకటవ సచివాలయం పరిధిలోని 1, 2 వార్డుల్లో అమలవుతున్న సంక్షేమ పథకాలను వివరించారు. తొలుత పట్టణ వైసీపీ అధ్యక్షుడు పీపీఎన్.చంద్రరావు సీఎం జగన్మోహన్‌రెడ్డి జగనన్న సురక్ష క్యాంపు సందేశాన్ని చదివి వినిపించారు. మున్సిపల్ సచివాలయాల కన్వీనర్ చలమాల శ్రీనివాస్ మున్సిపాల్టీలో 90 శాతానికి పైగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. సమావేశంలో తహసీల్దార్ స్లీవ జోజి, కౌన్సిలర్లు పెసరగంటి గంగ, ముప్పాని రమణ, జిల్లా యువజన సంఘం అధ్యక్షుడు పడమటి గిరిబాబు, సచివాలయాల కన్వీనర్లు గెద్దాడ శ్రీనివాసరావు, పెసరగంటి త్రిమూర్తులు తదితరులు ప్రసంగించారు. సమావేశంలో వైస్‌చైర్‌పర్సన& కంచర్ల వాసవీ రత్నం, కౌన్సిలర్లు నేకూరి కిషోర్, ఉగ్గం దుర్గాప్రసాద్, సంకు కిషోర్, ఎల్‌వీఆర్ సేవల అభ్యర్థన, ఆధార్ నమోదు, అరీష్టుల పరిశీలన, అర్జీల నమోదు, ఫిర్యాదుల స్వీకరణ కేంద్రాలతో పాటు ప్రథమ చికిత్స కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. సమావేశంలో వైసీపీ నాయకులు బత్తిన చిన్న, ఎలక్ట్రికల్ ఈఈ రాధాకృష్ణ, డీఈ సుబ్బారావు, సీఐ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు రోటరీ కృషి



**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త :** పర్యావరణ పరిరక్షణకు అంతర్జాతీయ రోటరీ కృషిలో భాగస్వాములవుతామని రోటరీ జంగారెడ్డిగూడెం అధ్యక్షుడు రొంగల దేవీప్రసాద్ (కోకిల) అన్నారు. మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో మంగళవారం పర్యావరణ పరిరక్షన ఆవశ్యకతను విద్యార్థులకు అందించడానికి రోటరీ కృషి చేస్తుందని దేవీప్రసాద్ వివరించారు. తమ వంతుగా వివిధ ప్రాంతాల్లో, ప్రదేశాల్లో 365 మొక్కలు నాటనునానమని తెలిపారు. ఉన్నత పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. కార్యదర్శి బవిరిశెట్టి హనుమాన్ తిలక్ మాట్లాడుతూ ఈ మొక్కలను గుర్వాయిగూడెంకు చెందిన ఆదర్శ రైతు దల్లి రామాంజనేయరెడ్డి అందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు గ్లోరి ప్రశాంతి, రోటరీ ఉపాధ్యక్షుడు ఊడా రాంగోపాల్, కేవీఎల్ఎన్.ధనకుమార్, కె.నాగేశ్వరరావు, పి.రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం అల్లూరి సీతారామరాజు జయంతిని పురస్కరించుకుని స్థానిక అల్లూరి సీతారామరాజు మున్సిపల్ పార్కులో సీతారామరాజు విగ్రహాశ్రీనికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## సంక్షేమ పథకాలు అర్హులకు అందించడమే జగనన్న సురక్ష లక్ష్యం : జడ్పీ చైర్మన్

ప్రభాతవార్త-ఏలూరు : సంక్షేమ పథకాలను నూరుశాతం అర్హులకు అందించడమే 'జగనన్న సురక్ష' కార్యక్రమం ప్రధాన లక్ష్యమని జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ అన్నారు. పెదపాడు మండలం సత్యవోలు గ్రామంలోని ఘంటా వెంకట కనకం పార్వతమ్మ కల్యాణ మండపంలో మంగళవారం 'జగనన్న సురక్ష' కార్యక్రమంలో పాల్గొని ప్రజలను ధ్రువీకరణ పత్రాలను చైర్ పర్సన్ అందించారు. ఈ సందర్భంగా ఘంటా పద్మశ్రీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమ్మఒడి, రైతుభరోసా, పెన్షన్లు, జగనన్న విద్యాదీవెన, వసతి దీవెన, ఆసరా, వంటి ఎన్నో సంక్షేమ పథకాలను పేదవారి సంక్షేమానికి అమలు చేస్తున్నదన్నారు. అర్హత ఉండి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు పథకాలు పేదవారిని గుర్తించి పథకాలు మంజూరు కాకపోవడానికి గల కారణం తెలుసుకుని, వారికి అవసరమైన ధ్రువీకరణ పత్రాలను ఉచితంగా అందించి సంక్షేమ పథకాలను అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. కుల, మత, ప్రాంతాలకు, పార్టీల కతీతంగా సంక్షేమ ఫలాలను అర్హులైన పేదలందరికీ అందిస్తున్న ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. పెదపాడు మండలంలో ఇల్లు లేని ప్రతీ నిరుపేదకు పక్కా గృహం అందించామన్నారు. వైఎస్ఆర్సిపి బిసి సెల్ జిల్లా అధ్యక్షులు ఘంటా ప్రసాదరావు మాట్లాడుతూ గతంలో ఎన్నడూ జరగని రీతిలో ప్రస్తుత ప్రభుత్వ హయాంలో సత్యవోలు గ్రామంలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. సత్యవోలు గ్రామంలో అమ్మఒడి, రైతు భరోసా, డ్వాక్రా మహిళలకు రుణ మాఫీ కార్యాక్రమం ద్వారా 3.33 కోట్ల రూపాయలు అందించడం జరిగిందన్నారు. నాడు-నేడు కార్యక్రమం ద్వారా కోటి



రూపాయలతో ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. కార్యక్రమంలో మండలాధ్యక్షురాలు బత్తుల రత్నకుమారి, సర్పంచ్ రంభ ఉ మామహేశ్వరి, జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఆళ్ళ సతీష్ చౌదరి, వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు అప్పన్న ప్రసాద్, మండల సచివాలయాల కన్వీనర్ గోపి, ప్రభృతులు ప్రసంగించారు. అనంతరం జగనన్న సురక్ష కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్న ధ్రువీకరణ పత్రాలను ప్రజలకు జిల్లా పరిషత్ చైర్మన్ ఘంటా పద్మశ్రీ అందించారు. కార్యక్రమంలో తహసీల్దార్ విజయకుమార్ రాజు, ఎంపిడిఓ ఎస్.నిర్మల జ్యోతి, సొసైటీ అధ్యక్షులు అక్కినేని రాజశేఖర్, ప్రభృతులు పాల్గొన్నారు.

## కొల్లేరు గ్రామాల్లో రీ సర్వే వేగవంతం చేయండి : కలెక్టర్ వెంకటేష్ వెల్లడి



ప్రభాతవార్త-ఏలూరు : కొల్లేరు గ్రామాల్లో రీసర్వే పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో కొల్లేరు గ్రామాల్లో రీసర్వే పై సంభందిత ఎమ్మార్వోలు, సర్వేయర్లతో జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణి తో కలిసి కలెక్టర్ సమీక్షించారు. దాదాపు వందేళ్ల తర్వాత ఆధునిక టెక్నాలజీ ఉపయోగించి రాష్ట్ర ప్రభుత్వం రీసర్వే చేపట్టిందని, ఇది దృష్టిలో పెట్టుకుని సంబంధిత అధికారులు అందరూ రీసర్వే పనులను వారికి కేటాయించిన గ్రామాలను నిర్దేశించిన తేదిలోపు పూర్తి చేయాలన్నారు.ఓ ఆర్ ఐ(ఆర్తో రెక్టిఫైడ్ ఇమేజెస్) వచ్చిన గ్రామాల్లో వెంటనే గ్రౌండ్ ట్రూతింగ్ చేయాలని అన్నారు.మ్యుటేషన్ కి ఫామ్ 8 నోటీసులను జారీ చేసి వాటిని పరిశీలించాలి అని అన్నారు.క్షేత్ర స్థాయిలో ఏవైనా సమస్యలు ఎదురైతే సాధ్యమైనంత త్వరగా పరిష్కరించుకోవాలి అన్నారు. 13 నోటిఫికేషన్ వీలైనంత త్వరగా జారీచేయాలని అన్నారు. ఈ సమావేశంలో ఏడి సర్వే వెంకటేశ్వర రావు, ఏలూరు, దెందులూరు, భీమడోలు, నిడమర్రు, ఉంగుటూరు, మండవల్లి, కైకలూరు మండలాల ఎమ్మరోలు, విలేజ్ సర్వేయర్లు పాల్గొన్నారు.

## సామ్రాజ్యవాదం, దోపిడీ పై అల్లూరి తిరుగులేని పోరు....

భీమవరం జులై 4ప్రభాతవార్త : బానిసత్వం లో మగ్గుతున్న దేశానికి స్వరాజ్యం, సమ సమాజం తీసుకురావడానికి చిన్న వయసులోనే సామ్రాజ్యవాద, వలసవాద ప్రభుత్వమైన బ్రిటిష్ ఇండియా పై సాయుధ పోరాటం చేసిన తొలితరం నాయకులలో అల్లూరి సీతారామరాజు ఒకరని అల్లూరి సీతారామరాజు భగత్ సింగ్ సేవా విజ్ఞాన కేంద్రం ట్రస్ట్ చైర్మన్ బి.బలరాం అన్నారు. అల్లూరి సీతారామరాజు భగత్ సింగ్ వైద్య సహాయ కేంద్రం (సుందరయ్య భవనం)వద్ద సీతారామరాజు 126వ జయంతి సందర్భంగా ఆయనకు ఘనంగా నివాళులర్పించారు.. దేశభక్తుడైన అల్లూరి సాహసం, సంకల్పం నకు ప్రతీక అన్నారు.. చిన్న వయసులోనే ప్రాణత్యాగం చేసిన అల్లూరి విప్లవ జ్యోతిగా , త్యాగశీలిగా అందరికీ ఆదర్శంగా నిలిచారని అల్లూరికి, అయనతో కలిపి పోరాటం చేసిన వేగిరాజు అగ్గిరాజు, గంటందొర, మల్లుదొర తదితర ఉద్యమ కారులకు, ప్రాణాలర్పించిన వారికి ఘనంగా నివాళులర్పించారు .. ది భీమవరం ఆర్కెస్ట్రా కళాకారుల అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు



సిహెచ్ మోహన్ మాట్లాడుతూ స్వతంత్ర సమరయోధులు, విప్లవ కారులు ఎంతో ధైర్యంతో, చైతన్యంతో దేశానికి స్వతంత్రం తీసుకురావడానికి, సంఘ సంస్కరణకు క్రృషి చేశారన్నారు. అయితే నేడు రాష్ట్రంలో దేశంలో చైతన్యం తగ్గిపోతుంద న్నారు చైతన్యం, భావ ప్రకటన లేకపోతే సమాజం స్వేచ్ఛ,అభివృద్ధిలో వెనకబడిపోతుందన్నారు . ఈ సందర్భంగా కళాకారులు తెలుగువీర లేవరా.. దీక్షబూని సాగరా అనే ప్రముఖ ఉద్యమ గేయాన్ని ఆలపించారు ఈ కార్యక్రమంలో వి.రాధాకృష్ణ ,జి. రఫాయేలు ఆర్కెస్ట్రా అసోసియేషన్ అధ్యక్షులు జి .చక్రవర్తి పి. రాజేష్ ,ఎన్ రమేష్ తదితరులు పాల్గొన్నారు

## ఏలూరులో జగన్నాథుడి ఆలయ నిర్మాణానికి సహకారం అందిస్తా : తపన చౌదరి వెల్లడి

ప్రభాతవార్త-ఏలూరు : ఏలూరులో నిర్మించే జగన్నాథ స్వామి ఆలయ నిర్మాణానికి తపన ఫౌండేషన్ తరపున తమ వంతు సహకారం అందిస్తామని తపన ఫౌండేషన్ వ్యవస్థాపకులు, బిజెపి ఏలూరు పార్లమెంట్ కన్వీనర్ గారపాటి సీతారామాంజనేయ చౌదరి అన్నారు. ఏలూరు అశోక్ నగర్ లోని శ్రీ జగన్నాథ మందిరం ఆధ్వర్యంలో శ్రీ జగన్నాథ స్వామీ వారి రథయాత్ర మంగళవారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. జగన్నాథ స్వామి వారి రథ యాత్ర ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన సీతారామాంజనేయ చౌదరి, రేణుకా దంపతులు, కో-ఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబులు పూరి జగన్నాథ్ ఆలయంలో సాంప్రదాయం ప్రకారం నిర్వహించే బంగారు చీపులతో రథయాత్ర మార్గాన్ని శుభ్రం చేశారు. అనంతరం స్వామివారి రథయాత్రను ప్రారంభించారు. అశోక్ నగర్ జగన్నాథ




మందిరం నుండి ప్రారంభమైన రథయాత్ర పట్టణ ప్రధాన వీధుల గుండా రామకోటి వరకు హరే రామ హరే కృష్ణ నామ సంకీర్తనతో సాగింది. ఈ సందర్భంగా గారపాటి చౌదరి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ లక్ష్మణరావు, గొల్లపూడి శ్రీ జగన్నాథ మందిరం ప్రెసిడెంట్ శ్రీమాన్ దయానిధి దాస్ ప్రభు జీ, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఐసిసి టాప్‌రికార్డు సాధించిన
# చమరి ఆటపట్టు!



**న్యూఢిల్లీ:** న్యూజిలాండ్‌తోవన్డే సిరీస్‌లో రెండుసెంచరీలు బాది శ్రీలంక మహిళల జట్టు కెప్టెన్ చమరి ఆటపట్టు వన్డే ర్యాంకింగ్స్‌లో టాప్ ప్లేస్ లోకి దూసుకువెళ్లింది. ఆరుస్థానాలు ఎగబాకి అగ్రస్థానంలో నిలిచింది. ఈ క్రమంలోనే వన్డే ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో నిలిచిన తొలిశ్రీలంక మహిళాక్రికెటర్‌గా చరిత్రసృష్టించింది. ఓవరాల్‌గా ఈ ఘనత సాధించిన రెండో శ్రీలంక క్రికెటర్గఆ నిలిచింది. ఇంతకుముందు సనత్‌జయసూర్య వన్డే ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో నిలిచిన తొలి శ్రీలంక మహిళా క్రికెటర్‌గా రికార్డు సాధించింది. ఓవరాల్‌గా ఈఘనత సాధించిన రెండో శ్రీలంక క్రికెటర్‌గా నిలిచింది. అంతకుముందుసనత్‌జయసూర్య వన్డే ర్యాంకింగ్స్‌లో టాప్ ప్లేస్‌ను దక్కించుకున్నాడు. భారత క్రికెటర్లు హర్మన్‌ప్రీత్‌కౌర్ 716పాయింట్లతోను, స్మృతి మంధాన 714 పాయింట్లతోనూ ఒక్కోస్థానం కిందకువెళ్లి వరుసగా ఆరు ఏడు స్థానాల్లో నిలిచారు. ఇక బౌలింగ్ విభాగంలో సోఫి ఎకిల్‌స్టోన్ 751 పాయింట్లతో టాప్‌లో ఉంది. భారత స్పిన్నర్ రాజేశ్వరి గైక్వాడ్ 617 పాయింట్లతోను, ఆల్‌రౌండర్ దీప్తిశర్మ 751పాయింట్లతో వరుసగా ఎనిమిది, పది స్థానాల్లో ఉన్నారు. ఆల్‌రౌండర్ల జాబితాలో హేలీ మాథ్యూస్ వెస్టిండీస్ క్రికెటర్ 382 పాయింట్లతో అగ్రస్థానంలో ఉంది. దీప్తిశర్మ 322 పాయింట్లతో ఆరోస్థానంలో నిలిచింది. టి20 ర్యాంకింగ్స్‌లో తాహిలా మెక్‌గ్రాత్ 807 పాయింట్లతో టాప్‌లో కొనసాగుతుండగా స్మృతి మంధాన 722 పాయింట్లతోమూడోస్థానంలో ఉంది. బౌలింగ్ ర్యాంకింగ్స్‌పరంగాచూస్తే దీప్తిశర్మ 729 పాయింట్లతో ఒకస్థానం ఎగబాకి నాలుగో స్థానానికి చేరుకుంది.

## బెయిర్‌స్టో స్టంపౌట్‌పై
# ప్రధానుల సంవాదం!



**న్యూఢిల్లీ:** ఇంగ్లండ్ వికెట్‌కీపర్ జానీ బెయిర్‌స్టో స్టంపౌట్ వివాదం ఇంగ్లండ్ ఆసీస్‌జట్లమధ్య పెద్దచిచ్చుపెట్టింది. ఇరుదేశాల మాజీలు, ఫ్యాన్స్ విడిపోయి దుమ్మెత్తిపోసుకున్నారు. ఇపుడు ఇరుదేశాలప్రధానులు ఈఘటనలపై స్పందించాల్సిన పరిస్థితి ఏర్పడింది. బ్రిటన్‌ప్రధాని రిషిసునక్ తమ ఆటగాళ్లను కొనియాడారు. క్రీడాస్ఫూర్తికి విరుద్ధంగా వ్యవహరించి సాధించే విజయం తమకు అవసరం లేదని తెలిపిన బెన్‌స్టోక్స్ వ్యాఖ్యలను రిషిసునక్ మెచ్చుకున్నారు. బ్రిటన్‌ప్రధాని కార్యాలయం ఒక ప్రకటన విడుదలచేసింది. ఆసీస్ తరహాలో విజయం సాధించాలని అనుకోమని ఈప్రకటనలో వెల్లడించింది. దీనిపై ఆసీస్‌ప్రధాని అంథోని అల్బనీస్ ఘాటుంగా స్పందించారు. తమ జట్టుకు అండగా నిలిచి ప్రశంసలు కురిపించారు. అదే ఆసీస్‌పూర్వవైభవాన్ని గుర్తుచేస్తూ విజయాలు సాధిస్తూనే ఉంది. వాళ్ల విజేతలుగా తిరిగిరావాలని కోరుకుంటున్నట్లు తెలిపాడు. విజేతలుగా తిరిగి వచ్చే మా ఆటగాళ్లకు ఘనస్వాగతం పలికేందుకు సిద్ధంగా ఉన్నామని, ఇప్పటికే ఆసీస్ మహిళల జట్టు అద్భుత విజయం సాధించిందని పేర్కొన్నారు.

## బెయిర్‌స్టో ఔట్‌పై
# ట్రావిస్‌హెడ్ సంచలనం!



**లండన్:** యాషెస్‌సిరీస్‌ను బెయిర్‌స్టోరనౌట్ బాగా వేడెక్కించింది. ఇంగ్లండ్ ఆసీస్ మాజీ దిగ్గజాలుకూడా తమతమ జట్లకు మద్దతుగా వాదనలు చేసారు. రెండుదేశాలప్రధానుల మధ్య కూడా సంవాదం నెలకొంది. ఆసీస్‌స్టార్‌ట్రావిస్ హెడ్‌షాకింగ్ సమాచారం ప్రకటించాడు. ఇలా ఔట్‌చేయాలనిముందుగా బెయిర్‌స్టోనే ప్రయత్నించాడని అన్నాడు. ఇంగ్లీష్‌మీడియా అంతా కలిసి బెయిర్‌స్టోను అన్యాయంగా ఔట్ చేసారని, ఇది క్రీడాస్ఫూర్తికి విరుద్ధమని తెగ గొడవ చేస్తున్నారన్నాడు. అయితే అసలు దీనంతటికీ కారణం బెయిర్‌స్టోనే అని ట్రావిస్ హెడ్ మాటలు వింటే అర్థం అవుతోంది. బెయిర్‌స్టో ఔట్ అయినపుడు ట్రావిస్ హెడ్‌వెళ్లి ఆతడితో ఏదో మాట్లాడాడు. అదేమిటో ఇంటర్వ్యూలో చెప్పిన హెడ్ సంచలనం సృష్టించాడు. యాషెస్ తొలిటెస్టులో కూడా ఇలాంటి ఘటనే జరిగిందని, తనను బెయిర్‌స్టో ఇలాగే ఔట్‌చేసేందుకు ప్రయత్నించాడని హెడ్ చెప్పాడు. బెయిర్‌స్టో ఇలా ఔట్ అవగానే తనకు అదేవిషయం గుర్తువచ్చిందని హెడ్ అన్నాడు. తొలిటెస్టులో బెయిర్‌స్టోతనను ఇలాగే ఔట్‌చేస్తానని బెదరించాడని అన్నాడు. ఈ క్రమంలోనే జానీ బెయిర్‌స్టోతో తన సంభాషణలు బయటపెట్టాడు. ఔట్‌అయినందుకు జానీ అంత సంతోషంగా లేడని, అప్పుడు తాను గత వారం జరిగిన ఘటనను ఆతనికి గుర్తుచేసానని ఓవర్ అయిపోవడంతో నేనుక్రీజువదిలి ముందుకొచ్చానని, అంతలోనే ఔట్‌చేస్తారనే భయంతో మళ్లీ బ్యాట్‌ను క్రీజులో పెట్టేశానన్నాడు. అపుడు జానీనీ చూసి ఇపుడు కూడా వికెట్లు కూల్చి ఔట్ అంటావా అని అడిగానని, కచ్చితంగా అదే చేస్తా అంటూ నన్ను వెదిరించి ఆవలి ఎండ్‌కువెళ్లాడని హెడ్ పేర్కొన్నాడు. ఇపుడు అదే తరహాలో బెయిర్‌స్టోను ఔట్‌చేస్తే అందరూ పెద్ద తప్పు అంటున్నారని విమర్శించారు. అదే మ్యాచ్‌లో ఆసీస్ బ్యాటర్ మార్నస్ లబుషేన్‌ను అలెక్స్‌క్యారీలాగే బెయిర్‌స్టో ఔట్‌చేయడానికి ప్రయత్నించిన విడియోకూడా బయటకు వచ్చింది. ఇదంతాచూసిన ఫ్యాన్స్ అందుకే బెయిర్‌స్టోను ఆసీస్ అలా ఔట్‌చేసిందని అంటున్నారు.

## ఎమర్జింగ్ ఆసియాకప్‌కు
# భారత్ జట్టు ఎంపిక



**న్యూఢిల్లీ:** ఏసిసి మెన్స్ఎమర్జింగ్ టీమ్ ఆసియా కప్ 2023కి భారత్ జట్టును ప్రకటించారు. వన్డేఫార్మాట్‌లోనిర్వహించే ఈ టోర్నీకి జూనియర్ క్రికెట్‌కమిటీ 15 మంది సభ్యులతోకూడిన ఇండియా ఏ జట్టును ఎంపికచేసింది. మరో నలుగురికి స్టాండ్‌బై ప్లేయర్లుగా అవకాశం ఇచ్చింది. ఎనిమిది దేశాలమధ్య ఇండియా ఏజట్టుకు యశ్‌ధుల్ కెప్టెన్‌గా ఉంటాడు. అభిషేక్‌శర్మ వైస్‌కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. తెలుగు క్రికెటర్ నితీష్‌కుమార్‌రెడ్డికి కూడా జట్టులో చోటు లభించింది. ఈ టీమ్‌కి సితాంషుకొటక్ హెడ్‌కోచ్‌గా వ్యవహరిస్తున్నాడు. జులై 13నుంచి 23వరకూ శ్రీలంకలోని కొలంబోలో ఎమర్జింగ్ ఆసియాకప్ 2023 నిర్వహించేందుకు షెడ్యూలు ఖరారుచేసారు. ఇందులోగ్రూప్‌బిలో భారత్‌తోపాటు నేపాల్ యుఎఇ, పాకిస్థానేజట్టు, శ్రీలంక బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్, ఒమన్ ఎ జట్లు గ్రూప్‌ఏలో ఉన్నాయి. ఇరుగ్రూపులలో తొలిరెండుస్థానాల్లో నిలిచిన రెండు జట్లు సెమీఫైనల్‌కు అర్హత సాధిస్తాయి. భారత జట్టులో సాయిసుదర్శన్, అభిషేక్‌శర్మ, నికన్‌జోస్, ప్రదోష్‌రంజన్‌పాల్, యశ్‌ధుల్, రియాన్‌పరాగ్, నిశాంత్‌సంధు, ప్రభ్‌షిమ్రన్‌సింగ్, ధ్రువ్‌జురెల్ మానవ్‌సుతార్, యువరాజ్‌సింహ్‌దోడియా, హర్షిత్‌రాణా, ఆకాశ్‌సింగ్, నితీష్‌కుమార్‌రెడ్డి, రాజ్‌వర్ధన్ హంగ్రేకర్‌లు ఉంటారు. స్టాండ్‌బై ప్లేయర్లుగా హర్ష్‌దూబే నేహాల్ వధేరా, స్నెల్‌పటేల్, మోహిత్ రేద్కార్‌లు ఉంటారు. కోచింగ్ సిబ్బందిగా సితాంశు కొటక్, సాయిరాజ్ బహూతులే, మునిష్ బాలిలు వ్యవహరిస్తారు.

## బలమైన జట్లపై గెలిస్తే
# ఆ కిక్కేవేరు
### వన్డే వరల్డ్‌కప్‌పై సునీల్ గవాస్కర్



**న్యూఢిల్లీ:** భారత్ వేదికగా జరిగే వన్డే వరల్డ్‌కప్‌కు సంబంధించిన కౌంట్‌డౌన్‌మొదలయింది. టోర్నీకి ముందే అన్ని వేదికల్లోను హోటల్‌రూమ్‌లు బుక్ అయ్యాయి. సుమారు పదిరెట్లు ఎక్కువధరకు అమ్ముడుపోయాయి. భారత్‌పాకిస్థాన్‌మ్యాచ్‌రోజున మరింతగా ధరలు పెరిగాయి. 12 ఏళ్ల తర్వాత సొంతగడ్డపై వన్డే వరల్డ్‌కప్ జరుగుతుండటంతో 2011 వరల్డ్‌కప్ హిస్టరీ రిపీట్‌చేయాలని టీమిండియా పట్టుదలతో ఉంది. ఈటోర్నీలో బలమైన ప్రత్యర్థి జట్లను ఎదుర్కోనడం టీమిండియాకు కలిసొస్తుందని గవాస్కర్ అన్నాడు. మెగా టోర్నీలో ఆస్ట్రేలియా లమైన జట్టుతో ఆడటం టీమిండియాకు మేలుచేస్తుందని, ఇదే జట్టుతో లీగ్‌దశ చివరిలో తప్పక గెలవాల్సిన పరిస్థితుల్లో తలపడితే ఒత్తిడి తీవ్రంగా ఉంటుందని అన్నాడు. ఈపరిస్థితుల్లో బలమైన టీమ్‌లతో స్టార్టింగ్‌లోనే ఆడటం కలిసొస్తుంది. ఒకవేళ ఆసీస్‌తోమ్యాచ్‌లో ఓడితే మిగిలిన మ్యాచ్‌ల్లోప్రణాళికలు మార్చి గెలిచే వీలుంటుంది. అందుకు అనుగుణంగా వ్యూహాలు అమలుచేసేందుకు వ్యవధి ఉంటుందని గవాస్కర్ అన్నాడు. 1983 ప్రపంచకప్‌లో ఇదే జరిగిందని, భీకర వెస్టిండీస్‌తో తొలిమ్యాచ్ ఆడామని, ఆమ్యాచ్‌లో విండీస్‌ను ఓడించామని అన్నాడు. ఆ ప్రభావం మాపై ఎంతో ఉందని, మాకు ఆత్మవిశ్వాసం పెరిగి అదేజోష్‌లో కప్పును కూడా గెలిచామన్నాడు. ఇపుడు టీమిండియా ఆసీస్, పాక్‌పై గెలిస్తే ఆనాటిసీన్ మళ్లీ రిపీట్ అవుతుందని గవాస్కర్ చెప్పాడు.

# యాషెస్‌లో మూడు టెస్టులకు ఓలిపోప్ దూరం!



**లండన్:** యాషెస్‌సిరీస్‌లో రెండుటెస్టుల్లో బోల్తాపడిన ఇంగ్లండ్ జట్టుకు మరో షాక్ తగిలింది. జట్టు వైస్‌కెప్టెన్ ఓలిపోప్ కుడిభుజం నొప్పికారణంగా మిగిలిన మూడు మ్యాచ్‌లకు దూరం అయ్యాడు. ఆసీస్‌తో రెండో టెస్టులో గాయపడ్డ ఓలిపోప్ మిగిలిన మ్యాచ్ లకు అందుబాటులోకి రాడని ఇంగ్లండ్ క్రికెట్‌బోర్డు ప్రకటించింది. లండన్‌లో స్కానింగ్‌చేయిస్తే ఆతడి గాయం తీవ్రతరమైనదని తేలింది.సర్జరీ అవసరమవుతుందని, అందువల్లనే మిగిలిన మ్యాచ్‌లకు దూరం అవుతున్నట్లు ఇంగ్లండ్ బోర్డు తెలిపింది. తమ వైద్య బృందం పర్యవేక్షణలో ఓలిపోప్‌చికిత్స పొందుతాడని వెల్లడించింది. కాగా ఆసీస్‌తో తొలిరెండుమ్యాచ్‌లలో ఓలిపోప్ ఓ మోస్తరుగా రాణించాడు. మొదటి మ్యాచ్‌లో రెండు ఇన్నింగ్స్‌లలో వరుసగా 31,14 పరుగులుచేసి వన్‌డౌన్ బ్యాటర్ రెండోటెస్టులో 42, మూడు పరుగులుసాధించాడు. ఇలా ఉంటే రెండోటెస్టు సందర్భంగా ఇంగ్లండ్ బ్యాటర్ జానీ బెయిర్‌స్టో ఔట్ అయిన తీరు వివాదంగా మారిన సంగతి తెలిసిందే.

# స్విస్ ఖాతాల్లో రూ.814 కోట్లు..ఈడీ విచారణలో టీనా అంబానీ

**ముంబై, జూలై 4:** ప్రముఖ వ్యాపార వేత్త అనిల్ అంబానీ, అతని భార్య టీనా అంబానీని ఈడీ అధికారులు విచారించారు. విదేశీ మారకపు ద్రవ్య నిర్వహణ చట్టాన్ని (ఫెమా) ఉల్లంఘించిన కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కార్యాలయానికి హాజరయ్యారు. టీనా అంబానీ కంటే ముందే అనిల్ అంబానీ ఈడీ అధికారుల విచారణను ఎదుర్కొన్నారు. 2020లో ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు అనిల్ అంబానీతో పాటు ఎస్ బ్యాంకు ప్రమోటర్ రాణా కపూర్‌లపై మనీ లాండరింగ్ కేసు నమోదుచేశారు. తాజాగా ఈ కేసులో భాగంగా విచారణకు హాజరైన ఆయనను ఈడీ ప్రశ్నలు సంధించింది. ఆయన సమాధానాలను రికార్డు చేసినట్లు తెలిసింది. మరికొద్ది రోజుల్లో మరోమారు ప్రశ్నించేందుకు నోటీసులు జారీ అయ్యాయి. 2021లో ఇన్‌కమ్ టాక్స్ అధికారులు స్విస్ బ్యాంకు అకౌంట్లలో రూ.814 కోట్లు ఉండగా, వాటికి రూ.420 కోట్లు టాక్స్ చెల్లించలేదంటూ నల్లధన నియంత్రణ చట్టం కింద అనిల్ అంబానీకి నోటీసులు జారీ చేశారు. అంతేకాకుండా ఉద్దేశపూర్వకంగా తన విదేశీ బ్యాంకు ఖాతా వివరాలను అధికారులకు వెల్లడించలేదని, ఉద్దేశపూర్వకంగా ఎగవేతకు పాల్పడ్డారంటూ ఆదాయపు పన్ను శాఖ అభియోగాలు మోపింది. 2021లో ఐటి అధికారులు జారీచేసిన నోటీసుల్ని సవాలు చేస్తూ అనిల్ అంబానీ బాంబే హైకోర్టును ఆశ్రయించారు. విచారణ చేపట్టిన కోర్టు, అదే యేడాది సెప్టెంబర్‌లో అనిల్ అంబానీకి ఊరట కల్పిస్తూ ఎటువంటి బలవంతపు చర్య తీసుకోవద్దని ఆదాయపు పన్ను శాఖను కోరింది. తాజాగా ఈ కేసులకు సంబంధించి అనిల్ అంబానీ, భార్య టీనా అంబానీలు ఈడీ విచారణకు హాజరయ్యారు. ఫెమా, మనీ లాండరింగ్ కేసుల్లో అనిల్ అంబానీ దంపతులపై ఈడీ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోనున్నారనే విషయాలపై స్పష్టత రావాల్సి ఉంది.



# ట్విట్టర్‌కు పోటీగా మెటా 'థ్రెడ్స్'

**వాషింగ్టన్, జూలై 4:** ప్రముఖ సోషల్ మీడియా దిగ్గజం మెటా ట్విట్టర్ తరహాలో థ్రెడ్స్ పేరుతో యాప్‌ను లాంచ్ చేస్తున్నట్లు ప్రకటించింది. విడుదలకు ముందే ఆ యాప్‌కు ఎదురుదెబ్బ తగిలింది. యూజర్ల డేటా విషయంలో భద్రత లేదనే వాదనలు వినిపిస్తున్నాయి. దీనిపై ట్విట్టర్‌బాస్ ఎలాన్ మస్క్ విచిత్రంగా స్పందించారు. ఇటీవల ట్విట్టర్‌లో రోజుకు వీక్షించే ట్వీట్‌లపై ఎలాన్ మస్క్ ఆంక్షలు విధించారు. దీంతో ఆయనపై నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. కానీ ట్విట్టర్‌బాస్ మాత్రం తాను చేస్తున్న చర్యల్ని సమర్థించుకున్నారు. యూజర్లు ట్విట్టర్‌కు బానిసయ్యే ప్రమాదం ఉంది. దాని నుంచి బయటపడాల్సిన అవసరంఉంది. నేను ప్రపంచానికి మంచి చేస్తున్నాను అని పేర్కొన్నారు. అదే సమయంలో గత కొంతకాలంగా పనిచేస్తున్న థ్రెడ్ యాప్‌ను యూజర్లకు అందిస్తున్నట్లు మెటా తెలిపింది. గూగుల్ ప్లే స్టోర్, ఆపిల్ ప్లే స్టోర్ కూడా ఆ యాప్‌ను అందుబాటులోకి తెచ్చింది. ఈ నేపథ్యంలో ఎన్‌ఎఫ్‌టి టెక్నాలజీ సిఇఒ మారియో నౌఫల్ థ్రెడ్ యాప్ గురించి ట్వీట్ చేశారు. థ్రెడ్ యాప్ విడుదలపై స్పష్టత వచ్చింది. జులై 6న అమెరికాలో విడుదల కానుంది. మెటాలోని ఓ ఎగ్జిక్యూటివ్ చెప్పినట్లుగా మెటాలక్ష్యం నీతి, నిజాయితీ, విలువలతో కూడిన సోషల్ మీడియా సైట్‌ను అభివృద్ధి చేయడం. అయినప్పటికీ, యాప్ తన వివరణలో పేర్కొన్నట్లుగా 'సనేలీ రన్' అనే పదం యాప్ మీ మొత్తం డేటాను సేకరిస్తుంది అని సూచించేలా ఉంది. వ్యక్తిగతంగా అది నిజమేనని నేను గట్టిగా నమ్ముతాను. ట్విట్టర్ ఉన్నత ఆశయాలతో పనిచేస్తుంది. జుకర్‌బర్గ్ అందుకు విరుద్ధం. వాక్ స్వాతంత్ర్యాన్ని నిజమైన ఛాంపిన్ అతనే అంటూ వెటకారంగా ట్వీట్‌లో పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో సానుకూల అంశం ఏంటంటే..థ్రెడ్ యాప్ విషయంలో జుకర్ బర్గ్‌తో పోటీ పడేందుకు ఎలాన్‌మస్క్ ఇప్పటికే సిద్ధంగా ఉండొచ్చనే అభిప్రాయం వ్యక్తం చేశారు.



# ఐటి కంపెనీలకు కొత్త సమస్యలు..

**ముంబై, జూలై 4:** దేశంలోని ఐటి కంపెనీలు కొత్త సవాళ్లను ఎదుర్కొంటున్నాయి. ఇది ప్రస్తుతానికి బయటకు రానప్పటికీ, పెద్ద సమస్యలను కొత్త యేడాది భారత ఐటి కంపెనీలు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నాయి. ఒకపక్క అమెరికాలో ఆర్థిక పరిస్థితులు మెరుగుపడుతున్నప్పటికీ, టెక్ కంపెనీల వ్యాపారం మెరుగుపడకపోవడం ఆందోళనకు దారితీస్తోంది. కరోనా సమయంలో భారతీయ ఐటి కంపెనీలు ఊహించని విధంగా అధికస్థాయిలో చిన్న ప్రాజెక్టులను అందుకున్నాయి. అయితే కంపెనీల దీర్ఘకాలిక వృద్ధికి 500 మిలియన్ డాలర్ల నుంచి ఒక బిలియన్ డాలర్ల కంటే ఎక్కువ విలువైన ప్రాజెక్టులు చాలా ముఖ్యం. ఇదే క్రమంలో 100-500 మిలియన్ డాలర్ల మధ్య విలువైన చిన్న ప్రాజెక్టులు చాలా కీలకం. ఈ చిన్న ప్రాజెక్టుల ద్వారా ఎక్కువ లాభాలు ఆర్జించడమే కాకుండా ఎక్కువ మందికి ఉపాధి కల్పనకు, కొత్త ఉద్యోగాల కల్పనకు తోడ్పడుతుంది. కొన్ని సార్లు ఈ చిన్న ప్రాజెక్టుల విజయవంతం పెద్ద ప్రాజెక్టులను ఆకర్షించేందుకు పునాదిగా నిలుస్తాయి కూడా. ప్రస్తుతం అంతర్జాతీయంగా వ్యాపారంలో ఉన్న ఆర్థిక అస్థిరతల నేపథ్యంలో దేశీయ దిగ్గజ ఐటి కంపెనీలకు చాలా తక్కువ సంఖ్యలో పెద్ద ప్రాజెక్టులు వస్తున్నాయి. ఇదే సమయంలో కంపెనీల ఆదాయాలకు కీలకమైన చిన్న ప్రాజెక్టులు దాదాపుగా రావడం తగ్గిపోయింది. ఫలితంగా 2024లో భారతీయ ఐటి సేవల కంపెనీల లాభాలు, ఆదాయాలు నెమ్మదిస్తాయని నిపుణులు చెబుతున్నారు. ఇదే సమయంలో ఇన్ఫోసిస్ కంపెనీలో సీనియర్ స్థాయి అధికారులు రాజీనామాలు ఉద్యోగులను అయోమయంలోకి నెట్టేస్తున్నాయి. అంతర్జాతీయంగా ఉన్న మాంద్యం భయాలతో కేవలం నిధులు అధికంగా ఉండే కంపెనీలు మాత్రమే విస్తరణ ప్రణాళికలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తున్నాయి. దీంతో దేశీయ ఐటి సేవల కంపెనీలకు కొత్త ప్రాజెక్టుల రాక భారీగా తగ్గింది. అయితే ప్రస్తుత పరిస్థితుల కారణంగా టెక్‌ఉద్యోగులు నేరుగా ప్రభావితం కానప్పటికీ, వారికి అందించే జీతం, వేరియబుల్ పే, కొత్త ఉద్యోగులకు ఆఫర్ చేసే ప్యాకేజీలపై ప్రభావితం ఉండవచ్చని టెక్ రంగంలోని నిపుణులు చెబుతున్నారు. పైగా ప్రాజెక్టులు లేకపోవడం వల్ల కొత్త నియామకాలు తగ్గి, బెంచ్‌పై ఉండే టెక్కీల సంఖ్య పెరుగుతోంది.




# కమర్షియల్ సిలిండర్ ధర పెంపు

**న్యూఢిల్లీ, జూలై 4:** చమురు మార్కెటింగ్ కంపెనీలు మంగళవారం కమర్షియల్ ఎల్‌పిజి సిలిండర్ల ధరలను పెంచాయి. డొమెస్టిక్ సిలిండర్ ధరలను మాత్రం యధాతథంగా ఉంచారు. ఒక్కో కమర్షియల్ ఎల్‌పిజి సిలిండర్‌పై రూ.7 చొప్పున పెంచారు. తాజా పెంపు తర్వాత న్యూఢిల్లీలో 19 కిలోల కమర్షియల్ సిలిండర్ దర రూ.1773 నుంచి రూ.1780కి పెరిగింది. కోల్‌కతాలో 1,902 రూపాయలకు, ముంబైలో 1,740 రూపాయలు, చెన్నైలో 1,952 రూపాయలకి పెరిగాయి. అంతకు ముందు జూన్ నెలలో 19 కిలోల కమర్షియల్ ఎల్‌పిజి సిలిండర్ ధర 83.50 రూపాయలు తగ్గింది. ఓ వైపు కమర్షియల్ ఎల్‌పిజి సిలిండర్ ధర గత కొన్ని నెలలుగా పెరుగుతూ, తగ్గుతూ ఉండగా, 14.2 కిలోల డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ ధరలు మాత్రం దాదాపు స్థిరంగా ఉంటున్నాయి. చివరిసారి మార్చి 1, 2023న 50 రూపాయలు పెరిగింది. డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ ధర ఢిల్లీలో 1,103 రూపాయలుగా ఉంది.



# వాణిజ్యం

# లాభాలతో లిస్టయిన హెచ్‌ఎంఎ ఆగ్రో

**ముంబై, జులై 4:** మార్కెట్లోకి మంగళవారం హెచ్‌ఎంఎ ఆగ్రో ఇండస్ట్రీస్ షేర్లు లిస్ట్ అయ్యాయి. ఇవి ఇష్యూ ధర కంటే ఎక్కువకు ప్రీమియం ధరకు లిస్ట్ అయ్యాయి. స్టాక్ ఎక్ఛేంజీల్లో ఐపిఒ మంచి లాభాలను ఇన్వెస్టర్లకు అందించింది. బిఎస్‌ఇలో స్టాక్ ధర రూ.615కు, ఎన్‌ఎస్‌ఇలో రూ.625 వద్ద లిస్ట్ అయింది. ఆగ్రో ఐపిఒ లిస్టింగ్‌లో షేర్లు పొందిన ఇన్వెస్టర్లు 7శాతం లిస్టింగ్ గెయిన్ అందుకున్నారు. స్టా లిస్టింగ్ తర్వాత మరింతగా పెరిగింది. కంపెనీ ఐపిఒలో పాల్గొన్న ఇన్వెస్టర్లకు ఒక్కో షేరును రూ.585 ధరకు కేటాయించింది. గేదె మాంసం ఎగుమతి వ్యాపారంలో ఉన్న కంపెనీ త్రైమాసిక ఫలితాలను ఇటీవల వెలువరించింది. భారతదేశంలో వ్యాపారంలో తాము మార్కెట్ లీడర్లుగా ఉన్నట్లు వెల్లడించింది. రానున్న రోజుల్లోన్ల లిస్టింగ్ తర్వాత మొదటి త్రైమాసిక ఫలితాలు విడుదలైతే అది స్టాక్ ర్యాలీకి తోడ్పడుతుందని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి. రానున్న ఒకటి, రెండు నెలల్లో స్టాక్ ధర రూ.750కి చేరుకోవచ్చని అంచనావేస్తున్నారు. స్వల్ప కాలిక లాభాల కోసం కంపెనీ షేర్లలో ఇన్వెస్ట్‌చేసిన వారు త్రైమాసిక ఫలితాల వరకు వేచి చూస్తే క్షీణతను నమోదు చేసే ప్రమాదం ఉన్నందున లాభాల స్వీకరణకు మొగ్గు చూపడం వల్ల మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. అలాగే కొంత మేర రిస్క్ తీసుకోవాలనుకునే ఇన్వెస్టర్లు త్రైమాసిక ఫలితాల విడుదల వరకు వేచి ఉండవచ్చని అభిప్రాయపడ్డారు. మంగళవారం ఈ స్టాక్ 4.70 శాతం పెరిగి 612 రూపాయల వద్ద కొనసాగింది.




# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జులై 4:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం లాభాల్లో ముగిసాయి. దలాల్ స్ట్రీట్ సరికొత్త రికార్డులను నెలకొల్పుతున్నాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు, విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్ల కొనుగోళ్ల వంటివి ఇన్వెస్టర్లలో సెంటిమెంట్‌కు కారణమయ్యాయి. దీంతో బజాజ్ ఫైనాన్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, హీరో మోటోకార్ప్, ఐషర్ మోటార్స్ వంటి షేర్లు రాణించడంతో చివరికి సెన్సెక్స్ 274.00 పాయింట్ల లాభంతో 65,479.05 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 66.45 పాయింట్లు పెరిగి 19,389 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.82.02 వద్ద నిలిచింది. సెన్సెక్స్‌లో బజాజ్ ఫైనాన్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, టెక్ మహీంద్రా, సన్‌ఫార్మా, ఎన్‌టిపిసి వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. భారతీఎయిర్ టెల్, యాక్సిస్ బ్యాంకు, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఇండస్ ఇండ్ బ్యాంకు, టాటా స్టీల్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.